ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

5-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 34 పేజీలు: 8+16 వెల: 6.50


పాక్ కొత్త ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ ప్రమాణం 5లో

ఎల్ఆర్ఎస్ రద్దుకోసం 6న రాష్ట్రవ్యాప్త ధర్నాలు: కెటిఆర్ 7లో



## అమెరికాలో మంచు బీభత్సం

### స్తంభించిన రవాణా
### విద్యుత్ సేవలకు అంతరాయం

**వాషింగ్టన్, మార్చి 4:** అమెరికాలోని కాలిఫోర్నియాలో మంచు బీభత్సం సృష్టిస్తోంది. చలి గాలులు, మంచు తీవ్రతతో ఆ ప్రాంతమంతా పూర్తిగా గడ్డకట్టుకుపోయే పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని పర్వత ప్రాంతాలు, ప్రధాన నగరాల రహదారులు మంచుతో నిండిపోవడంతో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. విద్యుత్తు సేవలకు అంతరాయం కలుగుతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సియెర్రా నెవాడా పర్వతాల్లో ఆదివారం 30 సెంటీమీటర్ల కంటే ఎక్కువగా మంచు కురిసినట్లు అంచనా. మంచు తుపాను కారణంగా నెవాడాలోని ప్రధాన రహదారిని గతవారం మూసివేశారు. పర్వతప్రాంతాల్లో అవలాంచి సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. అధిక గాలులు, మంచు ప్రభావంతో కోల్‌ఫాక్స్, నెవాడా స్టేట్ లైన్ మధ్యనున్న అంతరాష్ట్ర 80ను మూసివేశారు. పర్వత ప్రాంతాల్లో గంటలకు 72 కిలోమీటర్ల వేగంతో చలిగాలులు వీస్తున్నట్లు జాతీయ వాతావరణ సర్వీసు వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది. సోడా స్ప్రింగ్స్, షుగర్ బౌల్, ఇతర పర్వత పట్టణాల్లో శుక్రవారం రెండు మీటర్ల కంటే ఎక్కువ మంచు కురిసింది. ప్రమాదకర పరిస్థితుల నేపథ్యంలో యోస్మైట్ నేషనల్ పార్క్‌ను మూసేశారు. కొన్ని ప్రాంతాల్లో మంచు తుపాను తగ్గుముఖం పట్టినప్పటికీ, మళ్లీ ఇవి సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భారీ మంచు కారణంగా ఉత్తర కాలిఫోర్నియాలో వేల గృహాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

# అవి ఝూట్, లూట్ పార్టీలు





సోమవారం ఆదిలాబాద్‌లో జరిగిన విజయ సంకల్ప సభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ, సభకు హాజరైన అసంఖ్యాక జనం

- 'కాళేశ్వరం'లో బిఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కు
- బిజెపి చేస్తున్న అభివృద్ధి కుటుంబ పార్టీలకు నచ్చదు..
- ఆదివాసీలను గౌరవించే ప్రభుత్వం మాది..
- హైదరాబాద్ మ్యూజియానికి రాంజీగోండ్ పేరు పెడతాం
- ఆదిలాబాద్ విజయ సంకల్ప సభలో ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి4:** కుటుంబ పార్టీల్లో ఉండేది రెండేనని అవి ఝూట్(అబద్దాలు చెప్పడం), లూట్(దోచుకోవడం) అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ రెండు ఒక్కటేనని చెప్పారు. ఆదిలాబాద్‌లో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభలో ప్రధాని నరేంద్రమోడీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'నా కుటుంబ సభ్యులందరికీ నమస్కారం' అని మోడీ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. బిఆర్ఎస్ సర్కార్ పోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అది తప్ప ఏమార్పూ రాలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న కాంగ్రెస్ సర్కార్ ఇప్పుడేం చేస్తోందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మీరు తిన్నారు అంటే మీరు తిన్నారు అనుకుంటున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిపై విచారణ జరిపిస్తామని ఎన్నికల ముదు చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇంత వరకూ ఆ పనిచేయలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం కుంగింది. కాళేశ్వరం విషయంలో బిఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కవుతుందన్నారు. గతంలో మీరు తిన్నారు. ఇప్పుడు మేం తింటా అన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉందన్నారు. బిఆర్ఎస్ పోయి,కాంగ్రెస్ వచ్చినా >>2



సోమవారం ఆదిలాబాద్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో గవర్నర్ తమిళసై, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, సిఎం రేవంత్

## తెలంగాణకు మోడీ పెద్దన్న

### సహకరించాలని కోరుతున్నా.. కేంద్రంతో ఘర్షణ అభివృద్ధికి ఆటంకం: సిఎం రేవంత్

### రూ. 7వేల కోట్ల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి4:** రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆదిలాబాద్ సభలో పాల్గొన్న ప్రధాని నరేంద్రమోడీ రూ.7వేల కోట్ల విలువైన పనులను సోమవారంనాడు ప్రారంభించారు. పలు అభివృద్ధి పనులకు వర్చువల్‌గా శ్రీకారం చుట్టారు. రామగుండం ఎన్టీపిసి తెలంగాణ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. అనంతరం పలు రైల్వే అభివృద్ధి పనులు, అంబారి-పింపల్‌కుట్టి విద్యుద్దీకరణ ప్రాజెక్టు,డబ్లింగ్,విద్యుదీకరించిన సనత్‌నగర్-మౌలాలి >>2

## సర్కార్ బడిలో చదివే ఈ స్థాయికి ఎదిగా..

### 5192 ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన సిఎం రేవంత్

### రైతును రాజుచేసే పాలనకు ఎల్బీస్టేడియంలోనే నాంది

### 119 నియోజకవర్గాల్లో మోడల్ గురుకులాల ఏర్పాటు: సిఎం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి4:** ఉద్యోగ నియామక పత్రాలు అందించే కార్యక్రమం ప్రచారం కోసం కాదని,లక్షలాది మంది నిరుద్యోగులకు విశ్వాసం,నమ్మకం కల్పించడానికి చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే చదివి తాను ఈ స్థాయికి ఎదిగానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం నిరుద్యోగ యువతకు స్ఫూర్తిని ఇచ్చేందుకు, ఆత్మహత్యలు చేసుకుంటున్న నిరుద్యోగ యువకులకు భరోసా ఇచ్చేందుకు చేపడుతున్నామని ఆయన పునరుద్ఘాటించారు. సోమవారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో లెక్చరర్లు,టీచర్లు ఉద్యోగాలకు ఎంపికైన 5,192 మందికి నియామక పత్రాలను ఆయన అందజేశారు. నూతనంగా నియమితులైన 543 డిగ్రీ కాలేజీ లెక్చరర్లు,1463 జూనియర్ కాలేజీల లెక్చరర్లు, 2632 టిజిటి ఉపాధ్యాయులు, 479 మంది కానిస్టేబుల్స్, 75 మంది వైద్య సిబ్బంది నియామక పత్రాలు అందుకున్నారు. ఈ ఎల్బీ స్టేడియంలోనే రైతును రాజుగా చేసే పాలనకు నాంది పడిందని, 2004లో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతులకు ఉచిత కరెంట్,రైతులపై ఉన్న అక్రమ కేసులు,విద్యుత్ బకాయిలు రద్దు చేస్తూ మొదటి సంతకం చేసిందన్నారు.2023,డిసెంబర్ 7 తేదీన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ సమక్షంలో మరోసారి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిందని పేర్కొన్నారు. అభయహస్తం పేరిట ఆరు గ్యారంటీల అమలుకు తాను సంతకం చేశానని ముఖ్యమంత్రి >>2

## మేడిగడ్డ వ్యాజ్యంపై విచారణ 4 వారాలు వాయిదా

**హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజిపై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. కేంద్ర జలసంఘంను కూడా కేసులో ఇంప్లీడ్ చేయాలని పిటీషనర్‌కు హైకోర్టు ఆదేశాలు చేసింది. దీనికోసం తదుపరి విచారణను హైకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధాన భాగమైన బ్యారేజి కుంగిపోవడంతో తెలంగాణ ప్రభుత్వం జుడిషియల్ విచారణ కోరుతూ సుప్రింకోర్టును ఆశ్రయించింది.

మరోవైపు ఇదే సమయంలో విజిలెన్స్ విచారణకు కూడా ఆదేశాలు జారీచేసింది. సుప్రింకోర్టు మాత్రం జుడిషియల్ విచారణకు సిట్టింగ్ జడ్జీ ఇవ్వమని ఎవరైనా రిటైర్డు జడ్జీలతో విచారణ చేసుకోవాలని సలహా ఇచ్చింది. విజిలెన్స్ విచారణ నివేదిక రావడంతో బాధ్యులైన వారిని తొలగించింది. ఈవిషయం ప్రభుత్వం హైకోర్టులో సోమవారం వివరించింది. అంతేకాదు ఫైనల్ విజిలెన్స్ రిపోర్టు అనుసరించి చర్యలు ఉంటాయని వివరించారు.



## 'లంచం' విచారణలో ఎంపి, ఎమ్మెల్యేలకు మినహాయింపు లేదు

### -'సుప్రీం' సంచలన తీర్పు

**న్యూఢిల్లీ, మార్చి 4:** పార్లమెంటు, శాసనసభల్లో ఎవరైనా సభ్యులు అవినీతికి పాల్పడితే వారిని విచారించే విషయంపై భారత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎలాంటి మినహాయింపు లేదని తేల్చి చెప్పింది. చట్టసభల్లో ప్రశ్నలు అడిగేందుకు, ప్రసంగించేందుకు, ఓట్లు వేసేందుకు లంచం తీసుకుంటే రక్షణ కల్పించలేమని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. ఈ మేరకు 1998 నాటి తీర్పును న్యాయస్థానం కొట్టేసింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా అవినీతి కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విదితమే. 2012లో రాజ్యసభ ఎన్నికల్లో ఆ శాసనసభ్యురాలు సీతా సోరెన్ ఒక పార్టీ అభ్యర్థికి ఓటు వేయడానికి లంచం పుచ్చుకుని మరొకరికి ఓటు వేశారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై సిబిఐ కేసు నమోదు చేసింది.

ఈ క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆమె తొలుత ఝార్ఖర్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తిరస్కరించడంతో సీతా సోరెన్ సుప్రీంకు వెళ్లారు. దీనిపై 2019లో అప్పటి ప్రధాని న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు చట్టసభల్లో అవినీతికి పాల్పడినప్పుడు వారిపై చర్యలు తీసుకోవచ్చా? లేదా వారికి రక్షణ ఉంటుందా? అనే అంశం ఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపిందఇ. దాన్ని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. అనంతరం ఈ కేసును చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యులధర్మాసనం విచారించింది. సభలో >>2



నామా నాగేశ్వరరావు



కొప్పుల ఈశ్వర్



వినోద్ కుమార్



మాలోత్ కవిత

## వనపర్తి జిల్లాలో పెను విషాదం: ఐదుగురిని బలిగొన్న అతివేగం 7లో

## 11న భద్రాచలానికి సిఎం రేవంత్ రాక

### సీతారామ ప్రాజెక్టుపై రివ్యూ
### ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

## 4 ఎంపి సీట్లకు బిఆర్ఎస్ అభ్యర్థులు ఖరారు

### కెసిఆర్ సమావేశానికి తెల్లం వెంకట్రావు డుమ్మా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి4:** వచ్చే లోక్‌సభ ఎన్నికలకు నలుగురు అభ్యర్థులను బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. కరీంనగర్ నుంచి వినోద్‌కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నుంచి నాగేశ్వరరావు,మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత పేర్లను ఖరారు చేశారు. తెలంగాణ భవన్‌లో రెండు రోజులుగా ఆయా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనేతలతో కెసిఆర్ చర్చించారు. సమిష్టి నిర్ణయం ప్రకారం ఏకగ్రీవంగా ఎంపిక చేసిన అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలనపై అవగాహన రావడంలేదని కెసిఆర్ విమర్శించారు. ఖమ్మం,మహబూబాబాద్ నియోజకవర్గాల నేతలతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కెటిఆర్, హరీశ్‌రావు, కవిత, ఎంపీలు కేశవరావు,నామా నాగేశ్వరరావు పాల్గొన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సమావేశానికి హాజరు కాకపోవడం చర్చనీయాంశమైంది. కరీంనగర్ తర్వాత ఖమ్మంలో కూడా సభ ఉంటుందని నేతలకు కెసిఆర్ స్పష్టం చేశారు. రాబోయే కాలం మనదే, నేతలు కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ముగ్గురితో సమన్వయ కమిటీ ఉండాలని సూచించారు.


## 'బ్లాక్‌స్పాట్'లలో బతుకులు బలి!



### అధ్వాన్నంగా మారిన రహదారులు

- మరణమృదంగం మోగిస్తున్న 6555 బ్లాక్‌స్పాట్‌లు
- రాష్ట్ర హైవేపై 132, ఎన్‌హెచ్‌ఎఐపై 332
- జిహెచ్‌ఎంసి పరిధిలో 15 ప్రమాదకర ప్రదేశాలు

**హైదరాబాద్ మార్చి 4,ప్రభాతవార్త:** తెలంగాణలో రహదారులపై ప్రయాణం దినదిన గండం నూరేళ్ళ ఆయుష్షుగా మారింది. పంచాయతీ రాజ్, మార్కెట్ యార్డు రోడ్ల నుంచి మొదలు కొని రాష్ట్ర రహదారులు, జాతీయ రాహదారులు నిత్యం ప్రమాదాలతో రక్త మోడుతున్నాయి. రహదారుల నిర్మాణంలో ప్రమాణాలు పాటించపోవడంతో దేశంలో అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. తెలంగాణ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కావడంతో వ్యవసాయక్షేత్రాల నుంచి గ్రామీణ ప్రాంతాల నుంచి పంచాయతీ రాజ్,రోడ్లుభవనాలు,రాష్ట్ర,జాతీయ రహదారులను అనుసంధానం చేసే వరకు రహదారుల నిర్మాణం జరిగింది. నేషనల్‌హైవే అథారిటీ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మార్కెటింగ్‌శాఖ వాటి వాటి పరిధిలో రోడ్లను నిర్మించాయి. ఈ >>2



ఎంపికైన అభ్యర్థులకు సోమవారం ఉద్యోగ నియామకపత్రాలు అందజేస్తున్న సిఎం రేవంత్

# ఝూటా, లూట్ పార్టీలు

>> పాలనలో మార్పు లేదు.బిజెపితోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కుటుంబ పార్టీలను నమ్ముకోవద్దని సూచించారు. బిజెపికి రాక ముందు ఆదివాసీ మహిళ భారత రాష్ట్రపతి అవుతోందని ఎవరైనా ఊహించారా? అని ప్రశ్నించారు. ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత బిజెపికే దక్కుతుందన్నారు. ఇది ఎన్నికల సభ కాదని, అభివృద్ధి ఉత్సవమని పేర్కొన్నారు. 15 రోజుల్లో 5 ఎయిమ్స్ సంస్థలను ప్రారంభించామని,సమ్మక్క-సారక్క సెంట్రల్ ట్రైబల్ వర్సిటీని స్థాపించామని తెలిపారు. హైదరాబాద్‌లో రాంజీ గోండ్ పేరుతో ఆదివాసీ మ్యూజియం ప్రారంభించామన్న ప్రధాని మోడీ,తెలంగాణ రైతుల కోసం పసుపు బోర్డు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే దేశంలో త్వరలో 7 మెగా టెక్స్‌టైల్స్ పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఆ పార్కుల్లో ఒక దానిని తెలంగాణలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

**అబ్ కీ బార్... చార్ సౌ పార్**

మోడీ గ్యారంటీ అంటే,కచ్చితంగా అమలయ్యే గ్యారంటీ అని స్పష్టం చేశారు. ప్రతిక్షణం మీ కోసం పనిచేస్తా, 140కోట్ల ప్రజలే నా కుటుంబం,ప్రజల కలల సాకారం కోసం నేను పనిచేస్తా' అని ప్రకటించారు. రామమందిర ద్వారాలు తెలంగాణలో తయారయ్యాయని, రాముడి ఆశీర్వాదం తెలంగాణ ప్రజలపై ఎప్పుడూ ఉంటుందన్నారు. వికసిత్ భారత్ కోసం బిజెపి కృషి చేస్తుందని, వచ్చే ఎన్నికల్లో పార్టీ 400 సీట్లలో గెలవాలని పార్టీ శ్రేణులకు మోడీ పిలుపునిచ్చారు.మీరంతా నా వాళ్లని, నేను మీ వాణ్ణి. మీ ప్రేమను కోరుకుంటున్న వాణ్ణి' అని ప్రధాని అన్నారు.

**అభివృద్ధి కావాలంటే-బిజెపి గెలవాలి**

అంతకు ముందు మాట్లాడిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని ఎంపీ సీట్లలో పార్టీ గెలవాలని పేర్కొన్నారు. హైదరాబాద్ స్థానంలోనూ బిజెపి జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చే పరిస్థితి లేదన్న ఆయన... రేవంత్ సర్కార్ ప్రజలను మభ్య పెడుతుందని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి గెలవాలన్నారు. ఈ సభలో ఎంపీ సోయం బాపురావు,ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ స్థాయికి ఎదిగా..

>> తెలిపారు. మూడు నెలల కాలంలోనే ఈ స్టేడియంలోనే 30వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామని పేర్కొన్నారు. 'తెలంగాణ సాధనలో నిరుద్యోగులు,యువత పాత్ర ఎంతో గొప్పది,వారి త్యాగాలు,బలిదానాలతోనే స్వరాష్ట్రం సాకారమైందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే న్యాయం జరుగుతుందని భావించారు. కానీ కుటుంబ పాలనలో యువత ఆకాంక్షలు నెరవేర లేదన్నారు. కెసిఆర్,ఆయన కుటుంబ సభ్యుల పదవులు ఊడగొడితేనే... తమకు ఉద్యోగాలు వస్తాయని యువత భావించారు. అనుకున్నట్టే చేయడంతో ఇప్పుడు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బలిదానాలతో సాధించిన తెలంగాణలో నాటి ప్రభుత్వం అమరుల స్ఫూర్తికి అనుగుణంగా పని చేయాల్సింది పోయి,వాళ్ల లాభార్జన,వారి ధనదాహం తీర్చుకోవడానికే పని చేశారని విమర్శించారు. ఫాంహౌస్ మత్తులో ఉండిన గత పాలకులు లక్షలాది యువకుల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యారని సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో తల్లిదండ్రులు రూపాయి రూపాయి కూడబెట్టి,ఉపాధి హామీ పనులకు వెళ్లి తమ బిడ్డలను అశోక్‌నగర్‌లోనో, దిల్ సుఖ్‌నగర్‌లోనో కోచింగ్ సెంటర్లకు పంపితే గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో తెలియదని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవని, ప్రశ్నాపత్రాలు దిద్దడం సరిగా ఉండేది కాదన్నారు. దీంతో విసిగిపోయిన నిరుద్యోగ యువత ముందుకు వచ్చి తండ్రి, కొడుకు,అల్లుడు, కుమార్తెల ఉద్యోగాలు ఊడగొట్టడంతోనే తాము అధికారంలోకి వచ్చామని, తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల మేరకు నియామాలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నానని, ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యానంటే నాడు ప్రభుత్వ పాఠశాలలో అందించిన విద్యనే కారణమన్నారు. నేను ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంలో చదివా... కానీ గుంటూరు, గుడివాడకు వెళ్లి కార్పొరేట్ పాఠశాలలో చదవిన కొందరు నాకు ఇంగ్లీష్ రాదని అవహేళన చేస్తున్నారని ఆయన విమర్శించారు. చైనా,జపాన్,జర్మనీలో వారికి ఇంగ్లీష్ రాదని, కానీ ప్రపంచంతోనే పోటీపడే అభివృద్ధి, ఉత్పత్తులను ఆయా దేశాలు అందిస్తున్నాయని గుర్తు చేశారు. ఇంగ్లీష్ అనేది ఒక భాష, ప్రపంచంలో ఉద్యోగం,ఉపాధి కల్పనకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నేడు ప్రపచంలో ఉద్యోగ అవకాశాలు వచ్చే ఇంగ్లీష్‌ను ఉపాధ్యాయులు నేర్పాలని, మీ దగ్గర చదువుకునే పిల్లలకు ఇంగ్లీష్ రాదని అవహేళన చేసే పరిస్థితి రావద్దని ఆయన సూచించారు.

విద్యపై పెట్టే ఖర్చు... ఖర్చు కాదని, భవిష్యత్ తరాల నిర్మాణానికి ఉపయోగపడే ఇంధనమని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం నియమితులైన ఉపాధ్యాయులు తెలంగాణకు ఐఏఎస్, ఐపిఎస్, ఐఆర్ఎస్‌లను, డాక్టర్లు, ఇంజనీర్లను తయారు చేసే బాధ్యతను చేపట్టబోతున్నారని పేర్కొన్నారు. సర్పంచులు మొదలు ప్రధానమంత్రి వరకు తయారు చేసే బాధ్యత వారిపైనే ఉందన్నారు. వేలాది గురుకులాలు నిర్మించామని గత పాలకులు గొప్పగా చెబుతున్నారని, ఎక్కడా వాటికి శాశ్వత భవనాలు నిర్మించలేదని, వసతులు లేని అద్దె భవనాల్లో పేద విద్యార్థులు అవస్థలు పడ్డారని తెలిపారు. మోడల్ గురుకుల పాఠశాల తీసుకురావాలని కొడంగల్ నియోజకవర్గంలో రూ.25 ఎకరాల్లో రూ.150 కోట్లతో ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ గురుకులాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అవకాశం ఉన్న చోట ఈ నమూనా క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని ఆయన తెలిపారు. రేషనైలేజేషన్ పేరిట కెసిఆర్ 6వేల పాఠశాలలను మూసివేశారని పేర్కొన్నారు. కులవృత్తుల వారి పిల్లలు ఆ పనులే చేసుకోవాలని భావించారన్నారు. పేదలు గొర్రెలు,బర్రెలు,చేపలు మాత్రమే పెంచాలనట్టుగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ మనవడి పెంపుడు కుక్క చనిపోతే వెటర్నరీ డాక్టర్ మీద కేసు పెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం బేగంపేట ఎయిర్‌పోర్టులో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న గవర్నర్ తమిళిసై

# మోడీ పెద్దన్న

>> మార్గాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్,సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రధాని నరేంద్రమోడీతో జరిగిన తొలి సభలో సిఎం రేవంత్‌రెడ్డి ఎంతో సానుకూల దృక్పథంతో వ్యవహరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి సహకరించిన మోడీకి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వాతావరణం మంచిది కాదని, రాష్ట్రాభివృద్ధికి ఆటంకమని, సుహృద్భావ వాతావరణం ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయాలని, అభివృద్ధి విషయాలో కాదని పేర్కొన్నారు. అందుకే రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఎలాంటి భేషజాలు లేకుండా ప్రధాని,కేంద్ర మంత్రులను కలిశామన్నారు. స్కైవేల ఏర్పాటు, టెక్స్‌టైల్స్ ఏర్పాటు విషయంలో ప్రధాని సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. రాజ్యాంగబద్ద పదవుల్లో ఉన్నవారి పట్ల మా ప్రభుత్వం గౌరవ ప్రదంగా వ్యవహరిస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంతో కలిసి ముందుకెళ్తామన్నారు. విభజన చట్టం ప్రకారం 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉందని, గత ప్రభుత్వం నిర్ణయం వల్ల 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి మాత్రమే అవుతుందని తెలిపారు. మిగిలిన 2400 మెగావాట్ల ఉత్పత్తికి ఎన్టీపిసికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని,అన్ని అనుమతులు ఇస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుతో వెలుగులు నిండనున్నాయని పేర్కొన్నారు. కంటోన్మెంట్ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేసినందుకు ప్రధానికి సిఎం కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి అంటే పెద్దన్న లాంటి వారని, తమ రాష్ట్రానికి పెద్దన్నలా మోడీ సహకారం అందించాలని కోరారు. దేశం 5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ చేరడంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సబర్మతీ రివర్‌కు మద్దతు ఇచ్చినట్లుగానే మూసీ రివర్ అభివృద్ధికి కేంద్రం సహకరించాలని ప్రధానిని కోరారు.సెమీ కండక్టర్ ఇండస్ట్రీ ఏర్పాటుకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మా ప్రభుత్వం వైరుధ్యం పెట్టుకోదన్నారు. కేంద్ర రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలన్నదే మా విధానమని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సహకారం ఉండాలని ప్రధానిని కోరుతున్నానని తెలిపారు. రాష్ట్రంలో నీటిపారుదల అంశాన్ని ప్రస్తావిస్తూ తుమ్మిడిహట్టి ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించాలని కోరారు.

**వెల్‌కమ్ చెప్పిన సిఎం రేవంత్...** అంతకు ముందు ఆదిలాబాద్ చేరుకున్న ప్రధాని నరేంద్రమోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఘనస్వాగతం పలికారు. సిఎం రేవంత్... మోడీని శాలువా కప్పి సత్కరించారు.

# 47 మంది డిఎస్పీల బదలీ

## ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి4:** రాష్ట్రంలో పనిచేస్తున్న 47మంది డిఎస్పీలను బదిలీ చేస్తూ డిజిపి రవి గుప్తా సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఒకే పార్లమెంట్ పరిధిలో గత నాలుగేళ్లలో మూడు సంవత్సరాల పాటు పని చేసిన వారిని బదిలీ చేయాలని ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు పెద్ద ఎత్తున బదిలీలను చేపట్టారు. ఇటీవల ఐపిఎస్ అధికారులు కూడా బదిలీ అయ్యారు.

# విశ్వహిందీపరిషత్ జాతీయ అధ్యక్షుడిగా యార్లగడ్డ

**విజయవాడ, మార్చి 4, ప్రభాతవార్త :** ప్రపంచవ్యాప్తంగా హిందీ వినియోగంలో అగ్రభాగాన ఉన్న విశ్వహిందీపరిషత్ జాతీయ అధ్యక్షునిగా మన రాష్ట్రానికి చెందిన అచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌ను నియమించారు. ఈసంస్థ వివిధ దేశాల్లో హిందీభాష ద్వారా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను వ్యాపింపచేసేందుకు కృషిచేస్తుంది. మన దేశంలోని ప్రాంతీయ భాషలన్నిటిని సమన్వయం చేస్తూ హిందీ శబ్దశక్తిని పెంచటం ద్వారా భాషాపరంగా జాతీయ సమైఖ్యతను సాధించటం ఈసంస్థ ప్రధాన లక్ష్యం. ఈలక్ష్యాలను నెరవేర్చేందుకు హిందీయేతరుడైన లక్ష్మీప్రసాద్‌ను రెండేళ్ళ కాలానికి ఈపదవిలో నియమించారు. యార్లగడ్డ మన దేశంలో తెలుగు, హిందీభాషల వ్యాప్తికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈపదవి ఆయనకు దక్కింది.

# వరంగల్ జిల్లాలో విషాదం

## విద్యుద్ఘాతంతో నలుగురు మృతి

**ప్రభాతవార్త, పర్వతగిరి:** ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై నలుగురు వ్యక్తులు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మోత్యతండాలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. నేడు దుర్గమ్మ పండుగ నేపథ్యంలో ఏర్పాట్లు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. ఈ ఘటనలో దేవేందర్(32), రవి(30), సునీల్ (35), జశ్వంత్(6) మృతిచెందారు. ఘటనా స్థలంలోనే దేవేందర్ మృతిచెందగా, మరో ముగ్గురిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందారు. పండుగ వేళ నలుగురు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాదం అలుముకుంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:04/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 936813
2nd Prize Rs.7000/- 64800
3rd Prize Rs.3500/-
14556 19278 27047 27904 53099
55349 58707 61334 66100 93853
4th Prize Rs.200/-
0195 1427 2314 3712 3934 4615 5731
6202 8971 9364
5th Prize Rs.100/-
0893 1803 3070 3118 3855 4157 7270
7277 8717 9703
6th Prize Rs.50/-
0236 1590 3375 4599 6242 7585 8696
0263 1678 3416 4716 6276 7621 9214
0327 1736 3473 4730 6380 7677 9239
0443 1754 3492 5102 6405 7725 9275
0495 1872 3543 5147 6419 7768 9482
0656 1970 3560 5283 6448 7826 9597
0876 2011 3729 5375 6555 7912 9665
0894 2030 4029 5438 6557 7959 9952
1102 2169 4080 5647 6648 8015 9965
1105 2453 4100 5681 6651 8040 9993
1211 2464 4126 5694 6935 8101
1270 2640 4353 5783 7430 8107
1354 2776 4410 5827 7434 8283
1534 2811 4551 6039 7520 8633
1560 3056 4588 6209 7540 8665

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 328738
2nd Prize Rs.7000/- 35944
3rd Prize Rs.3500/-
14121 21775 23522 25369 38043
39354 76883 84581 96009 99281
4th Prize Rs.200/-
1809 2653 3152 3425 3733 4888 7168
8050 8181 9498
5th Prize Rs.100/-
0894 1240 1876 2673 2895 3177 3810
5042 5180 9179
6th Prize Rs.50/-
0147 1571 3079 4444 6261 7229 8767
0150 1831 3102 4445 6289 7324 8772
0152 1868 3147 4462 6378 7411 9057
0234 1905 3244 4663 6463 7483 9290
0446 2167 3322 4724 6496 7503 9398
0594 2285 3555 4909 6539 7555 9403
0606 2320 3644 5017 6618 7801 9410
0723 2415 3649 5043 6730 7867 9456
0724 2480 3693 5101 6734 7883 9729
0843 2513 3703 5300 6859 8046 9990
0941 2545 3716 5326 6865 8414
0945 2746 3903 5504 6880 8435
1016 2778 4228 5526 6966 8604
1041 2907 4341 5903 6978 8646
1158 3055 4414 6017 7051 8651

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:04/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 699500
2nd Prize Rs.7000/- 59842
3rd Prize Rs.3500/-
01387 24322 32634 38083 39735
54354 74453 77787 88469 89077
4th Prize Rs.200/-
0818 0839 0941 3099 4775 5195 5999
6209 6672 7392
5th Prize Rs.100/-
0373 0768 0835 2881 4580 5504 7343
7423 8552 8611
6th Prize Rs.50/-
0140 1885 3553 5086 7311 8416 9173
0268 1921 3708 5140 7368 8465 9210
0537 2011 3731 5239 7437 8503 9267
0564 2335 3810 5335 7459 8504 9295
0701 2341 3835 5464 7495 8521 9438
0902 2380 4061 5480 7614 8564 9474
0911 2574 4269 5570 7626 8599 9580
0957 2581 4327 5745 7805 8632 9621
0978 2688 4643 5850 7870 8698 9653
0979 2749 4810 6465 8009 8817 9787
1358 2886 4896 6492 8035 8839
1452 2908 4904 6594 8233 8931
1506 3219 4957 6668 8260 9076
1562 3432 4959 6967 8321 9118
1732 3473 4985 7140 8350 9157

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 471999
2nd Prize Rs.7000/- 68742
3rd Prize Rs.3500/-
23185 27524 29163 30686 31266
32102 41739 50234 70074 74424
4th Prize Rs.200/-
0552 0891 4280 4589 4621 6886 7355
7653 9373 9964
5th Prize Rs.100/-
2553 3738 4133 5091 5893 6378 6555
7620 7760 9161
6th Prize Rs.50/-
0292 1402 3147 4453 6199 7884 9225
0470 1486 3212 4648 6320 8056 9285
0586 1521 3292 4760 6612 8070 9294
0698 1532 3415 4766 6635 8139 9407
0722 1804 3434 4809 7137 8173 9435
0751 1831 3456 5018 7196 8311 9506
0871 1837 3500 5457 7286 8387 9582
0973 1953 3594 5476 7395 8407 9649
0980 2530 3599 5565 7456 8547 9701
1049 2604 3802 5613 7465 8623 9912
1087 2947 3812 5847 7603 8937
1164 2991 3921 5927 7639 8953
1303 3100 4014 6060 7677 9041
1322 3118 4156 6097 7685 9107
1324 3146 4274 6190 7728 9152

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:04/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 126191
2nd Prize Rs.7000/- 09894
3rd Prize Rs.3500/-
02343 11311 17024 47558 54462
56241 64759 73460 76548 82719
4th Prize Rs.200/-
1111 1283 1563 1572 2039 2317 3323
4000 9292 9577
5th Prize Rs.100/-
0660 3316 3510 4620 5129 5178 5823
6642 6789 6811
6th Prize Rs.50/-
0459 2086 3194 4463 6133 7284 8704
0619 2214 3483 4586 6193 7578 8723
0670 2326 3634 4635 6341 7720 9167
0701 2355 3758 4687 6527 7729 9229
0727 2560 3812 4693 6595 7747 9312
0799 2651 3878 4694 6730 7782 9363
0922 2775 3893 4999 6775 7846 9513
0952 2794 3905 5006 6822 7974 9565
1016 2859 3910 5141 6953 7975 9833
1037 2947 3995 5233 7032 8013 9851
1162 3071 4007 5260 7050 8078
1299 3120 4049 5304 7078 8130
1715 3126 4156 5584 7138 8369
1931 3174 4398 5756 7188 8601
2014 3177 4433 6014 7255 8667

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 742699
2nd Prize Rs.7000/- 16233
3rd Prize Rs.3500/-
16669 17565 18529 34894 37572
41087 44478 54027 87348 98814
4th Prize Rs.200/-
0135 0152 0750 1516 3765 4078 4691
5156 5328 9148
5th Prize Rs.100/-
0782 2540 3678 7300 7622 8016 8229
8304 9692 9992
6th Prize Rs.50/-
0187 1291 3247 4306 5855 7110 9014
0302 1417 3254 4335 5965 7314 9150
0483 1552 3379 4466 5978 7467 9209
0742 1744 3428 4470 6038 7871 9247
0755 1842 3436 4602 6050 8040 9399
0867 1902 3438 4614 6119 8121 9450
0959 2233 3778 4631 6253 8282 9577
1004 2484 3832 5107 6282 8389 9769
1006 2491 3894 5115 6341 8473 9846
1024 2646 3965 5183 6353 8492 9906
1033 2801 4093 5415 6422 8598
1118 2803 4119 5470 6463 8693
1210 3135 4173 5650 6583 8763
1232 3188 4195 5679 6867 8841
1251 3226 4246 5818 7048 8975

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:04/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 786290
2nd Prize Rs.7000/- 66822
3rd Prize Rs.3500/-
04227 17954 48615 54341 61632
69350 71551 77921 89302 99169
4th Prize Rs.200/-
0812 1969 3592 3894 4994 7237 7958
8376 8975 9462
5th Prize Rs.100/-
0307 1282 2239 2581 3779 4713 4979
5948 8418 9352
6th Prize Rs.50/-
0038 1858 3648 4651 6146 7506 8921
0124 1942 3688 4797 6149 7628 8976
0356 1998 3723 4931 6194 7786 9059
0453 2306 3794 5032 6235 7810 9076
0473 2313 3800 5284 6278 7937 9267
0509 2445 3833 5396 6341 8014 9354
0701 2567 3997 5462 6444 8146 9629
0738 2820 4147 5464 6470 8283 9643
1026 2958 4193 5496 6549 8297 9671
1119 3008 4217 5583 6569 8385 9935
1183 3068 4252 5762 6592 8410
1252 3149 4303 5797 6761 8601
1637 3305 4443 5808 6997 8659
1726 3425 4491 5926 7350 8670
1795 3515 4537 5950 7450 8864

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 564436
2nd Prize Rs.7000/- 30454
3rd Prize Rs.3500/-
04489 14581 14890 25990 39448
55091 64955 67782 70900 90220
4th Prize Rs.200/-
0139 0332 0691 2284 3042 3175 4541
7183 8369 8475
5th Prize Rs.100/-
0248 0558 0862 1171 3262 3586 5186
8367 8691 9443
6th Prize Rs.50/-
0011 1335 3021 4364 5795 6729 8812
0205 1429 3058 4425 5867 6939 8856
0390 1617 3123 4449 5923 7252 8873
0465 1807 3253 4458 6041 7434 8962
0470 1895 3407 4543 6127 7471 8969
0492 1981 3481 4650 6151 7540 9314
0636 2123 3596 4712 6225 7767 9462
0819 2237 3638 4766 6229 8007 9582
0889 2403 3776 4829 6230 8047 9845
1002 2471 3794 4962 6243 8194 9955
1003 2586 3906 4985 6421 8544
1055 2742 4071 5164 6533 8566
1169 2862 4080 5291 6558 8734
1195 2902 4257 5343 6585 8774
1314 3008 4268 5592 6628 8811

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:04/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 837287
2nd Prize Rs.7000/- 24558
3rd Prize Rs.3500/-
08553 17935 26269 37160 37988
69007 83025 86573 94129 95526
4th Prize Rs.200/-
0014 0971 3440 3520 4631 6985 7092
8079 9314 9528
5th Prize Rs.100/-
0986 2368 2843 5647 5705 6329 6847
7240 9529 9892
6th Prize Rs.50/-
0056 2011 3370 5598 7000 8398 9618
0099 2066 3423 5666 7021 8493 9638
0152 2067 3621 5747 7109 8586 9704
0178 2268 3697 5847 7200 8745 9730
0311 2392 3884 5948 7201 8895 9794
0418 2410 4270 6108 7220 8910 9817
0546 2491 4336 6218 7277 8946 9872
0607 2521 4339 6234 7371 9093 9917
0915 2548 4609 6236 7424 9107 9934
1117 2602 4778 6351 7483 9189 9958
1140 2750 4791 6418 7713 9219
1368 2810 4806 6455 7949 9268
1646 2840 5401 6564 8034 9483
1947 2979 5410 6810 8052 9534
1950 3227 5440 6920 8188 9554

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 247545
2nd Prize Rs.7000/- 65186
3rd Prize Rs.3500/-
13514 14961 19903 41924 54403
54687 55614 80007 82873 94938
4th Prize Rs.200/-
0369 2719 3307 3314 4119 4378 5601
7228 7906 9534
5th Prize Rs.100/-
0312 0614 1047 1743 2932 3464 5181
6232 6631 9110
6th Prize Rs.50/-
0229 1371 2630 3924 5426 7355 8886
0268 1613 2699 3954 5447 7498 8965
0335 1641 2778 4331 5745 7538 8982
0371 1662 2876 4372 6003 7758 9269
0409 1772 2900 4590 6030 7769 9520
0479 1800 2981 4764 6078 7865 9584
0571 1859 2986 4802 6234 8068 9673
0693 1908 3172 4893 6433 8244 9753
0835 2000 3383 5021 6473 8307 9875
1053 2126 3490 5207 6585 8349 9904
1057 2260 3509 5270 6692 8369
1115 2297 3544 5272 7080 8406
1283 2327 3820 5287 7174 8639
1299 2365 3842 5290 7198 8842
1336 2518 3888 5327 7243 8867

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:04/03/24

DAY - SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 598659
2nd Prize Rs.7000/- 87835
3rd Prize Rs.3500/-
19346 19748 21225 32139 32670
43701 54390 65219 65453 76716
4th Prize Rs.200/-
0045 0177 0330 2726 3750 4148 5493
6519 6681 9539
5th Prize Rs.100/-
0775 1769 3004 3050 4893 5586 7347
7698 8256 8282
6th Prize Rs.50/-
0010 1484 2936 4430 6209 7771 9650
0064 1881 2998 4437 6344 7811 9670
0158 1972 3036 4519 6449 7846 9681
0168 2011 3136 4765 6529 7867 9687
0401 2018 3507 4869 6561 7873 9729
0433 2117 3542 4942 6712 7949 9784
0516 2154 3869 4955 6879 8423 9792
0562 2199 3969 5041 6949 8734 9814
0576 2376 4021 5083 6955 8775 9840
0661 2387 4196 5206 7063 8964 9857
0731 2454 4281 5266 7126 8989
0993 2550 4286 5459 7165 9217
1021 2761 4335 5968 7273 9274
1152 2805 4399 6039 7322 9585
1221 2910 4420 6119 7391 9649

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 153302
2nd Prize Rs.7000/- 53137
3rd Prize Rs.3500/-
18269 18932 29262 31621 42603
53715 64104 75723 86466 97439
4th Prize Rs.200/-
2039 3898 4188 4725 5222 5757 7222
7764 8325 8510
5th Prize Rs.100/-
1112 1117 1200 4896 5256 5323 5827
6919 7498 7578
6th Prize Rs.50/-
0031 2095 3832 5051 6437 7507 9111
0059 2312 3863 5146 6543 7685 9148
0286 2370 3915 5250 6598 7701 9256
0321 2390 3949 5276 6626 8034 9277
0629 2623 4067 5298 6734 8077 9333
0670 2744 4235 5374 6755 8112 9435
0749 2804 4427 5379 6860 8219 9564
0996 3228 4566 5479 6973 8301 9691
1198 3292 4594 5569 7005 8372 9926
1261 3472 4635 5663 7009 8502 9979
1546 3522 4700 5773 7045 8527
1613 3607 4788 5965 7047 8835
1619 3695 4815 6260 7103 8836
1677 3736 4834 6276 7119 8915
1967 3809 5007 6433 7302 9107

# మినహాయింపు లేదు

>> చేసే ప్రసంగాలు, అక్కడ వేసే ఓట్లపై ఎంపీలకు రాజ్యాంగపరమైన రక్షణ ఉటుందని పివి నరసింహారావు వర్సెస్ సిబిఐ కేసులో 1998లో ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ఇందుకోసం ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. తాజాగా విస్తృత ధర్మాసనం విచారణ జరిపి సోమవారం తీర్పు వెలువరించింది. అవినీతికి పార్లమెంటరీ అధికారాల ద్వారా రక్షణ ఉండదని కోర్టు ఈ సందర్భంగా వెల్లడించింది. 1998లో ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని 105, 194 అధికరణలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది. లంచం తీసుకోవడం అనే ఆరోపణలు ప్రజాజీవితంలో విశ్వసనీయతను దెబ్బతీస్తాయని తెలిపింది. 1993 జులైలో మాజీ ప్రధాని పివి ఉన్న మైనార్టీప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో ఓటువేసేందుకు లంచాలు తీసుకున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఆయన ప్రభుత్వానికి 265 ఓట్లు రావాల్సి ఉంది. అయితే కొందరు సొమ్ములు తీసుకుని ప్రభుత్వానికి ఓటువేసారన్న అభియోగాలపై జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రతినిధులు శిబుసోరెన్, సీతాసోరెన్ మరికొందరిపై సిబిఐ కేసులునమోదుచేసింది. 1998లో ఈకేసులో ఐదుగురుసభ్యుల ధర్మాసనం 3:2 మెజార్టీతో తీర్పుఇచ్చింది. ఇలాంటి కేసుల్లో ఎంపిఎంఎల్మేలకు చట్టపరమైన రక్షణ ఉందని ఆనాడు స్పష్టంచేసిన సుప్రీం నేటికేసులో ఎంపిలు, ఎమ్మెల్యేలు ఏమీ అతీతులు కారని స్పష్టంచేసింది.

# బతుకులు బలి!

>> రోడ్ల నిర్మాణంలో సరైనా ప్రమాణాలు పాటించకపోవడంతో వాటిపై ప్రయాణం దినదిన గండం నూరేళ్ల ఆయుషులా మారింది.2023 మార్చి నాటికి తెలంగాణలో 32,445 కిమి నిడివితో రోడ్లు ఉన్నాయి. ఇందులో రాష్ట్ర రహదారులు 27,461కి.మి, జాతీయరహదారులు 4,983,కి.మి ఉన్నాయి. అంతే కాకుండా జిల్లాలో అంత్గత రోడ్లు 14,584, మేజర్ జిల్లారోడ్లు 11,463 రోడ్లు ఉన్నాయి. ఇవే కాకుండా నేషనల్ హైవే అథారిటికి సంబంధించిన 16 జాతీయ రహదారులు 2,592 కి.మి నిడివితో తెలంగాణ గుండా వెళ్ళుతున్నాయి. వీటిపై 6485 బ్లాక్ స్పాట్లు ప్రయాణీకుల ప్రాణాలు తీస్తూ మరణ మృదంగం మ్రోగిస్తూ ఇళ్ళిళ్ళుశోకాలతో తెల్లారుతోన్నది. తెలంగాణ నేషనల్‌హైవేస్, ఆర్ అండ్ బి 2016,2017, 2018లో పలుపర్యాయాలు ఒకే ప్రదేశంలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో మృతులు,గాయపడ్డవారి సంఖ్యను బట్టి 485 బ్లాక్‌స్పాట్లును గుర్తించారు. ఇందులో 134 బ్లాక్ స్పాట్స్ స్టేట్ నేషనల్ హైవే రోడ్లపై ఉండగా, 332 బ్లాక్‌స్పాట్ నేషనల్‌హేవే అథార్టీ పరిధిలో 15 జిహెచ్‌ఎంసి పరిధిలో, స్టేట్‌రోడ్ 4 బ్లాక్‌స్పాట్‌లు ఉన్నటు గుర్తించినారు. తెలంగాణ స్టేట్ ఆర్అండ్‌బి పరిధిలోని నేషనల్‌హైవేస్ పరిధి రోడ్లలో అత్యధికంగా ఖమ్మం డివిజన్‌లో అత్యధికంగా బ్లాక్‌స్పాట్లు ఉన్నాయి. ఖమ్మం డివిజన్ తెలంగాణ ఆర్అండ్‌బి పరధిలోని నేషనల్‌హైవేలో సుమారు 40 బ్లాక్‌స్పాట్లు ఉన్నాయి. రెడ్డిపల్లి, కాశిరాజుగూడెం, వాల్యతండా, ముల్కలపల్లి సింహాద్రి నగర్ రోడ్ కేతవారిగూడెం, పాత పాల్వంచ, దమ్మాపేట్, నవభారత్ కెఎస్ఎం పెట్రోల్‌బంక్, మణుగూర్ ఎక్స్‌రోడ్, సారపాక సెంటర్, ఎంపి బంజారా,గరిడెపల్లి,అప్పన్నపేట, బాలాజీనగర్, లక్ష్మీపూర్, రాయినిగూడెం, చంద్రుగూడ బస్టాండ్ సెంటర్, కొత్తగూడెం బస్టాండ్ సెంటర్, గోపాలపురం శివారు వంటి ప్రదేశాలలో ప్రమాదాలు జరగుతున్నాయి. వరంగల్ ఎన్‌హెచ్ డివిజన్‌లో దామెరక్రాస్ పసరగొండ, ఒగులాపూర్ పవర్‌గ్రిడ్, చిన్నబోయినపల్లి, గూడెప్పాడు ఎక్స్‌రోడ, భూపాలపల్లి అంబెద్కర్‌సెంటర్, జెర్రిపోతలవాగు,సన్‌వ్యాలీ స్కూల్ భూపాలపల్లి, సమ్మక్కసారక్క ఆర్చివద్ద జవహర్‌నగర్, చల్వాయి, మందారీపేట ఎక్స్‌రోడ్, ఆంజనేయ స్వామి టెంపుల్‌చలివాగు, చెన్నాపూర్, గాంధీనగర్ ఎక్స్‌రోడ్, కొత్తగట్టు ఎక్స్‌రోడ్‌లో ప్రమాదాలు జరుగుతూ ప్రజలను భయాఆందోళనకు గురి చేసేలా రోడ్లు తయారైనాయి. కరీంనగర్‌లో సున్నంబట్టీవాడ, తెలంగాణ తల్లిచౌక్, జిఎం ఆఫీస్, తొల్లవాగుబ్రిడ్జి వద్ద రోడ్డు సరైన రీతిలో లేక ప్రనమాదంగా ఉండటంతో నిత్యం రక్తమోడుతున్నాయి.

పెరికిట్ డివిజన్‌లో ఇక్బాల్‌పూర్, బోరిగాం కనకపూర్ రోడ్, బావాపూర్ కనకాపూర్ రోడ్డు, ఎడపల్లి బస్టాండ్ శివాలయం వద్ద బ్లాక్‌స్పాట్ ఉంది. కనకపురం అక్షర స్కూల్ వద్ద కూడా ఇదే విధంగా ప్రమాదాలు పొంచి ఉన్నాయి. హైదరాబాద్‌లో భాగ్యలతా జంక్షన్, ఉప్పల్ ఎక్స్‌రోడ్, పెద్ద అంబర్‌పేట్ వంటివి అనేకం నిత్యం రక్తాభిషేకంతో తడుస్తున్నాయి. దేశంలోరోజుకు సగటున 1,264 రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటే అందులో ప్రతిరోజు సగటున 462 మంది చనిపోతున్నారు. ప్రతి గంటకు రోడ్డు ప్రమాదంలో 19 మంది చనిపోతున్నారు. గ్రామీణ రోడ్లపై రోజుకు 53 మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారు.తెలంగాణలో 2018 సంవత్సరంలో జరిగిన 22230 పోల్చితే 2022లో ప్రమాదాలు స్వల్పంగా తగ్గినా 21619 ప్రమాదాలలో 3010 మంది మృత్యువాత పడ్డారు. బ్లాక్‌స్పాట్ వద్ద జరిగే ప్రమాదాలను నివారించడానికి రోడ్ అలైన్‌మెంట్ మార్పు చేయడానికి ఆయా రోడ్డు నిర్వహించే శాఖలు శ్రద్ధ తీసుకోవడంలేదు. ఫలితంగా అనేక కుటుంబాలలో విషాదం నెలకొంటున్నది. బ్లాక్ స్పాట్స్ గుర్తింపులో ఆర్ అండ్ బి, పోలీసుల మధ్య కూడా సమన్వయం కొరవడింది. పోలీసులు ప్రమాదాల సంఖ్య మృతుల సంఖ్యను బట్టి ప్రతిది కూడా బ్లాక్ స్పాట్‌గా లేఖలు రాయడంతో అసలైన బ్లాక్ స్పాట్స్ విషయంలో కూడా ఆర్ అండ్ బి నాన్న పులి కథలాగా మిన్నకుంటున్నది. మరోవైపు బ్లాక్‌స్పాట్ నివారణకు చాలా రోడ్ల అలైన్‌మెంట్ మార్పుచేయాల్సి ఉంటుంది.దీనికి గాను భూసేకరణ కూడా జరపాల్సిన అవసరం ఏర్పడుతుంది. అయితే రైతులు భూములు వదులు కోవడానికి కూడా సిద్దంగా లేరు. బ్లాక్ స్పాట్ మరమ్మతు వల్ల కాంట్రాక్టర్ నుంచి పెద్దగా ఆదాయం కూడా గిట్టకపోవడంతో ఇంజనీరు అధికారులు వాటిపై శ్రద్ద తీసుకోవడంలేదు. ప్రభుత్వంకు బ్లాక్ స్పాట్ నిర్మూలన ప్రతిపాదనలు పంపకుండా ప్రయాణికుల ప్రాణాలనుప్రమాదాల అంచులో నిలుపుతున్నారు.

## వారం - వర్జ్యం

**తేది: 05-03-2024,మంగళవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**మాఘ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
**నవమి ఉ 8:05 , మూల సా 3:59**
**వ,తె 01:08 -2:39, దు:ఉ 08:54 - 09:41**
**2) రా 11:07-11:54,**
**శుభసమయం – లేదు**
**రాహుకాలం - మ . 03:00-4:30 వరకు**

## వార్తాఫలం

**మేషం**:అనుకున్న కార్యక్రమంలో పురోగతి సాధిస్తారు . పోటీ పరీక్షల్లో విజయం .

**వృషభ**:ముఖ్యమైన పనులు ప్రయాసమీద పూర్తి చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం**:ప్రయోజనకరమైన పనులు సాఫీగా సాగుతాయి.ఆర్థిక సహాయం చేస్తారు .

**కర్కాటకం**: దూరపు బంధువులను చేరా తీస్తారు. గోశాలలో గరిక దానం చేయండి.

**సింహం**: వాక్ చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుంటారు . ఋణ వత్తిడి పెరుగుతుంది.

**కన్య**: శారీరిక శ్రమ పెరుగుతుంది . స్వల్పమైన అనారోగ్యం .

**తుల** : మీ గురించి చెడుగా ప్రచారం చేసే వారు బంగపడతారు . ధన లాభం.

**వృశ్చికం**:ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి . వస్త్ర లాభం.

**ధనుస్సు**: లాటరి, చిట్లకు దూరంగా ఉండటం మంచిది. ఇల్లు మారతారు .

**మకరం** :మీకు సంబంధం లేని సమస్యలో చిక్కుకుంటారు. అప్పు తీసుకోవద్దు.

**కుంభం**:కొంత మందిని చేరదిస్తారు. శుభ వార్త వింటారు .

**మీనం** :ఆర్థిక వ్యవహారాలు పరిరక్షించుకోవడం కష్టం అవుతుంది .

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# రాజ్‌భవన్‌లో బస చేసిన ప్రధాని మోడీ

## హైదరాబాద్‌లో భారీ భద్రత

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ రెండు రోజుల పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో భారీ భద్రత చేబట్టారు. బెంగళూరులో నాలుగు రోజుల క్రితం ఒక హోటల్‌లో సంభవించిన ప్రెషర్ కుక్కర్ పేలుడు నేపథ్యంలో నగరంలో మోది పర్యటించే ప్రాంతాలలో కేంద్ర బలగాలతో పాటు రాష్ట్ర పోలీసులు ము ఒదస్తులో భాగంగా పోలీసులను మోహరించారు. సోమవారం ఉదయం రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీ ఆదిలాబాద్‌లో జరిగిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో హైదరాబాద్‌కు చేరుకున్న మోడీ బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. రాత్రి మోడీ రాజ్‌భవన్‌లోనే బస చేశారు.

కాగా మంగళవారం ఉదయం మోది రాజ్‌భవన్ నుంచి రోడ్డు మార్గంలో సికింద్రాబా ద్‌లోని మహంకాళి అమ్మవారి దేవా లయాన్ని సందర్శిస్తారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ సందర్భంగా మోడీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి తిరిగి రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. అక్కడ కొందరు ప్రముఖులను కలుస్తారని తెలిసింది. అనంతరం నేరుగా బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి సంగారెడ్డికి వెళతారు. అక్కడ జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన నేరుగా ఒడిషాకు వెళతారు. మోది పర్యటన నేపథ్యంలో బేగంపేట్ వి మానాశ్రయం నుంచి రాజ్‌భవన్ మార్గంలో సాయంత్రం నుంచే ఆంక్షలు విధించారు. ఈ మార్గంలో వాహనాలను నియంత్రించారు. మంగళవారం ఉదయం రాజ్‌భవన్ నుంచి మహంకాళి అమ్మవారి దేవాలయం మార్గంలో ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షలు మోది సంగారెడ్డి వెళ్లే వరకు వుంటాయని అధికారులు తెలిపారు. మోది పర్యట న నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు భారీగా సోదాలు చేబట్టారు.

# కనీస వేతనం రూ. 35,000గా నిర్ణయించాలి

### 50 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించాలి

### పిఆర్‌సి ఛైర్మన్‌కు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కనీస వేతనం రూ. 35,00గా నిర్ణయించాలని.. అలాగే 50 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీని అమలు చేయాలని రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పీఆర్‌సీ ఛైర్మన్ శివశంకర్‌కి విజ్ఞప్తి చేశాయి. శనివారం పీఆర్‌సీ ఛైర్మన్‌ని కలిసిన వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పీఆర్‌సీని జులై 1, 2023 నుంచే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరాయి. పలు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సోమవారం పీఆర్‌సీ ఛైర్మన్‌ను కలిశాయి. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాలన రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డిలు కలిశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. 5,10,15,20,25 సంతవ్సరాలకు అప్రయత్న పదోన్నతి ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ పీఆర్‌సీ ఛైర్మన్‌ను కలిసి కనీస వేతనం రూ. 32,000 ఇవ్వాలని.. 40 శాతం ఫిట్‌మెంట్‌ను కలిపి వేతన సవరణ చేయాలని కోరారు. కనీసం వేతనం రూ. 30వేలు ఇవ్వాలని.. 30 శాతం ఫిట్‌మెంట్‌ను అమలు చేయాలని కోరుతూ టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి పీఆర్‌సీ ఛైర్మన్‌కి విజ్ఞప్తి చేశారు. రూ. 35,000 కనీస వేతనం ఇవ్వాలని.. 51 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని కోరుతూ టీఎన్‌జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్ పీఆర్‌సీ ఛైర్మన్‌ని కోరారు. సెప్టెంబర్ 1, 2004 నుంచి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ, రాష్ట్రన ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ పీఆర్‌సీ ఛైర్మన్‌కి విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఆర్మీ జవాన్ దుర్మరణం

### ఢీకొట్టాక ఆపకుండా వెళ్లిన రెడ్‌మిక్స్ వాహనం



ఆర్మీ జవాన్ కునాల్ (ఫైల్)

**హైదరాబాద్ (నార్సింగి), మార్చి 4, ప్రభాతవార్త :** రెడిమిక్స్ వాహనం డ్రైవర్ అతివేగానికి ఓ ఆర్మీ జవాన్ దుర్మరణం చెందాడు. ఈ విషాదకర సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్.ఐ సుఖేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బి.కునాల్(23) గోల్కొండ ఆర్టిలరీ సెంటర్‌లో జవాన్‌గా పని చేస్తున్నాడు. ఇతను అథ్లెట్. సోమవారం ఒంటిగంట ప్రాంతంలో నార్సింగిలోని ఎస్‌బిఐ బ్యాంకుకు వెళ్తున్నట్లు తను పని చేస్తున్న ఆర్టిలరీ సెంటర్ వద్ద పాస్ తీసుకున్నాడు. బ్యాంకు పని ముగిసిన తరువాత నార్సింగి వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డును దాటే ప్రయత్నం చేశాడు. ఇంతలో అతి వేగంగా దూసుకు వచ్చిన ఓ రెడిమిక్స్ వాహనం ఇతడిని ఢీకొట్టింది. ఈ సంఘటనలో కునాల్ తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్థానికులు గుర్తించి 100.కు ఫోన్ చేసి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. గోల్కొండ ఆర్టిలరీ సెంటర్ ఆర్మీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ సుఖేందర్‌రెడ్డి వివరించారు. ప్రమాదం జరిగిన తరువాత రెడిమిక్స్ వాహనదారుడు ఆపకుండా పారిపోయారని స్థానికులు పోలీసులకు తెలిపారు. పోలీసులు ఈ ఘోర ప్రమాదానికి కారకుడైన రెడిమిక్స్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గోల్కొండ ఆర్టిలరీ సెంటర్‌కు దగ్గరలోనే లంగర్‌హౌస్ వద్ద ఉన్న బ్యాంకుకు వెళ్లకుండా నార్సింగికి ఎందుకు వచ్చాడన్న కోణంలో కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఔటర్‌పై రోడ్డు దాటుతూ ఈ వారం రోజుల వ్యవధి లోనే నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో ఇద్దరు పాదచారులు దుర్మరణం చెందారు. వాహనాలు అతివేగంగా దూసుకు వచ్చే ఔటర్ రింగ్ రోడ్డును పాదచారులు దాటకుండా మరింత పకడ్బందీ చర్యలు తీసుకోవాలని వయోజనులు సూచిస్తున్నారు.



## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ. 6 కోట్ల విలువైన బంగారం స్వాధీనం

**శంషాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో కస్టమ్స్ అధికారులు 6 కోట్ల మూడు లక్షల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. సోమ వారం వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రయాణికులు సినీ పక్కిలో స్మగ్లింకు పాల్పడగా కష్టంస్ అధికారులు వారిని చాకచక్యంగా వల పన్ని పట్టుకున్నారు. పలువురు నిందితులను అరెస్ట్ చేసి వారివద్ద ఆరుకోట్ల మూడు లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలను బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. బంగారం ముక్కలను తమ పురుషాంగంలో భద్రపరచు కుని మరికొందరు హార్డ్వేర్ టూల్స్‌లో మరికొంతమంది లగేజ్ బ్యాగులలో దాచి తీసుకుని వస్తుండగా కష్టమ్స్ శాఖాధికారులు అనుమానంతో సోదాలు నిర్వహించి గుట్టురట్టు చేశారు. బంగారు స్మగ్లింకు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద 13 కిలోల 65 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల కాలంలో ఇంత పెద్ద మొత్తంలో బంగారం స్వాధీనం చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

# కెఎ పాల్ పార్టీలో చేరిన బాబూమోహన్




**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** మాజీమంత్రి, సినీ నటుడు బాబూమోహన్ ప్రజాశాంతి పార్టీలో చేరారు. సోమవారం ఆపార్టీ చీఫ్ కెఏ పాల్ సమక్షంలో బాబుమోహన్ పార్టీ కండువా కప్పుకున్నారు. కొద్ది రోజుల క్రితం బిజెపికి గుడ్‌బై చెప్పిన ఆయన సోమవారం ప్రజాశాంతి పార్టీ తీర్థం పుచ్చుకున్నాడు. ఆయనకు కేఏ పాల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి బాబూమోహన్ పోటీ చేస్తారని ఈ సందర్భంగా కేఏ పాల్ ప్రకటించారు. ఈ సందర్భంగా మీడియాతో బాబుమోహన్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజాశాంతి పార్టీ తరపున వరంగల్ నుంచి బరిలోకి దిగనున్నట్లు ప్రకటించారు. త్వరలోనే ప్రచారం ప్రారంభించి కచ్చితంగా విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కాగా. గత నెలలో బిజెపికి బాబుమోహన్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బిజెపి నాయకత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు కూడా. తనను వాడుకుని బిజెపి పొమ్మనలేక పొగ పెడ్తోందని ఆరోపణలు చేశారు. అందోల్ నియోజకవర్గం నుంచి 2018, 2013లో బిజెపి తరపున ఎమ్మెల్యేగా బాబుమోహన్ పోటీ చేశారు. అయితే వరంగల్ ఎంపీ టికెట్‌ను ఆశించారు. కానీ వరంగల్ టికెట్ బాబుమోహన్‌కు ఇచ్చేందుకు కమలం పార్టీ నిరాకరించింది. దీంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ బిజెపికి ఆయన గుడ్‌బై చెప్పేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అందోల్ టికెట్‌ను బాబుమోహన్ కుమారుడు ఉదయ్ మోహన్‌కు ఇవ్వాలని బిజెపి భావించింది. అయితే తమ కుటుంబంలో బిజెపి చిచ్చు పెడుతోందని ఆరోపించారు. దీంతో బిజెపి చివరి నిమిషంలో అందోల్ టికెట్‌ను బాబుమోహన్‌కు ఇవ్వగా..ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

### దోస్త్ విధానాన్ని రద్దు చేయాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు టిపిడిపిఎంఎ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేసి బడ్జెట్ కాలేజీలను కాపాడాలని తెలంగాణ స్టేట్ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(టీపీడీపీఎంఏ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్స్ టి శ్రీధర్ రావు, ఏ పరమేశ్వర్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి విజ్ఞప్తి చేశారు. డిగ్రీ కాలేజీల్లో బీబీఏ, బీసీఏ కోర్సుల అనుమతి నిర్వహణ బాధ్యతలను యూనివర్సిటీ పరిధి నుంచి తప్పించి ఏఐసీటీఈ పరిధిలోకి తీసుకెళ్లే ప్రయత్నాన్ని వెంటనే ప్రభుత్వం అడ్డుకోవాలని కోరారు. డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్ల కోసం ఏర్పాటు చసిన దోస్త్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి ఇంటర్మీడియట్ తరహాలో కాలేజీ యాజమాన్యాలు స్వంతంగా అడ్మిషన్లు చసి సంబంధిత యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పెట్టేవిధంగా నిబంధనలు రూపొందించాలని మంత్రిని కోరారు. డిగ్రీ అడ్మిషన్ల విషయంలో స్వయం ప్రతిపత్తి గల యూనివర్సిటీ నియంత్రణ మాత్రమే ఉండాలన్నారు. నిర్దేశిత ప్రమాణాలు, జీతభత్యాలు నిర్వహణ ఖర్చులకు అనుగుణంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఫీజులను సవరించాలని మంత్రిని కోరారు. ఆస్తిపన్ను, విద్యుత్ ఛార్జీల్లో బడ్జెట్ విద్యా సంస్థలకు వేరే కేటగిరీ ఏర్పాటు చేసి రాయితీ కల్పించాలన్నారు.

# ఇండియా కూటమికి పెరుగుతున్న ఆదరణ

### కమ్యూనిజమే నిజమైన ప్రత్యామ్నాయం

### ఖమ్మం సహా, ఐదింటిలో ఏదో ఒక స్థానం నుంచి పోటీ

### సిపిఐ పార్లమెంటరీ సదస్సులో కూనంనేని




సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** మోడీ మూడోసారి ప్రధాని అయ్యే అవకాశం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు అన్నారు.దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేసిన నరేంద్రమోడీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం పోరాడుతున్న ఇండియా కూటమిపట్ల ప్రజల్లో మంచి ఆధరణ లభిస్తుందని ఇండియా కూటమి వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. రాముడు,మతంవేరని, పాలనపై ప్రజల అభిప్రాయం వేరని ఆయన స్పష్టం చేశారు. రామ భక్తులందరూ బీజేపి కార్యకర్తలుకాదన్న విషయాన్ని బిజెపి ఆర ఎస్ఎస్‌లు తెలుసుకోవాలన్నారు.ఖమ్మం పార్లమెంటరీ స్థాయి సిపిఐ సదస్సు సోమవారం స్థానిక ఎంబి గార్డెన్స్ జరిగింది. సిపిఐ ఖమ్మంజిల్లా కార్యదర్శి ఎస్‌.కె.సాబీర్‌పాషా అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మోడీ పాలనలో పేదలు మరింత పేదలవుతున్నారని పాలకులు మాత్రం దేశ ఆర్ధిక పరిస్థితిపై అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. మారిన జీవన పరిస్థితులలో నెలకు రూ.20వేలు ఖర్చు చేయగలిగేవారు కూడా పేదలేనని ఆయన తెలిపారు.

ప్రజల మద్య అగాదాలు సృష్టించే ప్రయత్నం బిజెపి చేస్తున్నదని హిందూ మతం బిజెపితో రాలేదని బిజెపి ఓటమి తర్వాత పోదని బిజెపి అనుబంధ మత సంస్థలు ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయన్నారు. ఉత్తర భారతదేశంలో మోడీ ప్రభ మసకబారుతుందని అనేక రాష్ట్రాల్లో ఇండియా కూటమి పక్షాల మద్య అవగాహన కుదరడంతో బిజెపి బెదిరింపులకు పాల్పడుతుందని సాంబశివరావు తెలిపారు. నితిష్‌కుమార్ తిరిగి ఎన్డియేలో చేరిన తరా ్వత బిహార్‌లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని మిగిలిన ఉత్తరాది రాష్ట్రాల్లో గత ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు మళ్లీ బిజెపికి రాబోవన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ఓటమి తర్వాత మరింత బలహీనపడింది. సెంటిమెంట్ పునాదులపై గెలిచిన టిఆర్ఎస్ సెంటిమెంట్‌తో పాటు క్యాడర్ కూడా పోయిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం,నల్గొండ,భువనగిరి,వరంగల్ పెద్దపల్లి సా నాలలో ఏదొక స్థానాన్ని కేటాయించాలని కాంగ్రెస్‌కు ప్రతిపాదించామని ఏదో ఒక స్థానాన్ని కేటాయించాలని కోరుతున్నామన్నారు. బిఆర్ఎస్, బిజేపిలను మరోసారి ఓడించాలంటే కాంగ్రెస్ కమ్యూనిస్టులతో కలిసి పోటిచేయక తప్పదన్నారు. అధికారం ఎటువస్తే అటు పరుగులు తీసే మాము లు వ్యక్తుల్లా కాకుండా అధికారం ఉన్నా లేకున్నా పార్టీ సిద్దాంతాలను నమ్మి నిలబడి ఉన్న మీరే కమ్యూనిస్టు వీరులు, ధీరులు అని కార్యకర్తలను ఉద్దేశించి సాంబశివరావు అన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని నిర్మాణపరంగా బలమైన పునాదులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో మతోన్మాద శక్తులను ఓడించాలని సాంబశివరావు పిలుపునిచ్చారు.

## ఘటకేసర్-లింగంపల్లి ఎంఎంటిఎస్‌లు

# నేడు ప్రారంభించనున్న ప్రధాని




ఎంఎంటిఎస్ ట్రైన్ (ఫైల్)

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 4, ప్రభాతవార్త:** ఎప్పుడెప్పుడా అని ఎదిరిచూస్తున్న ఘట్‌కేసర్... లింగంపల్లి మధ్య ఎమ్‌ఎమ్‌టీఎస్ రైల్ సర్వీస్ సేవలు మంగళవారం నుంచి నగర ప్రజలతో పాటు శివారు ప్రజలకు అందుబాటు లోకి రానున్నాయి. సంగారెడ్డిలో జరుగనున్న ఓ కార్యక్రమం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోది మంగళవారం జెండా ఊపి ప్రారంబిస్తారని దక్షిణ మధ్యరైల్వే అధికారులు వెల్లడించారు. ఘట్‌కేసర్...లింగంపల్లి మధ్య మౌ లాలి....సనత్‌నగర్ మీదుగా కొత్తగా ఎంఎంటీఎస్ సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. అదేవిధంగా ప్రధాని సనత్‌నగర్...మౌలాలి రైల్వే లైన్ డబ్లింగ్,విద్యుద్దీకరణతో పాటు 6 స్టేషన్ భవనాలను ప్రారంభించనున్నారు.ఎంఎంటీఎస్ రెండోదశ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 22 కీలో మీటర్లు ఆటో మేటిక్ సిగ్నలింగ్ సిస్టమ్ రూ. 343 కోట్ల వ్యయంతో ప్రారంభం కానున్నాయి. దీంతో నగర శివారులోని ఫిరోజ్‌గూడ, సుచిత్ర సెంటర్, భూదేవినగర్, అమ్ముగూడ, నేరేడ్‌మెట్, మౌలాలి హౌజింగ్‌బోర్డు స్టేషన్లలో ఆరు కొత్త స్టేషన్ భవనాలు రానున్నాయి. ఇప్పటి వరకు సనత్‌నగర్..మౌలాలి సెక్షన్ సింగిల్ లైన్‌గా ఉండి రవాణా రైళ్లకు మాత్రమే ఉపయోగపడేది. ప్రస్తుతం ఈ సెక్షన్‌ను డబ్లింగ్‌తో పాటు విద్యుదీకరించడమే కాకుండా మొత్తం సక్షన్లలో ప్రయాణికుల రైళ్లను కూడా నడవడానికి వినియోగంలోకి తేనున్నారు. ఈ రైలు సేవలు హైదరాబాద్...సికింద్రాబాద్ జంటనగరాల సబర్బన్ సెక్షన్‌లోని ఎమ్‌ఎమ్‌టీఎస్ సేవల నిర్వాహణ పరిధిని ప్రస్తుత మున్న 90 కి(44 స్టేషన్లు) నుంచి 123.52 కి.మీ(53స్టేషన్లు) వరకు విస్తరించడం జరుగుతుంది.

### నేడు మహాకాళీ అమ్మవారిని దర్శించనున్న పిఎం మోడీ

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 4, ప్రభాతవార్త:** సికింరాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆలయాన్ని ప్రధాని మోడీ నేడు సందర్శించస న్నారు. ఈ సందర్భంగా మోడీ అమ్మ వారి ఆల యంలో పూజలు నిర్వహించనున్నారు. సోమవారం ఆదిలాబాద్‌కు చేరుకున్న ప్రధాని మోడీ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. మంగళవారం ఉదయం గం 8 గంటలకు సికిందరాబాద్‌లోని శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారిని దర్శించుకోనున్నట్లు బిజెపి నాయకులు వెల్లడించారు. అనంతరం 10 గంటలకు సంగారెడ్డి జిల్లాకు వెళ్లి పలు అభివృద్ధి కార్యక్ర మాలను ప్రారంభిస్తారు. మహాకాళీ అమ్మ వారిని దర్శించుకున్న వారిలో పలువురు ప్రముఖులు ఉన్నారు.1982లో అప్పటి రాష్ట్రపతి జ్ఞానీజైల్‌సింగ్ అమ్మవారి ఆలయాన్ని సందర్శిం చుకున్నారు. 2022లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అమ్మ వారి ఆలయాన్ని సందర్శించారు.

# యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ సస్పెన్షన్

**భువనగిరి, ప్రభాత వార్త:** యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏ.భాస్కరరావుపై తెలంగాణ రెవెన్యూ శాఖ సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు సోమవారం ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో లోక్ సభ నియోజక వర్గాలల్లో మూడేళ్లు పని చేసిన వారిని బదిలీ చేయాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అయితే భాస్కర్‌రావు భువనగిరి పార్లమెంట్ పరిధిలో నియోజకవర్గాలల్లో నాలుగేళ్లుగా విధులు నిర్వహిస్తూ ఇంకా మూడు సంవత్సరాలు పూర్తి కాలేదని, తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఎన్నికల కమిషన్ విచారణ జరిపి చర్యలు చేపట్టారు. కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇవ్వడంతో సోమవారం ప్రిన్సిపాల్ సెక్రటరీ ఈ నిర్ణయం తీసుకున్నారు.



# నాగర్‌కర్నూల్ నుంచి బరిలో ఉంటా

### కాంగ్రెస్‌ను చూసి భయపడుతున్న బిజెపి, బిఆర్ఎస్, బిఎస్‌పి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నుంచి నేనే ఎన్నికల బరిలో ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాకు క్లియర్‌గా హామి ఇచ్చి చెప్పారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి తెలిపారు. గాంధీభవన్‌లో విలేఖరులతో సోమవారం ఆయన మాట్లాడుతూ నేను ఎవరికి సన్నిహితుడను కాను ఎవరికి వ్యతిరేకం కాను నలభై సంవత్సరాలుగా నేను రాజకీయాల్లో ఉన్నాను అని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి నావంతునేను కృషిచేశానని ఆయన తెలిపారు. రాముడు అందరురు సుఖంగా ఉండాలని కోరుకున్నారని రాముడు అందరి వాడు ఆయన ఏ ఒక్కరికి చెందిన వాడు కాదని ఆయన అన్నారు. బిజెపి అయోధ్యలో రామమందిరం కట్టి రాజకీయాలు చేస్తూ సమాజంను నిలువనా చీల్చింది అని ఆయన ఆరోపించారు. హిందు సమాజంకు బిజెపి పార్టీ తీవ్రమైన నష్టం చేస్తున్నదని ఆయన అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్‌ను చూసి బిజెపి బిఆర్ఎస్ భయపడుతున్నాయని ఆయన తెలిపారు.

# డిగ్రీ విద్యార్థిని హతమార్చిన ఇంటర్ విద్యార్థులు

### బోధన్‌లో దారుణం



**చెన్నూరు, మార్చి 4, ప్రభాత వార్త నెట్‌వర్క్ :** నిజామాబాద్ జిల్లా బోధన్‌లో దారుణం జరిగింది. విద్యార్థుల మద్య చెలరేగిన వివాదం డిగ్రీ విద్యార్థి హత్యకు దారితీసింది. ఇంటర్మీడియట్ చదువుతున్న ఆరుగురు విద్యార్థులు ఈ దారుణానికి పాల్పడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన సమాచారం మేరకు డిగ్రీ విద్యార్థి వెంకట్ (20) తోటి విద్యార్థుల చేతిలో గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. బోధన్‌లోని బీసీ హాస్టల్‌లో ఉంటూ డిగ్రీ చదువుతున్న వెంకట్ గాంధారి మండలం తిప్పారి తండాకు చెందిన వాడు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతూ ఉండటంతో అదే హాస్టల్‌లో ఉన్న ఇంటర్ విద్యార్థులకు అల్లరి చేయకుండా చదువుకోవాలని హెచ్చరించాడు. దీనిని సీరియస్‌గా తీసుకున్న ఇంటర్ విద్యార్థులు వెంకట్‌పై కక్ష కట్టారు. వెంకట్ పడుకున్న తరువాత ఒక్కసారిగా అతనిపై దాడి చేసి గొంతు నులిమి హత్య చేశారు. అయితే వెంకట్ మృతిపై బంధువులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వెంకట్ రాత్రి సమయంలోనే మృతి చెందగా ఉదయం వరకు తమకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నిస్తున్నారు. హత్యకు పాల్పడిన విద్యార్థులను పట్టుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరిచారని, హాస్టల్‌లో విద్యార్థి హత్యకు గురైనా వెంటనే తగిన రీతిలో సిబ్బంది స్పంధించలేదని వారు ఆరోపిస్తున్నారు. విద్యార్థులు ఈ ఘాతుకానికి పాల్పడిన సమయంలో వార్డెన్ హాస్టల్‌లో లేకపోవడం వల్ల ఈ దారుణం జరిగిందని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే హాస్టల్ వార్డెన్‌ను, వాచ్‌మెన్‌ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై స్పందించిన వసతిగృహ సంక్షేమ అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా ఘటన సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. నిందితులుగా పేర్కొంటున్న ఆరుగురు విద్యార్థులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# రాష్ట్రంలో మూడు పంటలకు జిఐ ట్యాగ్

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇప్పటికే కొన్నింటికి ప్రాంతాల వారీగా జీఐ ట్యాగ్ రాగా తాజాగా మరో మూడు పంటలకు గుర్తింపు లభించనుంది. ప్రత్యేకంగా ఒక భౌగోళిక ప్రాంతం నుండి వచ్చే ఉత్పత్తులకు జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ)ని కేంద్రం వర్తింప చేస్తుంది. ఇందులో భాగంగా తెలంగాణ నుండి ఇప్పటికే తాండూర్ కందిపప్పు, హైదరాబాద్ హలీంకు జీఐ ట్యాగ్ వచ్చింది. త్వరలో మామిడి, సీత్‌ఫలం, పసుపు పంటలకు ఆ గుర్తింపు రానుంది. ఈ మేరకు వీటికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపించారు.

ఈ ప్రతిపాదనల్లో వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి బాలానగర్ సీతాఫలం, కల్లాపూర్ మామిడి, నిజామబాద్ పసుపు, నల్లగొండ పచ్చడి దోసకాయ ఉన్నాయి. ఇక వస్తువుల విభాగం విషయానికి వస్తే హైదరాబాద్ లాక్ బ్యాంగిల్స్, సిద్దిపేట్ బాటిక్ పెయింటింగన్స జిఐ ట్యాగ్ పరిశీలనలో ఉన్నాయి. ఇందులో నాలుగు వ్యవసాయ ఉత్పత్తులకు జీఐ ట్యాగ్ రానున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. కాగా ఇప్పటికే తెలంగాణకు చెందిన అనేక ఉత్పత్తులకు జీఐ ట్యాగ్ ఉంది. ఫలితంగా దేశంలో తెలంగాణ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.


తెలంగాణ ప్రభుత్వం

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.31/TS/EE/R&B/KGM/2023-24/778 తేది:01.03.2024

క్ర.సం 1) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం పట్టణం వద్ద కొత్త డ్రైనేజీ లైన్ నిర్మాణం మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి మేజర్ & మైనర్ మరమ్మతుల ఏర్పాటు. మొత్తం: (రూ.లక్షలలో) 48.00. 2) అదే జిల్లాలో అశ్వారావుపేట (మం) వద్ద MLA క్యాంప్ కార్యాలయం, అశ్వారావుపేటకు పెయింటింగ్, పారిశుధ్య & నీటి సరఫరా పనులు & ఇతర వివిధ పనుల ఏర్పాటు,అత్యవసరమరమ్మతులు మొత్తం: (రూ.లక్షలలో ) 4.40. 1) బిడ్ డాక్యుమెంట్ల జారీ:04-03-2024 @ ఉ॥ 11-00గం॥ నుండి 07-03-2024 @ మ॥ 2-00గం॥ 2)బిడ్ దాఖలుకు చివరి తేదీ, సమయం :07-03-2024 @ మ॥ 2-30గం॥ 3) తెరచు తేది: 07-03-2024 @ సా॥ 4-00గం॥ సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేరు,చిరునామా: శ్రీ వి.వెంకటేశ్వరరావు, డి.ఇఇ.,జిల్లా, (R&B) అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,(R&B) స్పెషల్ డివిజన్‌కొత్తగూడెం. ఫోన్ నం. 08744-242779. తదుపరి వివరాలు ఈ ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

DIPR.No.2897-DP/CL/Advt/1/2023-24 తేది:04.03.2024 సం/-.జిల్లా (R&B) అధికారి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), స్పెషల్ డివిజన్: కొత్తగూడెం.



తెలంగాణ ప్రభుత్వం

నేరేడుచెర్ల మునిసిపాలిటీ కార్యాలయం, సూర్యాపేట-జిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన

టెండర్‌లు కోరబడుచున్నవి. క్ర.సం. 01 పని పేరు: నేరేడుచెర్ల మునిసిపాలిటీలో ఇటుక గోడతో కార్యాలయానికి ప్రహారీ గోడ నిర్మాణం. 2) అదే మునిసిపాలిటీలో 11వ వార్డు వద్ద a) దీరావత్ వీరయ్య ఇంటినుండి వెంకటరెడ్డి ప్లాట్‌కు b) బీస్మాచారి ఇంటి నుండి ఖాళీ ప్లాట్ కు c) గండమల్ల చిన్నప్ప ఇంటి నుండి చర్చ్ రోడ్‌కు CC డ్రైన్‌లు మరియు కల్వర్ట్ వేయుట. 01) టెండర్ ప్రకటన నం॥E1/936/05/77/MCND CL/2022-23 (4వ పిలుపు) తేది: 04-03-2024 మొత్తం: 2.00 లక్షలు 02) టెండర్ ప్రకటన నం:E1/936/09/89/MCND CL/2023-24 (2వ పిలుపు) తేది: 04-03-2024 మొత్తం: 4.00 లక్షలు. బిడ్ డౌన్‌లోడింగ్: 05-03-2024@ ఉ॥ 11-00గం॥ నుండి 11-03-2024 @ ఉ॥11-30గం॥ టెక్నికల్ బిడ్ తెరుచుట: 11-03-2024 @ ఉ॥ 11-31గం॥ సూర్యాపేట జిల్లా నేరేడుచెర్ల మునిసిపాలిటీలో 2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రభుత్వ పోర్టల్ తెలంగాణ ద్వారా తదుపరి వివరాలకు దయచేసి https://tender.telangana.gov.in దర్శించండి. సం/-. కమిషనర్, నేరేడుచెర్ల మునిసిపాలిటీ.

DIPR.No.11248-PP/CL/Advt/1/2023-24 తేది:04.03.2024

వార్త


మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి. అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.

-విల్‌కిన్స్

# అవి'నీతి'ఎంపి, ఎమ్మెల్యేలకు కళ్లెం!

అవినీతి, ఆశ్రితపక్షపాతం, కుంభకోణాల్లో కూరుకున్న ప్రజాప్రతినిధుల స్వేచ్ఛావిహారానికి సుప్రీం కళ్లెం వేసింది. ఇప్పటివరకూ ఉన్న వారికి చట్టపరమైన భద్రతను సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. అవినీతి, లంచాల కేసుల్లో ప్రజాప్రతినిధులకు ఎలాంటి మినహాయింపు ఉండదని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. రాజ్యాంగంలోని 105, 194 అధికరణలను అనుసరించి ఎంపిలు, ఎమ్మెల్యేలకు ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపును ఇచ్చింది. అంతేకాకుండా వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా విధులు నిర్వహించుకునేందుకు వారికి ఈ అధికరణలు రక్షణ నిచ్చాయి. అయితే ఇకపై ఇలాంటి కేసులనుంచి ఎంపి, ఎమ్మెల్యేలకు ప్రాసిక్యూషన్ నుంచి ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టంచేసింది. మహిళా, లేదా పురుషప్రజాప్రతినిధులు ఎవరైనా సరే చట్టసభలో ఓటువేసేందుకు లంచం తీసుకోవడం, లేదా సభలో ప్రసంగించడం, ప్రశ్నలు వేసేందుకు లంచాలు తీసుకున్న సంఘటనలపై విచారణలో ప్రాసిక్యూషన్ నుంచి ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టంచేసింది. సుదీర్ఘకాలంగా నలుగుతున్న ఈ వ్యవహారానికి సుప్రీం ధర్మాసనం ముగింపు చెప్పింది. రాజ్యాంగంలోని 105, 194 అధికరణ లు అవినీతి కేసుల్లో మాత్రం ప్రజాప్రతినిధులకు ఎలాంటి రక్షణ కల్పించవని స్పష్టంచేసింది. ఇప్పటివరకూ ఈ అధికరణలను అనుసరించి ఎంపికానీ, ఎమ్మెల్యేకాని ఎలాంటి పరువునష్టంకేసును ఎదుర్కొనే అవకాశం లేదు. ఎవరైనా ప్రజాప్రతినిధి అభ్యంతరకరమైన వ్యాఖ్యలుచేసినా స్పీకర్ తప్ప కోర్టులు ఎలాంటి చర్యలు తీసుకోలేవని ఈ అధికరణలు స్పష్టంచేస్తున్నాయి. సోమవారం సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పు పాతతరం కోర్టు తీర్పును అనుసరించి భవిష్యత్తులో తీర్పులిచ్చే అవకాశం లేకుండా ఆ తీర్పును పక్కనపెట్టింది. 1998లో సుప్రీం కోర్టు పివి నరసింహారావు కేసులో సుప్రీం ఇచ్చిన మినహాయింపు పరిగణనలోనికి తీసుకోవడంలేదని వెల్లడించింది. 1993 జులైలో మాజీ ప్రధాని పివీ ఉన్న మైనార్టీ ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో ఓటు వేసేందుకు లంచాలు తీసుకున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఆయన ప్రభుత్వానికి 265 ఓట్లు రావాల్సి ఉండగా 251 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. ఏడాది తర్వాత జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రజాప్రతినిధులు ఓటువేసేందుకు లంచం తీసుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. సీతాసోరెన్ మరో నలుగురు లంచం తీసుకుని ఓట్లువేసారని సిబిఐ కేసులు నమోదుచేసింది. 1998లో ఈ కేసులో ఐదుగురు సభ్యుల ధర్మాసనం 3:2 మెజార్టీతో తీర్పు ఇచ్చింది. ఇలాంటి కేసుల్లో ఎంపి ఎమ్మెల్మేలకు చట్టపరమైన రక్షణ ఉందని ఆనాడు స్పష్టంచేసిన సుప్రీం నేటికేసులో ఎంపిలు, ఎమ్మెల్యేలు ఏమీ అతీతులు కారని స్పష్టంచేసింది. లంచం అనేది వ్యక్తిగత నేరం కిందకు వస్తుందని, ప్రజాప్రతినిధి లేదా ఎవ్వరైనా సరే అది వ్యక్తిగత నేరపూరిత వైఖరికి పాల్పడినట్లే అవుతుందని, రాజ్యాంగపరంగా ఉన్న రక్షణ ఇలాంటి కేసులకు వర్తింప చేయలేమని తెలిపింది. వాస్తవానికి 105, 194 అధికరణాలు లంచం కేసులనుంచి మినహాయింపు ఇవ్వలేదని, ఇలాంటి కేసుల్లో చట్టసభ్యులుగా వారి విధులకు సంబంధం ఉండదని అభిప్రాయం వ్యక్తంచేసింది. ఇలాంటి రక్షణవల్ల అవినీతి ప్రజాప్రతినిధులకు అప్రకటిత మినహాయింపును ఇచ్చినట్లవుతుందని, దీనితో మరింతగా రెచ్చిపోయే ప్రమాదం ఉందని వెల్లడించింది. అవినీతికర ప్రజాప్రతినిధులు ఉంటే భారతీయ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ చెడిపోతుందని స్పష్టంచేసారు. దీనితో ఇప్పుడు కేసులు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధుల గొంతుల్లో పచ్చివెలక్కాయ పడినట్లయింది. ఈతీర్పుప్రకారం ఇప్పుడు కేసులు విచారణచేస్తే దేశంలోని 60శాతానికి పైగా ప్రజాప్రతినిధులందరూ అవినీతికేసుల విచారణను ఎదుర్కొనాల్సిందే. సుదీర్ఘ కాలం తర్వాత ఎట్టకేలకు భారత ప్రజాస్వామ్య వ్యవస్థలు చరిత్రాత్మక తీర్పు వెలువడిందనే చెప్పాలి. కొన్ని దశాబ్దాలుగా ఓటుకు నోటు వ్యవస్థ నిరాఘాటంగా నడుస్తున్న సంగతితెలిసిందే. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన పవిత్రమైన తీర్పులకు ఈ వ్యవస్థ భంగం కలిగిస్తోంది. ఇప్పటివరకూ ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపును పొందేహక్కు ఉన్న ప్రజాప్రతి నిధులకు ఇప్పుడు ఈతీర్పుతో ఎలాంటి మినహాయింపు లేకుండా పోయింది. ఐదుగురు సభ్యులున్న ధర్మాసనం ఏకగ్రీవ అభిప్రాయంతో ఈతీర్పును వెలువరించి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల తీర్పుకు విలువఇంకా ఉందనే భావనను స్ఫూరింపచేసిందనే చెప్పాలి. ఎన్నికైన మరుసటిరోజు నుంచే ఎంతమేర సంపాదించాలి? ఎన్ని ఆస్తులు కూడబెట్టుకోవాలి అనే ధ్యాసతోనే ఉంటున్న ప్రజాప్రతి నిధులు సామాజిక ఆర్థిక అభివృద్ధికంటే, వ్యక్తిగత అభి వృద్ధి శ్రేయస్సు పైనే దృష్టిపెడుతున్నారు. అంతేకాకుండా చిత్తశుద్ధి, నిజాయితీ, అంకితభావం, రాజ్యాంగ పరిరక్షణతోను, దేశభక్తితోపనిచేసినా ఎంపిలకు రాజకీయ ప్రతీకారాలతో ఎదురయ్యే తీర్పులకు కూడా ఇలాంటి కేసుల్లో రక్షణ లభిస్తుందనే చెప్పుకోవచ్చు. ఇప్పటికే దేశంలో లెక్కలేనన్ని కేసులు ఎంపి, ఎమ్మెల్యేలపై నమోదైన సంగతి తెలిసిందే. కొందరు ఇప్పటికే జైళ్లలో కొనసా గుతుంటే మరికొందరు ముందస్తు బెయిల్‌తో కొనసాగుతున్నారు. ఇకపై భవిష్యత్తులో ఏప్రజాప్రతినిధికైనా ఇక లంచంతీసుకోవాలంటేనే వణుకుపుట్టించేదిగా వెలువరించిన ఈ తీర్పు రానున్నకాలంలో అయినా ప్రజాస్వామ్య వ్యవస్థలో అవినీతిని ప్రక్షాళనచేస్తుందని నిస్సంకోచంగా భావించవచ్చు.

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.



ఎడ్వర్డ్

ఎక్కువగా చదవడం కాదు. ఉపయోగకరమైన పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి శ్రేష్ఠతను సాధించగలడు.



వర్డ్స్‌వర్త్

## ప్రజావాక్కు

### చారిత్రక కట్టడాలను గుర్తించాలి

తెలంగాణలోని ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తించింది. దీంతో ఈ దేవాలయానికి అంతర్జాతీయ గుర్తింపు లభించి, సందర్శకులు పెరిగారు. ఇటువంటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న కట్టడాలు ఆంధ్రప్రదేశ్‌లో 129 ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోని గుడిమల్లం దేవాలయానికి దాదాపు రెండువేల సంవత్సరాల చరిత్ర ఉందని చరిత్రకారులు చెప్తున్నారు. దీంతోపాటు గండికోట, లేపాక్షి, నాగార్జున కొండ తదితర కట్టడాలు, దేవాలయాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఇంకా ఉత్తరాంధ్రలో బొర్రాగుహలతోపాటు, పలుచారిత్రక కట్టడాలున్నాయి. వీటిలోకొన్నిశిథిలావస్థలోఉన్నాయి. అమరావతిలో వీటి గురించి తెలియాలంటే వీటినిరక్షించుకోవాలి. యునెస్కో వీటలోకొన్నింటినైనా ప్రపంచవారసత్వ సంపదగాగుర్తించాలి.

-యం.రాం.ప్రదీప్, తిరువూరు

### దీక్ష వినియోగంలో ఎపి టాప్

విద్యాసంబంధిత అంశాల పోర్టల్‌దీక్ష వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో నిలిచింది. రాష్ట్రం నుంచి 67 లక్షల మందిఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ పోర్టల్ వినియోగించారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్, కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ సంయుక్తంగా రూపొందించిన డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ నాలెడ్జ్ షేరింగ్ దీక్ష యాప్ రూపొందించింది. ఇందులో అన్నితరగతులు, అన్నిపాఠ్యాంశాలకు సంబంధించి ఇ-కంటెంట్ అందుబాటులో ఉంచారు. వీడియో, ఆడియో, పిడిఎఫ్ రూపంలో పాఠాలు అందుబాటులో ఉన్నాయి. అలాగే దీక్ష ఫ్లాట్‌ఫామ్ ద్వారా ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ శిక్షణ అందిస్తున్నారు. లక్షలాది ఉపాధ్యాయులు దీక్షపోర్టల్ ద్వారా తమబోధనను మెరుగుపరుచుకున్నారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సమయం ఇవ్వండి

డిఎస్సీ పరీక్షల సిలబస్ ఎక్కువ, పోస్టులు తక్కువ, పోటీ ఎక్కువ, సమయం తక్కువ. దీని కారణంగా అభ్యర్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వమూ టెట్, డిఎస్సీ వెంట వెంటనే సమయం ఇవ్వకుండా నిర్వహించలేదు. అభ్యర్థులకు న్యాయం చేసేలా సమయం పెంచండి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### ఒంటిపూట బడులు నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఈ యేడాది వేసవిలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణశాఖ తెలిపింది. అంతేగాక అనేక ప్రాంతాల్లో వడగాలులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అంచనా వేసి, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా ముందుగానే స్కూళ్లకు ఒంటిపూట బడులు ప్రకటించాలి. అంతేగాక స్కూళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాడు, నేడు విడత నిర్మాణపు పనులు చేపడుతున్నది. తరగతి గదుల్లో మరమ్మత్తులు చేస్తుండటం వల్ల విద్యార్థులు ఆరుబయట కూర్చోవడం జరుగుతున్నది. కొన్ని పాఠశాలల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల ఎండ తీవ్రతకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహించేలా చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఏం చేసినా ప్రజలే

కాంగ్రెస్ ముక్త్ భారతే తన లక్ష్యమని నరేంద్రమోడీ 2014 నుంచి అంటూనే ఉన్నారు. అయితే ఆయన లక్ష్యం ఇంతవరకు నెరవేరలేదు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అవలేదు. అయితే ఏ పార్టీ అయినా ముక్త్‌భారత్ చేసేవారు. ఓడించేవారు తుడిచి పెట్టేసేవారు నరేంద్రమోడీనో, రాహుల్‌గాంధీనో లేక మరో నాయకుడోకాదు ప్రజలు. ప్రజలే ఈ పనులు చేయగలరు. రాజకీయ పార్టీల భవిష్యత్తు మొత్తం ప్రజల చేతుల్లోనే ఉంటుంది. ప్రజాస్వామ్యదేశంలో ప్రజలే కర్త, కర్మ, క్రియ.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### బాండ్ల వివరాలు బయటపెట్టాలి

ఎన్నికల బాండ్ల వివరాలు బయటపెట్టాలి అని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సంతోషకరం అయితే అసలు బాండ్ల వివరాలు బయటపెడతారా అనేది అసలు ప్రశ్న. ఇటీవల రిజర్వుబ్యాంకు స్వయానా సమాచార కమిషనర్ ఇచ్చిన తీర్పుని బుట్టదాఖలు చేసి సమాచారం తొక్కిపెడుతున్న తరుణంలో ఈ బాండ్ల వ్యవహారం బయటకు వస్తే సంతోషంతోపాటు రాజకీయ పార్టీల్లో పారదర్శకత కొంతవరకు అయిన వచ్చే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఎరువుల కొరత ఎవరి పాపం!

సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికి డిమాండ్‌కు తగ్గ సప్లయ్ లేక ప్రైవేట్ డీలర్లను రైతులు ఆశ్రయించి ఎక్కువ డబ్బులుపెట్టి రసాయన ఎరువులను కొంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్నటువంటి ప్రైవేట్ డీలర్లు సైతం జింక్ బస్తా లేదా ఘుంట గోలీలు కొంటేనే యూరియా ఇస్తామని పెట్టడం, లేనిచో ఎక్కువ ధరకు యూరియాను మార్కెట్లో అమ్ముకోవడం చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో యూరియాకు లైన్లు కట్టి నిలుచునేటువంటి పరిస్థితి దాపురించింది. కేంద్రం పెట్టినటువంటి ఆదేశాలతో రాష్ట్ర వ్యవసాయశాఖ రసాయన ఎరువులలో చర్యలు చేపట్టాలని నిర్ణయించి, పచ్చరొట్ట, కంపోస్ట్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని భావించింది. ఇప్పుడు ఏర్పడినటువంటి ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి, సకాలంలో రైతులకు ఎరువులు అందించి, రైతులకు అన్యాయం జరగకుండా అధిక దిగుబడి వచ్చేలా ఎరువుల కొరతను అధిగమించాలని ఆశిద్దాం.



మోటె చిరంజీవి

రాష్ట్రంలో ఎరువుల కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించినటువంటి రైతుల కష్టాలు స్వరాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ మొదలయ్యాయని చెప్పకనే చెప్పవచ్చు. యూరియా కోసం రైతులు బారులు తీరుతున్న పరిస్థితి రాష్ట్రంలో రానేవచ్చింది. సరిపడినంత యూరియా లేదని ఒక్కొక్కరికి కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు అధికారులు. రైతులు చేసేది ఏమీ లేక ప్రైవేట్ డీలర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపురించింది. రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ఎరువుల్లో కేంద్రం భారీగా కోత పెట్టింది. ఎంత తక్కువ ఎరువులు వాడితే అంత ప్రోత్సాహకాలు ఇస్తామంటూ స్పష్టంచేసింది. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని భారీగా తగ్గించింది. నత్రజని, భాస్వరం, పొటాషియం, సల్ఫర్‌లకు కిలో గ్రాముకు ఇప్పుడు ఇస్తున్న సబ్సిడీకి భారీగా కోతలు పెట్టింది. 2023-24లో సబ్సిడీని తగ్గించడంతోపాటు 2023 జనవరి నుంచి ఏప్రిల్ కాలానికి సబ్సిడీని సైతం సవరించింది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా ఎరువుల తయారీకి ఉపయోగించే ముడిపదార్థాలు, ఇంధన ధరలు గణనీయంగా తగ్గడమే సబ్సిడీ కోతకు కారణమని పేర్కొంది. గత యేడాది యూరియా ధర టన్నుకు 627 డాలర్లు ఉంటే ప్రస్తుతం 339 డాలర్లుగా ఉంది. అదే విధంగా డిఎపి గత యేడాది 925 డాలర్లు కాగా, ఈ సంవత్సరం 450 డాలర్లకు తగ్గింది. నిరుడు కంటే ఈ యేడు 42 శాతం మేర తగ్గిందని చెప్పవచ్చు. డిఎపి ధర నిరుడు టన్నుకు 1030 డాలర్లకు పెరిగింది. ఫాస్పరిక్ యాసిడ్, అమోనియా ధరలు యేడాది వ్యవధిలో 35 శాతం తగ్గాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ యేడాది ఎరువులపై ఇచ్చే సబ్సిడీ నిధుల్లో కేంద్రం 22.25శాతం కోత విధించింది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రాలకు ఎరువుల కోటాను కుదించిన కేంద్రం రసాయనాల వాడకం తగ్గించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. ఎంత తగ్గిస్తే అంత ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తామని తెలిపింది. అందుకే అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రైతులను మోసం చేస్తుందని చెప్పొచ్చు. గత యాసంగి పంట సీజన్‌కు నత్రజని, భాస్వరం, పొటాష్, సల్ఫర్ వంటి ఎరువులకు అక్టోబరు 1, 2022 నుండి మార్చి 31, 2023 వరకు సబ్సిడీ కింద రూ. 51,875 కోట్లను కేటాయిస్తే ఈసారి రూ. 22,303 కోట్లు కేటాయించింది. అనగా 57 శాతం కోత విధించింది. ఒకవైపు అంతర్జాతీయంగా ఎరువుల ధరలు తగ్గుతున్నప్పటికీ ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతున్నది. రైతుల్లో 95 శాతం చిన్న, సన్నకారు రైతులే ఉంటారు. వీరిపై ఎరువుల భారం పడకుండా చూసేందుకు ప్రభుత్వాలు ఎరువులను సబ్సిడీపై అందించాలి. కానీ కొన్ని సంవత్సరాలు పాలించినటువంటి కాంగ్రెస్ ఇప్పుడు పాలిస్తున్నటువంటి బిజెపి రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు. సబ్సిడీలను ఎత్తివేయడం జరిగింది. కొన్ని యేళ్లుగా దేశంలో సాగుభూమి విస్తీర్ణం పెరగడంతో వాణిజ్య పంటల సాగు కూడా పెరగడంతో రసాయన ఎరువుల వాడకం కూడా పెరిగింది. సేంద్రీయ సాగును ప్రోత్సహించే పిఎం ప్రణామ్ పథకాన్ని తీసుకువచ్చి ఇందులో యాసంగి సీజన్‌కు 57 శాతం కోత విధించడం మూలాన రైతులు ఇబ్బందిపడుతున్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఎరువులపై మొత్తంగా సబ్సిడీ రూ. 2.54 లక్షల కోట్లు ఉండగా, ఆర్థిక సంవత్సరం రూ.



1.75 లక్షల కోట్లకు తగ్గించినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కూడా సబ్సిడీని భారీగా తగ్గించింది. పి.ఎం ప్రణామ్ పథకం అమలు ద్వారా క్రమంగా ఎరువుల పంపిణీకి కోత పెట్టేందుకు ప్రోత్సాహిస్తుందనే ఆరోపణలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పరోక్షంగా సంకేతాలు ఇచ్చి ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సబ్సిడీ మొత్తాన్ని ఇతర అవసరాల కోసం కేటాయిస్తామని ఆశచూపింది. ఎక్కువ రాష్ట్రాలతో పోల్చినప్పుడు తెలంగాణలో భూగర్భ జలాలు పెరగడంతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు కెసిఆర్ ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ చర్యలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తి బాగా పెరిగింది. గత ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, వ్యవసాయానికి 24గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్, రైతు వేదికలు, రైతుబంధు సమితిలను ఏర్పాటు చేసి 75 సంవత్సరాల భారతదేశ చరిత్రలో 65 లక్షల మంది రైతులకు 65వేల కోట్ల రూపాయల భారీ మొత్తాన్ని పంట పెట్టుబడి సాయంగా అందించిన ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం. కాబట్టి రైతులకు కావలసినటువంటి ఎరువులను, విత్తనాలను సకాలంలో అందించి రైతులకు అన్ని విధాలుగా తోడుగా నిలిచింది. అందుకే పంట విస్తీర్ణం ఎప్పుడూ లేని విధంగా గణనీయంగా పెరిగింది. అలాగే రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రభుత్వం ముందస్తుగా మేలుకోలేదు. ముందుగానే ఎరువుల గురించి ఆలోచిస్తే రైతులకు ఈ ఇబ్బంది వచ్చేదికాదు. ఏదిఏమైనప్పటికీ కూడా లైన్లో నిలవడం గాని, చెప్పులు పెట్టి ఎరువుల కోసం ఎదురుచూడడం గత ప్రభుత్వ హయాంలో చూడలేదు. కానీ ఇప్పుడు రైతులు ఇబ్బందిపడుతున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వ హాయంలో బారులు తీరడం జరుగుతుంది. అందుకే అనుకూలంగా ఎరువుల వినియోగం కూడా పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పిఎం ప్రణామ్ పథకాన్ని అమలు చేస్తున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ఎరువుల ధరలు పెరుగుతున్నప్పటికీ ఆ భారాన్ని రైతులపై మోపట్లేదని, ఎరువుల ధరలు ఎంత మాత్రం పెంచట్లేదని అంటుంది కేంద్ర ప్రభుత్వం. గత యేడాదిలో ఎరువుల సబ్సిడీ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1.05 లక్షల కోట్లు కేటాయించగా రూ. 2.25 లక్షల కోట్లు సబ్సిడీ ఇవ్వాల్సి వచ్చింది. ఈ ఆర్థిక భారాన్ని తగ్గించుకునే ప్రయత్నంలో భాగంగానే పిఎం ప్రణామ్‌ను తెరపైకి తీసుకొచ్చిందని వాదనలు వినిపిస్తున్నాయి. ఫలితంగా ఎరువుల ధరలు తగ్గడంతో రైతులకు చేరాల్సిన ఆర్థిక ప్రయోజనం కేంద్ర ఖజానాకు మల్లుతున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారతీయ రైతులకు ఎరువుల ఉత్పత్తులు ప్రభావితం చేస్తున్న సమయంలో ఈ కోతలు వచ్చాయి. సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ డిమాండ్‌కు తగ్గ సప్లయ్ లేక ప్రైవేట్ డీలర్లను రైతులు ఆశ్రయించి ఎక్కువ డబ్బులుపెట్టి రసాయన ఎరువులను కొంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్నటువంటి ప్రైవేట్ డీలర్లు సైతం జింక్ బస్తా లేదా ఘుంట గోలీలు కొంటేనే యూరియా ఇస్తామని పెట్టడం, లేనిచో ఎక్కువ ధరకు యూరియాను మార్కెట్లో అమ్ముకోవడం చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో యూరియాకు లైన్లు కట్టి నిలుచునేటువంటి పరిస్థితి దాపురించింది. కేంద్రం పెట్టినటువంటి ఆదేశాలతో రాష్ట్ర వ్యవసాయశాఖ రసాయన ఎరువులలో చర్యలు చేపట్టాలని నిర్ణయించి, పచ్చరొట్ట, కంపోస్ట్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని భావించింది. ఇప్పుడు ఏర్పడినటువంటి ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి, సకాలంలో రైతులకు ఎరువులు అందించి, రైతులకు అన్యాయం జరగకుండా అధిక దిగుబడి వచ్చేలా ఎరువుల కొరతను అధిగమించాలని ఆశిద్దాం. ●

# వినికిడి పట్ల అవగాహన అవసరం


**రామ కిష్టయ్య సంగన భట్ల**

మాట్లాడడానికి, వినికిడికి అవినాభావ సంబంధముంది. చెవులు వినిపిస్తేనే మాటలు వస్తాయి. మనకు వినిపించే శబ్దాలు మెదడులోకి వెళ్లి నిక్షిప్తం అవుతాయి. ఆయా మాటలను వినటం, వాటిని అనుకరించడం ద్వారానే మాటలు నేర్చుకుంటామనే సంగతి చాలా మందికి తెలియదు. పుట్టిన వెంటనే ఏడుపుతోపాటు చుట్టుపక్కల శబ్దాలనూ వినటం జరుగుతుంది. తద్వారా పరిసరాలను, ప్రపంచాన్ని అర్థం చేసుకోవటం మొదలెడతాం. మాటలు రావడానికి వినికిడి అత్యంత కీలకం. అన్నింటికీ వినికిడే మూలం. వినికిడి లేకపోతే జీవితమే నిశ్శబ్ధంగా మారిపోతుంది. దీన్ని సకాలంలో గుర్తించలేకపోవడం మూలంగానే ఎంతోమందిచెవిటి, మూగ పిల్లలుగా మిగిలిపోతుండటం విషాదం. పిల్లలు తల్లి కడుపులో ఉండగానే 16 వారాల గర్భం సమయంలోనే శబ్దాలను వినగలుగుతారు. పుట్టిన వెంటనే తల్లి గొంతును గుర్తించగలుగుతారు కూడా. అయితే కొందరుపిల్లలకు పుట్టుకతోనే వినికిడి లోపం ఉంటుంది. కొందరికి మాటలు వచ్చిన తర్వాత రకరకాల సమస్యలతో వినికిడి దెబ్బతినొచ్చు. దురదృష్టవశాత్తు మనదేశంలో ప్రతివెయ్యి శిశువుల్లో 5-6మంది వినికిడి లోపంతో పుడుతున్నారని వీరిలో తీవ్ర వినికిడి లోపం గలవారు 1-2 మంది ఉంటున్నారని అంచనా. గర్భిణులు వేసుకొనే కొన్నిరకాల యాంటీబయాటిక్ మందులతోనూ పిల్లల్లో వినికిడి లోపం తలెత్తొచ్చు. పుట్టిన వెంటనే ఏడ్వకపోవటం వల్ల మెదడుకు తగినంత ఆక్సిజన్ అందక మాటలు, వినికిడికి సంబంధించిన భాగాలు దెబ్బతినవచ్చు. వినికిడి లోపానికి దారితీయొచ్చు. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 46.6 కోట్ల మంది పిల్లలు, పెద్దలు 110కోట్ల మంది యువత వినికిడి లోపంతో బాధపడుతున్నారు. దీంతో ఎంతో మంది శారీరకంగా, మానసికంగా సామాజికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. వినికిడి లోపాన్ని సరిదిద్దడానికి ఇప్పుడు మంచి చికిత్సలు, సాధనాలు అందుబాటులో ఉంటున్నాయి. సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే చాలావరకు ఇబ్బందుల పాలుకాకుండా చూసుకోవచ్చు. అందువల్ల వినికిడి లోపం గురించి తెలుసుకొని ఉండటం, అవగాహన కలిగుండడం ప్రతి ఒక్కరిబాధ్యత. పుట్టిన వెంటనే శ్రవణ పరీక్ష చేయడం ద్వారా సమస్యను ముందే గుర్తించే వీలుంది. అవసరమైన చికిత్స చేయడానికి వీలుంటుంది. ప్రతి శిశువుకూ పుట్టిన వెంటనే వినికిడి పరీక్ష చేయించాలి. ప్రతి బిడ్డకూ పుట్టగానే ఆటోఎకోస్టిక్ ఎమిషన్ పరీక్ష చేసి, వినికిడి సామర్థ్యాన్ని గుర్తించడం తప్పనిసరి. సమస్య 30డెసిబెల్స్ కన్నా ఎక్కువ ఉంటే వినికిడి లోపం ముప్పు ఉందనే అర్థం. ఇలాంటి వారికి బ్రెయిన్‌స్టెమ్ ఎవకోడ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ పరీక్ష ద్వారా వినికిడి లోపం ఎంతఉందని తెలుసుకోవాల్సి ఉంటుంది. తీవ్రతను బట్టి చికిత్సతీరు తెన్నులను నిర్ధారిస్తారు. వినికిడి లోపాన్ని ముందే గుర్తించి వినికిడి సాధనాలను, కాక్లియర్ ఇంప్లాంట్లను అమర్చగలిగితే వీరిని అందరి పిల్లలా ఎదిగేలా చేయొచ్చు. చక్కటి జీవితాన్ని అందించవచ్చు. వినికిడి లోపం ఒక మాదిరిగా ఉన్న పిల్లలకు వినికిడి సాధనాలు బాగా ఉపయోగపడతాయి. ఇవి శబ్దాలు పెద్దగా వినిపించేలా చేస్తాయి. అనంతరం పిల్లలకుస్పీచ్ థెరపీ చేయడం ద్వారా మాటలు బాగా వచ్చేలా చేయొచ్చు సమస్యనుఎంత త్వరగాగుర్తించి చికిత్సచేస్తే అంత త్వరగామాటలు వస్తాయి. తీవ్రం, మరీ తీవ్ర సమస్య గలవారికి కాక్లియర్ ఇంప్లాంట్‌ను అమర్చాల్సి ఉంటుంది. వీరికి ఆడిటర్ వెర్బల్ థెరపీ కూడా అవసరం. శబ్దాలు వినిపించడం, అవి మెదడులో నిక్షిప్తమయ్యేలా చూడడం, తిరిగి మాట్లాడేలా చేయడం దీనిలోని ముఖ్యాంశం. దీన్ని కూడా వీలైనంత త్వరగానే చేయాలి. ఆలస్యమైనకొద్దీ మాటల స్పష్టత దెబ్బతినే ప్రమాదముంది. వయసు తోపాటు వచ్చే మార్పుల్లో ఎలాంటి తేడా కనిపించినా వినికిడి లోపాన్ని అనుమానించాల్సి ఉంటుంది. మళ్లీ మళ్లీ చెప్పమని అడుగుతుండడం, టీవీసౌండ్ పెంచుతుండటం, చదువులో వెనుకబడిపోతుండడం, ప్రవర్తన సమస్యలు కనిపిస్తుండటం, చెవిలో చీము కారుతుండటం, చెవి నొప్పితో జ్వరం వంటివి ఉన్నా వినికిడి లోపాన్ని అనుమానించాలి. భారత ప్రభుత్వం 2000 ఫిబ్రవరి 14న శబ్దకాలుష్యం చట్టం తీసుకువచ్చింది. నిశ్శబ్దప్రాంతాల్లో వైద్యశాలలు, విద్యాసంస్థలు, న్యాయస్థానాల వద్ద వాటికి వంద మీటర్ల దూరం వరకూ నిశ్శబ్ద జోన్లుగా ప్రభుత్వం తీర్మానించింది. ●

# గాజాలో నరమేధాన్ని నిలువరించాలి

**జె.జె.సి.పి బాబూరావు**

గత ఐదు నెలలుగా ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజానీకంపై నరమేధాన్ని నిరాటంకంగా కొనసాగిస్తూనే ఉంది. గాజాలో భీకరపోరు సాగిస్తూ భారీగా పౌర మరణాలకు ఇజ్రాయిల్ కారణమవుతూనే ఉంది. యుద్ధ నేరాలకు పాల్పడుతోంది. యావత్ ప్రపంచం ఆక్షేపిస్తున్నా కూడా ఏకపక్షంగా ముందుకెళుతోంది. హమాస్ అంతమే లక్ష్యమని మారణహోమాన్ని సమర్థించుకుంటోంది. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద బాంబుదాడులతో నేడు గాజా ఒక 'మృత్యుకూపం'గా మారిపోయింది. లక్షలాది మంది ప్రజానీకం అనేక సమస్యలతో విలవిల్లాడుతుండడం హృదయవిదారకం. శాంతిభద్రత పరిస్థితులు రోజురోజుకు మరింతగా క్షీణిస్తుండడంతో నేడు గాజా అంతటా అమానవీయ విషమ పరిస్థితులు నెలకొని ఉండడం కడు విషాదకరం. గాజాలో 2023, అక్టోబరు7 నుండి నేటి వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 30వేల మందికిపైగా పాలస్తీనియన్ ప్రజలు చనిపోగా 70వేల మందికిపైగా ప్రజలు గాయపడడం ఇజ్రాయిల్ నరహంతక యుద్ధోన్మాదానికి నిదర్శనంగా నిలుస్తుంది. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు, బాలలు ఉండడం గమనార్హం. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద క్రూరత్వాలకు గాజా ప్రజలు బలికావడం కడు విషాదకరం. గాజాలో చాలా మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అనేకం మంది ప్రజలు తప్పిపోయారు. గాజా స్ట్రిప్ అంతటా తీవ్రమైన పోషకాహార లోప సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి. గాజా భూభాగం చాలావరకు నాశనం చేయబడింది. ఇప్పుడు అంతిమంగా గాజా డెత్‌జోన్‌గాను మారింది అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఆవేదనను వ్యక్తం చేయడం గమనార్హం. అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ మరింతగా పేట్రేగిపోయి గాజాను 'డెత్‌జోన్'గా మార్చడం అత్యంత హేయమైన చర్యగా పేర్కొనవచ్చు. ఈ రకంగా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో రగిలిపోతూ గాజాను 'డెత్‌జోన్'గాను మార్చడం ఏమాత్రం సహేతుకం కాదు. ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధం మూలంగా నేడు గాజాలో పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉన్నాయి. అక్కడ సాగుతున్న విధ్వంసకాండ వల్ల మరణాలు ప్రపంచాన్ని నివ్వెరపరుస్తున్నాయి. ఈ యుద్ధం సరిహద్దులు దాటి కూడా విస్తరిస్తోంది. అంతిమంగా గాజాలో సాగుతున్న నరమేధం చిన్నాభిన్నమైన ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్తుంది అని ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటానియో గుటెరస్ మ్యునిక్ భద్రతా సమావేశంలో ప్రస్తావించడం గాజా కడు దుర్భర పరిస్థితులకు అద్దం పడుతుంది అని చెప్పవచ్చు. ఇజ్రాయిల్ యుద్ధం నుండి వెనక్కు తగ్గకపో



వడంతో మిలియన్ల మంది శరణార్థులు తీవ్ర విపత్తుకర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావడం కడువిచారకరం. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలి అని కోరుతూ ఇటీవల అరబ్ దేశాల మద్దతుతో అల్జీరియా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మండలిలోని మెజార్టీ దేశాలు బలపరచగా అమెరికా తన వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకోవడం అంతర్జాతీయ సమాజాన్ని తీవ్ర నిరాశకు గురి చేసింది అని చెప్పవచ్చు. ఈ రకంగా అమెరికా వైఖరి అంతిమంగా అంతర్జాతీయ వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బకొట్టింది అని చెప్పవచ్చు. ఒక రకంగా ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధంలో అమెరికా కూడా ఒక పాత్రధారి అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అమెరికా వీటో చర్యను ఫ్రాన్స్, నార్వే, రష్యా, ఖతార్, సౌదీ అరేబియా, ఈజిప్టు, సిరియా, జోర్డాన్, తదితర దేశాలు తీవ్రంగా విమర్శించడానికి స్పష్టంగా గమనించవచ్చు. యుద్ధోన్మాదాన్ని నరనరాన జీర్ణించుకున్న బైడెన్ ప్రభుత్వం. భద్రతా మండలిలో ఈ తీర్మానాన్ని అడ్డుకోవడం ద్వారా తన యుద్ధోన్మాద రక్కసిని బహిర్గతపరచుకుంది అని చెప్పవచ్చు. గాజాపై ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధం ప్రకటించినప్పటి నుండి కాల్పుల విరమణ తీర్మానాన్ని అమెరికా ఇలా అడ్డుకోవడం ఇది మూడవసారి కావడం గమనార్హం. ఐక్యరాజ్యసమితి 1945లో స్థాపించబడినప్పటి నుండి భద్రతామండలి నుండి ఇజ్రాయిల్‌ను రక్షించడానికి యునైటెడ్ స్టేట్స్ 40కంటే ఎక్కువసార్లు వీటోను ఉపయోగించడాన్ని సైతం సునిశితంగా గమనించవచ్చు. కాల్పుల విరమణని పాటించి నరమేధాన్ని ఆపాలి అని అంతర్జాతీయంగాను ఒత్తిడి వస్తున్ననూ కూడా వాటన్నింటిని తోసిపుచ్చుతూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు దుందుడుకుగా వ్యవహరించడం ఏమాత్రం సరైనది కాదు. ఆవిధంగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు ఒకపక్క యుద్ధాన్ని కొనసాగిస్తూనే మరోపక్క యుద్ధానంతర ప్రణాళిక ప్రతిపాదించి వెస్ట్‌బ్యాంక్, గాజా, జోర్డాన్ పశ్చిమ భాగం తమ ఆధీనంలోకి వస్తాయి అని, గాజా-ఈజిప్టు సరిహద్దులోనూ ఇజ్రాయెల్ ఉనికిఉంటుంది అని, ఐరాస నేతృత్వంలోని పాలస్తీనా శరణార్థి ఏజెన్సీని కూడా మూసివేయాలి అని ప్రతిపాదించడం తద్వారా పాలస్తీనాను ప్రత్యక్ష దేశంగా గుర్తించేందుకు నిరాకరిస్తున్నాడు అని చాలా స్పష్టంగా వెల్లడి అవుతుంది అని చెప్పవచ్చు. పాలస్తీనా రాజ్యం ఏర్పాటును అడ్డుకునేందుకే నెతన్యాహు ప్లాన్‌చేసినట్లు పాలస్తీనాఆథారిటీ సైతంపేర్కొనడాన్ని స్పష్టంగా గమనించవచ్చు. గాజాలో మానవ హననానికి స్వస్తిపలకాలి అని అంతర్జాతీయ న్యాయస్థానం ఇజ్రాయిల్‌ను ఆదేశించిననూ ఆ దేశాన్ని పెడచెవిన పెట్టడం ఏమాత్రం సరైనదికాదు. పాలస్తీనా ప్రజలపై అన్యాయంగా నరమేధానికి పాల్పడుతూ దురాక్రమిస్తున్న ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని నిలువరించే లక్ష్యంగా ఇజ్రాయిల్‌కు మద్దతిచ్చే పశ్చిమ దేశాలపై ఒత్తిడిని పెంచేవిధంగా అంతర్జాతీయస్థాయిలో నిరసనలు చేపట్టడం యుద్ధ విరమణకు ఒక గొప్ప ముందడుగుగా చెప్పవచ్చు. ఏదిఏమైననూ అంతిమంగా గాజాలో నరమేధాన్ని నిలువరించేంత వరకు అంతర్జాతీయంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు నిరవధికంగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. ●

# అంతటా 'మోడీకా పరివార్' ప్రచారం

## తామంతా ప్రధాని కుటుంబమే అన్న కేంద్రమంత్రులు

**న్యూఢిల్లీ, మార్చి 4:** ప్రధాని మోడీని ఉద్దేశించి ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి నేతలంతా ఏకమయ్యారు. సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు అండగా నిలిచారు. బిజెపి నేతల ఎక్స్ (ట్విటర్) ఖాతాల్లో ఇప్పుడు 'మోడీ కా పరివార్' అనే పదం ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఆర్జేడి అధినేత, బీహార్ మాజీ సిఎం లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణమయ్యాయి. ఇంతకీ ఏం జరిగిదంటే..? బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్ చేపట్టిన 'జన విశ్వాస యాత్ర'లో ఆయన తండ్రి లాలూ మాట్లాడుతూ ప్రధాని మోడీపై అనుచిత




వ్యాఖ్యలు చేశారు. 'ప్రధానికి కుటుంబం లేదు. అందుకే వారసత్వ, కుటుంబ రాజకీయాలపై విమర్శలు చేస్తున్నారు' అని అన్నారు. దీనికి బిజెపి నేతలు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ వంటి అగ్రనేతలతో సహా పలువురు తమ ఖాతాల్లో 'మోడీ కా పరివార్' అనే పదాన్ని జోడించారు. తామంతా మోడీ కుటుంబమే అంటూ ఆయనకు అండగా నిలిచారు.

2019 ఎన్నికల ముందు కూడా ఈ తరహాలో బిజెపి నేతలు స్పందించారు. అప్పట్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ.. 'కాపలాదారు ఓ దొంగ' అంటూ ప్రధాని మోడీని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దానికి కౌంటర్‌గా కమలం పార్టీ నేతలంతా 'మై భీ చౌకీదార్' (మేం కూడా కాపలాదారులం) అంటూ తమ సోషల్ మీడియా బయోల్లో మార్పులు చేశారు.

ఇదిలా ఉంటే.. లాలూ ప్రసాద్‌యాదవ్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోడీ స్పందించిన సంగతి విదితమే. '140 కోట్ల మంది భారతీయులు నా కుటుంబే. కోట్లాది మంది తల్లులు, కుమార్తెలు, సోదరీమణులు.. వీరంతా నా కుటుంబసభ్యులే. దేశంలోని ప్రతీ పేదవ్యక్తి నా కుటుంబమే. ఎవరూ లేనివారికి మోడీ ఉన్నారు. మోడీకి వారంతా ఉన్నారు. 'మేరా భారత్ – మేరా పరివార్' అనే భావనతోనే నేను జీవిస్తున్నా' అంటూ దీటుగా బదులిచ్చారు.

## కోర్టులో లొంగిపోయిన సీనియర్ నటి జయప్రద



**లక్నో, మార్చి 4:** సీనియర్ నటి బిజెపి మాజీ ఎంపి జయప్రద ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ కోర్టులో లొంగిపోయారు. గత ఎన్నికల సమయంలో ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించారంటూ జయప్రదపై రెండు కేసులు నమోదయ్యాయి. అయితే ఈ కేసుల విచారణకు ఆమె హాజరు కాలేదు. పలుమార్లు ఆమెకు కోర్టు నోటీసులు, నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినప్పటికీ ఆమె స్పందించలేదు. దీంతో ఫిబ్రవరి 27న ఆమెకు సిఆర్పీసి 82 కింద మరో నాన్ బెయిలబుల్ వారెంట్‌ను రాంపూర్‌లోని ఎంపి, ఎమ్మెల్యే కోర్టు జారీ చేసింది. ఆమె ఎక్కడున్నా వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. జయప్రద పరారీలో ఉన్నట్లు కోర్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో జయప్రద కోర్టులో లొంగిపోయారు.

## ఢిల్లీలో మహిళలకు ప్రతినెలా రూ.వెయ్యి

### బడ్జెట్‌లో ప్రకటన

**న్యూఢిల్లీ, మార్చి 4:** ఢిల్లీ ఆర్థిక మంత్రి ఆతిశీ సోమవారం 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' పథకాన్ని ప్రకటించారు. దీనికింద 18 యేళ్లు నిండిన మహిళలకు ప్రతినెలా రూ.వెయ్యి అందించనున్నట్లు తెలిపారు. దీని కోసం ప్రత్యేకంగా రూ.2వేల కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. 2024–25కుగానూ బడ్జెట్ ప్రవేశపెడుతూ ఈ ప్రకటన చేశారు. మొత్తం రూ.76వేల కోట్ల వార్షిక పద్దును అసెంబ్లీ ముందుంచారు. తమ ప్రభుత్వం రామ రాజ్యం ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొందిం దన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో 'బిజినెస్ బ్లాస్టర్స్' అనే పథకాన్ని విశ్వవిద్యాలయాలు, ఐటిఐలకూ విస్తరిస్తున్నట్లు ఆతిశీ ప్రకటించారు. ఇప్పటివరకు దీన్ని స్కూళ్లలో మాత్రమే అమలు




చేస్తున్నారు. జి20 సన్నాహాల్లో భాగంగా గత యేడాది ప్రభుత్వం మొత్తం తొమ్మిది పథకాలను ప్రవేశపెడుతూ రూ.78,800 కోట్ల బడ్జెట్‌ను ప్రకటించింది. అంతకుముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఈ మొత్తం వరుసగా రూ.75,800 కోట్లు, రూ.69వేల కోట్లుగా ఉంది. గత యేడాది ఆర్థిక శాఖ బాధ్యతలు చేపట్టిన ఆతిశీ తొలిసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె విద్యాశాఖ మాజీ మంత్రి మనీశ్ సిసోడియా, ఆరోగ్య శాఖ మాజీ మంత్రి సత్యేందర్‌జైన్‌ను గుర్తు చేసుకున్నారు. విద్య, ఆరోగ్య రంగాలకు ఒక రూపునివ్వడంలో వారు విశేషంగా కృషి చేసినట్లు తెలిపారు. విద్యారంగానికి తాజా బడ్జెట్‌లో రూ.16,396 కోట్లు కేటాయించారు. ఆరోగ్యశాఖకు రూ.8,685 కోట్లు ప్రకటించారు. సాంఘిక సంక్షేమం, మహిళ–శిశు అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ, ఒబిసి విభాగాలకు రూ.6,216 కోట్లు, ఢిల్లీ జల బోర్డుకు రూ.7,195 కోట్లు కేటాయించారు. ఢిల్లీలో ఓటు ఉండి ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందని మహిళలకు మాత్రమే 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' వర్తిస్తుందని ఆతిశీ స్పష్టం చేశారు. అలాగే ఆదాయ పన్ను చెల్లింపుదారులూ ఈ కొత్త పథకం ద్వారా లబ్ధి పొందలేరని తెలిపారు. ఈ యేడాది జనవరిలో వెలువడిన తుది ఓటర్ల జాబితా ప్రకారం ఢిల్లీలో 67,30,371 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

## హైకోర్టు స్థలంలో ఆప్ కేంద్ర కార్యాలయం

### జూన్ నాటికి ఖాళీచేయాల్సిందేనన్న సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 4:** ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలోని కేంద్ర కార్యాలయాన్ని వెంటనే తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. పార్టీ కేంద్రకార్యాలయం ఉన్న స్థలం హైకోర్టుకు కేటాయించిందని, జూన్15వ తేదీలోపు ఖాళీచేయాలని సూచించింది. ఒకవిధంగా చెప్పాలంటే ఆప్ హైకోర్టు స్థలాన్ని కబ్జాచేసినట్లుగానే భావించాల్సి ఉంటుందని, లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా జూన్‌వరకూ గడువు ఇస్తున్నట్లు వెల్లడించింది. ప్రత్యామ్నాయ స్థలం కోసం ఆమ్ ఆద్మీపార్టీ కేంద్ర భూమి అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరింది. నాలుగువారాల్లోపు ఎల్అండ్ డిఒ కార్యాలయం కూడా ఆప్ దరఖాస్తునుపరిశీలించి తన నిర్ణయాన్ని తెలియజేయాలని కూడా చెప్పుతామని జస్టిస్ వైవిచంద్రచూడ్, జెబిపార్దీవాలా, మనోజ్‌మిశ్రాలతోకూడిన బెంచ్ స్పష్టంచేసింది. ఆభూమిలో ఇప్పటికీ కొనసాగేందుకుఆమ్ ఆద్మీపార్టీకి ఎలాంటి హక్కులు లేవని స్పష్టం చేసింది. ఫిబ్రవరిలో కోర్టు ఆప్ తమ భూమిని కబ్జాచేసినట్లు గుర్తించామని ఢిల్లీ హైకోర్టు విస్తరణ ప్రాజెక్టుకోసం ఈ స్థలాన్ని కేటాయించారని, అదనపు కోర్టు గదులు నిర్మించేందుకు నిర్ణయించారు. రౌస్ అవెన్యూ



కోర్టుకోసం కేటాయించిన స్థలం మౌలికవనరుల వేదికలను ఎలా తమ అధీనంలోకి తీసుకుంటారని,దేశవ్యాప్తంగా న్యాయవ్యవస్థ మౌలిక వనరులపైనా పరిశీలన చేస్తామని న్యాయమూర్తులు పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వులతో గతనెల 15వ తేదీ సమావేశం కూడా నిర్వహించింది. రెండునెలల్లోపు ఆ స్థలాన్ని ఖాళీచేస్తామని కూడా ప్రకటించింది. ప్రత్యామ్నాయ స్థలంచూపిస్తే వెంటనే ఖాళీచేస్తామని కూడా పార్టీపరంగా ప్రకటించింది. ఎవ్వరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోలేరని, ఒక రాజకీయ పార్టీ ఎలా ఇలా స్థలంలో కొనసాగుతుందని, అన్ని ఆక్రమణలను కూడా తొలగించాల్సిందేనని స్పష్టంచేసింది. హైకోర్టుకు వెంటనే ఈ స్థలాన్ని అప్పగించాలని, ప్రజాప్రయోజనాలకు ఈస్థలం వినియోగంలోకి రావాలని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. అన్ని సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పిడబ్ల్యుడి కార్యదర్శి, ఆర్థికశాఖ కార్యదర్శులు హైకోర్టు రిజిస్ట్రార్‌జనరల్‌తో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని ఆదేశించారు. సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా ఈ సందర్భంగా ఆప్‌కు ప్రత్యామ్నాయ స్థలం ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. ఖాళీచేయాలంటే చేయమనండి మళ్లీ ఈ షరతులేమిటని ప్రశ్నించారు. దేశ రాజధానిలో ఆరు జాతీయ పార్టీలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించిందని, ఆప్ కూడా స్థలం పొందే హక్కు ఉందని పార్టీ తరపున వాదించిన అభిషేక్‌మనుసింఘ్వి స్పష్టంచేసారు. అంతకుముందు వాదనల్లో సర్వోన్నత న్యాయస్థానం ఢిల్లీప్రభుత్వ వైఖరిని తప్పుపట్టింది. 2021 మార్చినెలలోనే మూడునాలుగుప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసామని, అయితే వీటికి నిధులు విడుదల కావాల్సి ఉందన్నారు.

## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌కు కేన్సర్!

### ఆదిత్యఎల్-1 ప్రయోగించిన రోజునే ఆయన రుగ్మత వెల్లడైనట్లు సమాచారం



**శ్రీహరికోట (తడ), మార్చి 4 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ ఎస్. సోమనాథ్ క్యాన్సర్ బారిన పడ్డారా ? ప్రసార మాధ్యమాలలో సోమవారం ఈ ఆసక్తికర సంఘటన వెలుగులోకి వచ్చింది. గత ఏడాది సెప్టెంబర్ 2న శ్రీహరికోట నుంచి పిఎస్‌ఎల్‌వి సి–57 రాకెట్ ద్వారా సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని ప్రయోగించిన రోజే సోమనాథ్‌కు క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు చెప్తున్నారు. తొలి సోలార్ మిషన్ చేపట్టిన రోజు సోమనాథ్ ఆరోగ్య సమస్యలతో చెన్నైకి వెళ్లి అక్కడ స్కానింగ్ చేయించుకున్నట్లు సమాచారం. ఆయన కడుపులో కణితి పెరిగినట్లు డాక్టర్లు తెలిపారని, రెండు రోజుల్లో నిర్ధారణ కావడంతో నెలరోజుల వ్యవధిలో ఆపరేషన్ కీమో థెరపి చేయించుకున్నట్లు సోమనాథ్ ఇటీవల తన సొంత మళయాళ ప్రాంతానికి చెందిన తార్మాక మీడియా హౌస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అయితే ఆదిత్య ఎల్1 ప్రయోగం తర్వాత సోమనాథ్ ఆరోగ్యం కొంత దెబ్బతిన్నట్లు ఇస్రో వర్గాల్లో ప్రచారం ఉంది. అధికారికంగా ప్రస్తుతం ఆయనే నిర్ధారించారు. గత ఏడాది ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్–3 ప్రాజెక్టు ప్రారంభం అనంతరం అనేక రోజుల పాటు ఆ పరిశోధనలతో ఒత్తిడికి గురైన సమయంలోనే సోమనాథ్ ఆరోగ్యం దెబ్బతిన్నట్లు పేర్కొంటున్నారు. అప్పట్లో ఆయన అనేక ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. చంద్రయాన్–3 ప్రపంచ రికార్డు సాధించడం, అనంతరం ఆదిత్య ఎల్1, ఇతర రాకెట్ల ప్రయోగాలను విజయవంతంగా చేపట్టిన ఇస్రో ఛైర్మన్ ఈ సంచలన నిజాన్ని ఇప్పుడు ప్రస్తావించారు. తమిళనాడులో మరో రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన అనంతరం భారీ ఇస్రో ప్రాజెక్టులకు శ్రీకారంచుడుతున్న సమయంలో ఇస్రో వర్గాల్లో ఇది కలకలం రేపింది. ఆయన ప్రస్తుతానికి కోలుకున్నారని, అయితే పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతులు కావాలని దేశ ప్రజలు కూడా ఆశిస్తున్నారు.

## ఉదయనిధి స్టాలిన్‌పై సుప్రీం కోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ,మార్చి4:**తమిళనాడు మంత్రి ఉదనియధి స్టాలిన్‌పై సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల కేసుకు సంబంధించిన ఆయన వేసిన ఓ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపింది కోర్టు. ఆ సమయంలో ఆయన తీరును తీవ్రంగా తప్పు బట్టిన సర్వోన్నత న్యాయస్థానం..పరిణామాలు ఎలా ఉంటాయో తెలిసి కూడ అలా మాట్లాడడం ఏంటి? అని ప్రశ్నించింది.తమిళనాడు సహా దేశ వ్యాప్తంగా ఆరు రాష్ట్రాలోలన తన వ్యాఖ్యలపై నమోదైన కేసులన్నింటిని ఒకేచోట విచారించేందుకు అనుమతించాలంటూ ఉదయనిధి స్టాలిన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే స్టాలిన్ పిటిషన్‌పై విచారణ చేపట్టి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన బెంజ్ ఉదనిధి స్టాలిన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది.



'రాజ్యాంగం మీకు అందించిన ఆర్టికల్ 19(1)(ఎ)ను మీరే అగౌరవపర్చుకున్నారు. అలాగే.. ఆర్టికల్ 25 మతస్వేచ్ఛను కూడా మీరే ఉల్లంఘించుకు న్నారు. ఇప్పుడు మీ హక్కును రక్షించాలనంటూ మీరు ఆర్టికల్ 32 ప్రకారం హక్కులు భంగం కలిగినే సుప్రీం కోర్టును ఆశ్రయించడం.మీరు చేసిన వ్యాఖ్యలకు ఎలాంటి పరిణామాలు ఉంటాయో మీకు తెలియందా. మీరు సామాన్యులే కాదు. మీకు ఒక మంత్రి జరగబోయే పరిణామాలన్నీ కూడా మీకు తెలిసే ఉంటుంది' అని మందలించింది.ఎఫ్ఐఆర్‌లను ఒకే చోట విచారించే అంశంపై ఆయా రాష్ట్రాల హైకోర్టులను ఆశ్రయించాలని ఉదయనిది స్టాలిన్ తరఫు వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవారి అభిషేక్ మను సింఘ్వికి బెంచ్ సూచించి. అయితే..సింఘ్వీ వాదనలు విని పిస్తూ.. ఇప్పటికే ఆయా హైకోర్టులను ఆశ్రయించామని గతంలో అమిష్ దేవగన్, అర్నాబ్ గోస్వామి, సుపూర్‌శర్మ,మొహహమ్మద్ జుబెర్' కేసుల్లో నిందితు న్యాయస్థానాలు ఊరట కలిగించే అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఉదయనిది స్టాలిన్ పిటిషన్ పరిశీలిస్తామని చెబుతూ మార్చి 15కి వాయిదా వేసింది సుప్రీం కోర్టు.

## తమిళనాడులో రెండు స్కూళ్లకు బాంబు బెదరింపులు

**కోయంబత్తూరు, మార్చి 4:**పద్మశేషాస్త్రి బాలభవన్ మిల్లీనియమ్ స్కూలుకు బాంబు బెదిరింపు వచ్చిందని పోలీసులు తెలిపారు. వాడవల్లి ప్రాంతంలో ఉన్న పిఎస్‌బిబి స్కూలుతోపాటు మదిపక్కమ్‌లో ఉన్న మరో ప్రైవేటు స్కూలుకు కూడా బాంబు బెదిరింపు వచ్చిందని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఆదివారంరాత్రి పిఎస్‌బిబి మిల్లీనియమ్ స్కూలుకు ఈమెయిల్‌ద్వారా ఈ బెదిరింపు వచ్చింది. ఇదే ఈమెయిల్‌లో రెండో పాఠశాల పేరును కూడాప్రకటించింది. పిఎస్‌బిబి స్కూలుకు ఇటీవలి కాలంలో రెండోసారి బాంబు బెదిరింపు హెచ్చరికలు వచ్చాయి. కోయంబత్తూరుపోలీసులు ఇందుకోసం స్కూలు ప్రాంతానికి ఒక ప్రత్యేక బృందాన్ని పంపించారు. తెల్లవారుఝామున రెండు గంటలనుంచి కూడా తనిఖీలుప్రారంభించారు. అయితే ఎలాంటి అనుమానిత వస్తువులు లభించలేదు. ఈ సంఘటనతో విద్యార్థులు, తల్లితండ్రులు కూడా భయాందోళనలకు లోనయ్యారు. ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయి. 11వ తరగతి పరీక్షల సందర్భంగా ఇప్పటికే విస్తృత తనిఖీలుచేస్తున్నారు. గతనెలలో కూడా పరీక్షల సమయంలోనే 13 స్కూళ్లకు బాంబు బెదిరింపులు ఈమెయిళ్లద్వారానే వచ్చాయి. పోలీస్




బృందాలు, బాంబు తనికీ స్క్వాడ్‌లు పోలీస్ జాగిలాలను కూడా పాఠశాలలకు పంపించి తనిఖీలు చేయించారు. తర్వాత ఇది కేవలం బోగస్ బెదిరింపు కాల్ అని తేలింది. అయితే గ్రేటర్‌చెన్నై పోలీస్‌సైబర్‌క్రైమ్ విభాగంలో ఇందుకు సంబంధించి కేసును నమోదు చేసారు.

## అమెరికాలో విచక్షణా రహితంగా కాల్పులు: నలుగురు మృతి

**వాషింగ్టన్,మార్చి 4:** అమెరికాలోని కాలిఫోర్నియాలో బహిరంగంగా జరుపుకుంటున్న వేడుకగుర్తు తెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో నలుగురు మృతి చెందారు.మరో ముగ్గరికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసుల వివరాల ప్రకారం సెంట్రల్ కాలిఫోర్నియాలోని కింగ్ సిటీలో ఏర్పాటు చేసిన ఓ అవుట్‌డోర్ పార్టీకి పలువురు హాజరయ్యారు. అంతలోనే ముసుగులు ధరించి, కారులో చేరుకున్న ముగ్గురు దుండగులు ఒక్కసారిగా వారిపై కాల్పులకు తెగబడ్డారు.ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు.తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఓ మహిళ మృతిచెందారు. అనంతరం దుండగులు అదే కారులో పరారయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. నిందులను పట్టుకునే దిశగా గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## తృణమూల్ కాంగ్రెస్‌కు 'తపస్‌రాయ్' గుడ్‌బై!

**కలకత్తా, మార్చి 4:** మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బత గిలింది. ఆ పార్టీ సీనియర్ నేత 'తపస్ రాయ్' ఈ రోజు లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. జనవరిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన నివాసంపై దాడి చేసినప్పుడు పార్టీనాయకత్వం తనకు అండగా నిలవలేదని, పార్టీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.తపస్‌రాయ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, తన రాజీనామాను అసెంబ్లీ స్పీకర్‌కు సమర్పించానని,ఇప్పుడు నేను 'ఫ్రీబర్డ్' అని అన్నారు.తపస్ రాయ్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన బీజేపీలో చేరతారా? లేదా మరేదైనా ప్రతిపక్ష పార్టీలో చేరతారా అనే దానిపై తీవ్రమైన ఉహాగానాలు వస్తున్నాయి.

## నిక్కీ హేలీకి తొలి విజయం

### డిసి ప్రైమరీలో ట్రంప్‌పై గెలుపు

**వాషింగ్టన్, మార్చి 4:** అమెరికాలో రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న భారత సంతతి నాయకురాలు నిక్కీ హేలీ ఎట్టకేలకు తొలి విజయం సొంతం చేసుకున్నారు. డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా ప్రైమరీ ఎన్నికల్లో ఆమె గెలుపొందారు. దీంతో రేసులో దూసుకుపోతున్న డొనాల్ట్‌ట్రంప్ విజయ పరంపరకు బ్రేక్ పడినట్లయింది. అయితే ఆయన్ను అధిగమించడానికి వచ్చే మంగళవారం జరగనున్న పలు ప్రైమరీల్లో నిక్కీ భారీ గెలుపు నమోదు చేయాల్సి ఉంటుంది. సొంత రాష్ట్రమైన దక్షిణ కరోలినాలోనూ నిక్కీ ఓడిపోయిన విషయం తెలిసిందే. అయినప్పటికీ రేసు నుంచి వైదొలగడానికి నిరాకరించారు. ఓ వైపు ట్రంప్ ఆధిపత్యం కొనసాగుతున్నప్పటికీ ఆయనకు ప్రత్యామ్నాయం తానేనంటూ నిక్కీ ప్రచారం చేస్తున్నారు. డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా డెమొక్రాట్లకు కంచుకోట. అక్కడ నమోదిత రిపబ్లికన్ల సంఖ్య 23,000 మాత్రమే. 2020లో అధ్యక్షుడు జో బైడెన్ తమ పార్టీ ప్రైమరీలో 92



శాతం ఓట్లు పొందారు. మరోవైపు ట్రంప్ మసోరి, మిషిగన్, ఐడహో ప్రైమరీల్లోనూ నిక్కీపై ఘన విజయం సాధించారు. ఆయన నెగ్గిన ప్రతినిధుల సంఖ్య 244కు చేరుకుంది. హేలీ ఖాతాలో 24 మంది మాత్రమే ఉన్నారు. నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా నిలవాలంటే 1,215 మంది ప్రతినిధులను సొంతం చేసుకోవాలి. ప్రస్తుతం ట్రంప్ దూకుడు చూస్తుంటే ఈ సంఖ్యను ఆయన మంగళవారం జరిగే 15 రాష్ట్రాల ప్రైమరీల్లో సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## పాకిస్థాన్ 24వ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ పదవీ స్వీకారం

**ఇస్లామాబాద్,మార్చి 4:** పాకిస్థాన్ 24వ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేశధ్యక్షుడు అరిఫ్ అల్వీ ఆ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి నవాజ్ షరీఫ్, మాజీ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, పీపీపీ ఛైర్మన్ బిలావాల్ భుట్టో హాజరయ్యారు. అధ్యక్ష భవనంలో ఈ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది.



పీఎంఎల్–ఎన్,పీపీపీ మధ్య అధికారం కోసం డీల్ జరిగిన తర్వాతే ప్రధానికిగా షెహభాజ్ ప్రమాణం చేశారు.కొత్తగా దేశాధ్యక్ష బాధ్యతలను అసిఫ్ అలీ జర్దారి చేపట్టనున్నారు. గతంలోనూ షెహబాజ్ పాక్ ప్రధానిగా చేశారు. ఏప్రిల్ 2022 నుంచి ఆగస్టు 2023 వరకు ఆయన తొలిసారి ప్రధాని బాధ్యతలు నిర్వర్తించారు.

గతనెలలో జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు జరిగిన నేపథ్యంలో ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టే ముందు షెహబాజ్‌క గార్డ్ ఆఫ్ హానర్‌ను ఇచ్చారు.

## నితిన్‌గడ్కరీకి తొలిజాబితాలో నో ఛాన్స్

### బిజెపిపై ఉద్ధవ్‌ఠాక్రే మండిపాటు

**ముంబై, మార్చి 4:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే 195 మంది అభ్యర్థుల్లో బిజెపి ప్రకటించిన తొలి జాబితాలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేరు లేకపోవడంతో బిజెపిపై శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్‌ఠాక్రే మండిపడ్డారు. నితిన్ గడ్కరీ 2014 నుంచి నాగపూర్ లోక్‌సభ స్థానానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. తొలిజాబితాలో నితిన్‌గడ్కరీకి చోటు కల్పించకపోవడం పట్ల కాషాయ పార్టీ తీరును ఠాక్రే ఎండగట్టారు. తొలి జాబితాలో గడ్కరీ పేరు లేకపోవడం తనను విస్మయానికి గురిచేసిందని అన్నారు. ఇక తన తండ్రి బాల్‌ఠాక్రే తలపెట్టిన ముంబై–పుణే ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం పూర్తి చేయడంలో గతంలో నితిన్ గడ్కరీతో తాను పనిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఉద్ధవ్‌ఠాక్రే గుర్తు చేసుకున్నారు. ప్రతిపక్షాలను అణిచివేసే రాజకీయాలు తగవని ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర



హోంమంత్రి అమిత్‌షా తీరును ఉద్ధవ్‌ఠాక్రే ఎండగట్టారు. నకిలీ హామీలకు గ్యారంటీ అనే పేరు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.

మరోవైపు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి నేత కృపాశంకర్ సింగ్‌ను అందలం ఎక్కించారని, మహారాష్ట్ర ప్రభుత్వం నేతలను ప్రాసిక్యూట్ చేసే తీరును ఇది ఎత్తిచూ పుతున్నదని శివసేన (యుబిటి) ఎంపి సంజయ్‌రౌత్ ఎద్దేవా చేశారు.



## సంక్షోభంలో నేపాల్ ప్రభుత్వం

### మాజీ ప్రధాని ఓలీతో కలిసి కొత్త ప్రభుత్వం: ప్రధాని ప్రచండ

**కాఠ్మండు, మార్చి 4:** భారత్ పొరుగుదేశమైన నేపాల్‌లో రాజకీయ సంక్షోభం కొనసాగుతోంది. ఈ క్రమంలో నేపాల్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. నేపాల్ ప్రధాని ప్రచండ నేపాలీ కాంగ్రెస్ నుంచి విడిపోయిన తర్వాత మాజీ ప్రధాని ఓలీ పార్టీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఓలి నేతృత్వంలోని సిపిఎన్– యుఎంఎల్ పార్టీతోపాటు, రబీ లామిచానే పార్టీ ఆర్ఎస్‌పి, జెఎస్‌పి, జన్మత్ పార్టీ ప్రచండ ప్రభుత్వంలో చేరనున్నాయి.

నేపాలీ ప్రధాని ప్రచండ నేపాలీ కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాస్త హెచ్చుతగ్గులు వచ్చినా ప్రభుత్వం పడిపోవచ్చు. ఇప్పటివరకు, నేపాల్‌లో మావోయిస్టు సెంటర్, నేపాలీ కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ఉంది. జాతీయ అసెంబ్లీ ఛైర్మన్ ప్రశ్నపై దేశంలోని రెండు ప్రధాన పార్టీల మధ్య దూరం పెరగడం ప్రారంభమైంది. ఫలితంగా ఈ కూటమిలో కొనసాగడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రధానమంత్రి ప్రచండ నేపాలీ కాంగ్రెస్ నుంచి విడిపోయి మాజీ ప్రధాని ఓలీ పార్టీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారని సమాచారం. నేపాల్‌లో సాధారణ ఎన్నికలను నవంబరు 2022లో నిర్వహించారు. ఆ తర్వాత పుష్ప కమల్ దహల్ 'ప్రచండ' డిసెంబరు 26, 2022న కఠ్మాండులో ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత 2020, 2023 జనవరిలో రెండు కమ్యూనిస్ట్ ప్రార్టీలు విచ్ఛిన్నమైన తర్వాత భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవడం ఇది మూడోసారి కావడం విశేషం.

## రామేశ్వరం కెఫే పేలుడు కేసుపై ఎన్ఐఎ దర్యాప్తు!

**బెంగళూరు, మార్చి 4:** బెంగళూరు బ్రూక్‌ఫీల్డ్‌లోని 'రామేశ్వరం కెఫే పేలుడు' కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. తాజాగా ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)కు హోంశాఖ అప్పగిస్తూ సోమవారం నిర్ణయం తీసుకొంది. మరోవైపు బెంగళూరులో పోలీసు దర్యాప్తు బృందాలు నిందితుడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు. బాంబు అమర్చిన తర్వాత ఎలా వెళ్లిపోయాడు అనే అంశంపై దృష్టిపెట్టాయి. ఇప్పటికే ఆ ప్రాంతంలోని దుకాణాలకు అమర్చిన సిసికెమేరాల రికార్డులను సేకరించాయి. అనుమానితుడు టోపీ పెట్టుకొని, కళ్లజోడు, కర్చీఫ్‌తో ముఖాన్ని కవర్ చేసుకొన్నట్లు గుర్తించారు. అతడు కెఫే సమీపంలోని రూట్ నంబర్ 500–డి బస్సు దిగినట్లు సిసి



కెమేరా దృశ్యాలను సంపాదించారు. పేలుడుకు దాదాపు గంట ముందు 12.56 సమయంలో అతడి కదలికలను గుర్తించారు. శనివారమే కెఫేలోని ఉన్న డిజిటల్ వీడియో రికార్డర్‌ను కూడా స్వాధీనం చేసుకొన్నారు. తాజాగా ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ మాట్లాడుతూ నిందితుడిని గుర్తించినట్లు వెల్లడించారు. అతడి వయస్సు 28–30 మధ్యలో ఉంటుందని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. శివమొగ్గ, మంగళూరు పేలుళ్లకు దీనికి సంబంధం ఉండే అవకాశాలున్నాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

## నేడు ఐసెట్ నోటిఫికేషన్ జారీ

### 7 నుంచి ఏప్రిల్ 30 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్–2024కి సంబంధించిన నోటిఫికేషన్ నేడు(మంగళవారం) జారీ కానుంది. ఇందుకు సంబంధించిన దరఖాస్తు లను మార్చి 7 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఐసెట్- 2024 ను కాకతీయ యూనివర్సిటీ నిర్వహిస్తుంది. టీఎస్ ఐసెట్–2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్ నరసింహచారి. నేడు నోటిఫికేషన్ జారీ కాగానే ఈ నెల 7 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30 వరకు అప రాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించ నున్నారు. అపరాధ రుసుం రూ. 250, రూ. 500తో మే 17 నుంచి 27 వరకు దరఖాస్తు లను స్వీకరిస్తారు. పరీక్షలను జూన్ 4, 5 తేదిల్లో రెండు సెషన్‌లలో నిర్వహి స్తారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు.

## 14 కేంద్రాల్లో ప్రారంభమైన ఇంటర్ సంస్కృతం మూల్యాంకనం

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమై కొనసాగుతున్నాయి. ఐదు రోజులుగా పరీక్షలు కొనసాగుతున్నాయి. పరీక్షలు కొనసాగుతున్నప్పటికీ.. ఎక్కువ జవాబు పత్రాలు ఉన సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం సోమవారం నుంచి ప్రారంభ మైంది. రాష్ట్రంలోని 14 కేంద్రాల్లో సంస్కృతం మూల్యాంకనం ప్రారంభం అయింది. రాష్ట్రంలోని 15 మూల్యాంకన కేంద్రాలు ఉండగా.. వాటిలో హైదరాబాద్‌లోని ఎంఏఎంలో ఒకేషనల్ విద్యార్థులకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం జరుగుతుంది. దీంతో రాష్ట్రంలోని 14 మూల్యాంకన కేంద్రాల్లో సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం సోమవారం ప్రారంభమయింది. సంస్కృతం జవాబు పత్రాలు రాష్ట్రంలో 7.60 లక్షల వరకు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఇక ఈ నెల 16 నుంచి విడతలవారీగా లాంగ్వేజెస్, సబ్జెక్టుల మూల్యాం కనాన్ని ప్రారంభించనున్నారు. మొత్తం 4 విడ తల్లో మూల్యాంకనాన్ని కొనసాగిస్తారు.

## రాజకీయాలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు

### రామగుండం మేయర్, 20 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరిక

### పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరి వద్దకు అభివృద్ధి సంక్షేమం పథకాలు తీసుకెళతామని ఇప్పటికే నాలుగు గ్యారెంటీలు అమలు పరిచామని మిగితావి కూడా అమలు పరుస్తామని పరిశ్రమలు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో రామగుండం మునిసిపల్ మేయర్ బంగి అనిల్‌కుమార్‌తోపాటు కార్పొరేషన్‌లో 20 మంది బిఆర్‌ఎస్‌కు చెందిన కార్పొరేటర్లు గాంధీభవన్‌లో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఏఐసిసి కార్యదర్శి తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్‌మున్షి, రోహిత్‌చౌదరి, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ చేరిన ప్రజాప్రతినిధులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ వచ్చేఎన్నికలలో ఎంపి సీటు గెలిపించుకోవడానికి పాత కాంగ్రెస్‌వాళ్ళం కొత్తవాళ్ళను కలుపుకొని ముందుకు వెళ్తామని ఆయన చెప్పారు. అభివృద్ధి విషయంలో ఏలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటాం అని తెలిపారు. ప్రజలలో కాంగ్రెస్‌పార్టీ పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తో సాధ్యమన్నారు. ప్రతినియోజకవర్గంకు నిధులు అందిస్తామని ఆయన తెలిపారు.

## ముగ్గురు కుమారులకు ఉరివేసి తండ్రి ఆత్మహత్య

### నలుగురుని మింగిన డబ్బు అత్యాశ

### రంగారెడ్డి జిల్లాలో దారుణం

**శంకర్‌పల్లి, మార్చి 4, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం టంగు టూరులో ఘోరం జరిగింది. స్కీంల పేరుతో ధనం సంపాదించాలనే అత్యాశ ఆ కుటుంబాన్ని మింగేసింది. ముగ్గురు కుమారులకు ఉరివేసి తానూ వ్యవ సాయ క్షేత్రంలోని షెడ్డువద్ద ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం టంగుటూరు గ్రామానికి చెందిన నీరటి రవికుమార్ (35) భార్య శ్రీలత, ముగ్గురు కుమారులు సాయికిరణ్ (13), మోహిత్‌కుమార్ (12), ఉదయ్ కిరణ్ (6)తో కలిసి జీవిస్తున్నాడు. రెండేళ్ల కిందట ఎపిలోని విజయనగరం జిల్లా రాజాంలో ఉన్న జిఎస్‌ఎస్ ఫౌండేషన్ నడిపే వ్యక్తులతో రవికుమార్‌కు పరిచయం ఏర్పడింది. ఆ ఫౌండేషన్ ద్వారా స్కీంల పేరిట పలువురుతో పెద్ద మొత్తంలో డబ్బులు కట్టించాడు. లక్ష రూపాయలు కడితే నెల తర్వాత ఆ మొత్తం కట్టిన వ్యక్తికి రూ.50 వేలు ఇవ్వడం, ఇంకా ఇటువంటి పలు ఆకర్షణీయమైన స్కీంల ద్వారా పరిచయాలు ఉన్న ప్రతిచోట డబ్బులు కట్టించాడు. ఇలా రూ.75 కోట్ల వరకు ప్రజల నుంచి ఆ ఫౌండేషన్‌కు అందినట్లు తెలుస్తోంది. కొన్ని రోజులుపాటు తిరిగి చెల్లింపులు బాగానే జరిగినా గత ఏడాది డిసెంబర్ నుంచి డబ్బు కట్టివారికి నగదు చెల్లింపు జరగకపోవడంతో వారు ఒత్తిడి చేయడం ప్రారంభించారు. పైగా గత యేడాది డిసెంబర్‌లో ఫౌండేషన్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ పరిస్థితిలో ఏం చేయాలో తెలియని రవికుమార్ బలవన్మరణానికి ఒడిగట్టాడు. రవికుమార్ కుటుంబంతో కలిసి శంకర్‌పల్లిలో ఇల్లుఅద్దెకు తీసుకుని ఉంటున్నాడు. కుమారులు సాయికిరణ్, మోహిత్‌కుమార్ చిలుకూరులోని గురుకుల రెసిడెన్సియల్ పాఠశాలలో చదువుకుంటున్నారు. మూడో కుమారుడు ఉదయ్‌కిరణ్ శంకర్‌పల్లిలోని రేవతి స్కూల్లో యుకెజి చదువుతున్నాడు. రవికుమార్ భార్య శ్రీలత ఈ నెల 3న తల్లిగారి ఇంటికి బుల్కాపూర్ వెళ్లింది. రవికుమార్ మూడో కుమారుడు ఉదయ్‌కిరణ్‌ను వెంటబెట్టుకుని చిలుకూరు గురుకుల రెసిడెన్సియల్ స్కూల్‌కు వెళ్లి మిగతా ఇద్దరు కుమారులను ఆదివారం సాయంత్రానికి ఇంటికి తీసుకువచ్చాడు. అదే రాత్రి ముగ్గురు పిల్లలకు ఉరివేసి, ఆ తర్వాత రవికుమార్ కూడా అర్ధరాత్రి తన పొలం వద్దకు వెళ్లి ఉరేసుకున్నాడు. సోమవారం ఉదయం పక్కింటి వారు ఇంట్లోకి వెళ్లి గమనించి మోకిల పోలీసులకు సమాచారం అందించారు. నలుగురు మృతదేహాలను పోస్టుమార్టంకు పంపించి క్లూస్ టీంతో దర్యాప్తు చేపట్టారు. నార్సింగ్ ఏసిపి రమణగౌడ్, మోకిల సిఐ వీరబాబు, శంకర్‌పల్లి సిఐ వినాయక్‌రెడ్డి, శంకర్‌పల్లి డిఐ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్‌ఐలు కోటేశ్వరరావు, సంతోష్‌రెడ్డిలు సంఘటన ప్రదేశానికి చేరుకుని వివరాలు సేకరించారు.

## నీటి వాటా తేల్చకుండా ఓట్లడికే హక్కు ప్రధాని మోడీకి లేదు

### కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై ఎందుకు విచారణ చేయలేదు? :మంత్రి జూపల్లి కృష్ణారావు



సోమవారం సచివాలయంలోని మీడియా సెంటర్‌లో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాన్ని బట్టి తెలంగాణ వాటాను తేల్చడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నీటి వాటా తేల్చకుండా తెలంగాణ ప్రజల ఓట్లడిగే నైతిక హక్కు ప్రధాని నరేంద్ర మోదీకి లేదని వ్యాఖ్యానించారు. సోమవారం తెలంగాణ సచివాలయంలోని మీడియా సెంటర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ హడావుడిగా పార్లమెంటులో బిల్లు పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను ఏపీలో క లిపిన బీజేపీ ప్రభుత్వం కృష్ణా జలాల్లో నీటి వాటాను ఎందుకు తేల్చడం లేదని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఎందకు జాతీయ హోదాను కల్పించడం లేదనీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలది అవినీతి, బంధుప్రీతి అని ప్రధాని మోదీ విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కల్వకుంట్ల కుటుంబానిది అవినీతి, బంధుప్రీతి అంటే ఒక అర్థం ఉందనీ, కానీ, గాడిదను గుర్రాన్ని ఒకే గాటన కట్టడం సరికాదని వ్యాఖ్యానించారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించారన గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని తెలిసి కూడా ఎందకు దర్యాప్తు చేయించలేదో సమాధానం చెప్పాలని మోదీని డిమాండ్ చేశారు. తెలంగాణపై కక్ష సాధింపు చర్యలలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కేటాయింపులో తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారనీ, రానున్న లోక్‌సభ ఎన్నికలలో బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీకి రెండు సీట్లు గెలవడం కూడా కష్టమే అని సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు.

## రేపటి నుంచి ఎడ్‌సెట్-2024 దరఖాస్తుల స్వీకరణ

### నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్–2024కి సంబంధించిన దరఖాస్తులను రేపటి(బుధవారం) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించను న్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ సోమవారం విడుదలైంది. ఇందకు సంబంధించిన దరఖాస్తులను రేపటి నుంచి మే 6 వరకు అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 23న పరీక్షను నిర్వహించనున్నారు. ఎడ్‌సెట్–2024 పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. కన్వీనర్‌గా ప్రొఫెసర్ మృణాళిని నియమించారు. ఈ నెల 6 నుంచి ఎడ్‌సెట్ మే 6 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 13 వరకు స్వీకరిస్తారు. మే 23న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు.

### రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసు..

## హైకోర్టులో డైరెక్టర్ క్రిష్ పిటిషన్ ఉపసంహరణ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన గచ్చిబౌలిలోని రాడిసన్ హోటల్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసులో సోమవారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తనను అన్యాయంగా ఇరికిస్తున్నారని ఆరోపిస్తూ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జా గర్లమూడి పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. క్రిష్‌కు పోలీసులు రక్త, మూత్ర పరీక్షలు నిర్వహింగా నెగెటివ్ రిపోర్టు రావడంతో ఆయనకు ఊరట లభించింది. ఆయన పోలీసుల ఎదుట విచారణకు హాజరై నాలుగు గంటలపాటు వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అనంతరం ఆయన తన న్యాయవాదితో చర్చించి హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

## విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

### ముషీరాబాద్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మార్చి 4, ప్రభాతవార్త:** ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా విద్య, వైద్యంకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని బీసీ సంక్షేమం, రవాణాశాఖామంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, భోలక్‌పూర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని ఆయన స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్‌లతో కలసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో మన బస్తీ, మన బడి కార్యక్రమంలో భాగంగా అనేక పాఠశాలలను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలో ఉండే విద్య కన్నా మెరుగైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫీజులు కట్టలేని తల్లి తండ్రులకు ఆసరాగా ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఒక విద్యార్థి నాయకునిగా పేదలకు అందించే విద్య, వైద్యంలో ఎటువంటి రాజకీయాలకు తావివ్వబోమని, ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. డాక్టర్ విజయ్‌కుమార్ దాట్ల ఫౌండేషన్, బిఈ కంపెనీ యాజమాన్యం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మానవతా దృక్పథంతో మూడు కోట్ల రూపాయలు నూతన భవన నిర్మాణానికి ఇవ్వటమే కాకుండా ఆసుపత్రిలో ఎక్విమెంట్స్ కోసం మరో 12 లక్షలు ఇవ్వటం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి స్వచ్ఛంధ సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వానికి, ప్రజలకు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా పాఠశాల భవనం, ఆసుపత్రి భవనాలను నిర్మాణం చేసుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు ప్రజల అవసరాలు తీర్చేందుకు సామాజిక బాధ్యతతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్ దాట్ల ఫైండేషన్ కమిటీ ఛైర్మన్ ఐ.వి.ఆర్.కృష్ణారావు, ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఇంద్ర, భోలక్‌పూర్ కార్పోరేటర్ గౌసుద్దీన్, ఎస్ఆర్‌డి సంస్థ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాళ్‌రెడ్డి, గోరక్‌నాథ్, మాజీ కార్పోరేటర్‌లు కల్పనాయాదవ్, వాజిద్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు పట్నం నాగభూషణం, ఆసుప్రతి ఎస్‌పీహెచ్‌ఓలు డాక్టర్ పద్మజ, హేమలత, వైద్యాధికారులు డాక్టర్ దీప్తి ప్రియాంక, డాక్టర్ అనిల్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**బ్యానర్‌పై ఫొటో లేదని కార్పొరేటర్ ఆగ్రహం:** ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రారంభ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన బ్యానర్‌పై తన ఫొటో లేదని భోలక్‌పూర్ కార్పోరేటర్ గౌసుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొటోకాల్ పాటించరా అంటూ అధికారులను నిలదీశారు. అధికారులు బ్యానర్ తీసివేసి, సర్దిచెప్పటంతో గొడవ సద్దుమణిగింది.

## ఇంటర్ పరీక్షల్లో 13 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

### సంగారెడ్డిలోనే 11 కేసులు నమోదు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫిబ్రవరి 29 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం గణితం పేపర్–1ఏ, బోటనీ పేపర్–1, పొలిటికల్ సైన్స్ పేపర్–1 పరీక్షలు జరిగాయి. రాష్ట్రంలో సోమవారం జరిగిన పరీక్షల్లో భారీగా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 13 కేసులు నమోదు కాగా.. ఒక్క సంగారెడ్డిలోనే 11 కేసులు నమోదయ్యాయి.. మరో రెండు కేసులు నిజామాబాద్‌లో నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం జరిగిన పరీక్షలకు 95.60 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రకటనలో తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షలకు 5,32,683 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా వారిలో 5,09,194 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 95.60 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా .. 23,489 మంది గైర్హాజరు అయ్యారు. ఇంటర్ పరీక్షల పరిశీలనకు ఇంటర్ బోర్డు నుంచి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు అబ్జర్వర్స్‌ను పంపించినట్టు బోర్డు కార్యదర్శి తెలిపారు.

## టెట్, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

### 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 4, ప్రభాతవార్త:** టెట్ పాస్ కాకపోతే డీఎస్సీకి అర్హత లేదని, తక్షణమే టెట్ పరీక్ష నిర్వహించాలని, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో టెట్ వేయాలని, 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 25వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పీఆర్సీ కమిటీ రిపోర్టులో ఉన్న తరువాత కేవలం 11 వేల టీచర్ పోస్టుల భర్తీకై డీఎస్సీ ప్రకటించటం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. టెట్ నోటిఫికేషన్ తక్షణమే ప్రకటించాలని, ఎయిడెడ్ పాఠశాలలో సంవత్సరాల తరబడి ఖాళీగా ఉన్న 4,900 పోస్టులు ఇప్పటికైనా భర్తీ చేయాలని సూచించారు. 25 సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయటం లేదని, అదే స్వీపర్లు, అటెండర్లు లేరని, ఆ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో నాయకులు గువ్వల భరత్, నందగోపాల్, సుధాకర్, వేముల రామకృష్ణ, నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

## విత్తనాభివృద్ధి సంస్థ సేకరిస్తున్న ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని లేఖ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కొనుగోలు చేస్తున్న ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో పండిన వరి ధాన్యానికి సంబంధించి బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ధర పలుకుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా సేకరిస్తున్న ధాన్యానికి తక్కువ ధర చెల్లిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ రూ. 3200 చెల్లిస్తుండగా.. పౌరసరఫరాల శాక రూ. 2183 నుంచి రూ. 2203 మాత్రమే చెల్లిస్తున్నారని సీఎంకి రాసిన లేఖలో కూనంనేని పేర్కొన్నారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ వారు విత్తనాల కోసం సేకరిస్తున్న ధాన్యానికి కేవలం రూ. 2140 మాత్రమే చెల్లిస్తున్నారు. 20 శాతం కోతపెట్టి రైతులను నష్టపరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధర ప్రకారం క్వింటాల్‌కి రూ. 3200 చెల్లించాలని లేదా ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు క్వింటాల్‌కి రూ. 500 బోనస్ ఇచ్చేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

## లక్ష్యం.. పట్టుదలతో దూసుకెళ్తోన్న ప్రధాని మోడీ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### సైన్స్‌సిటీకి శంకుస్థాపనలు చేసిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, డా. జితేంద్రసింగ్




**హైదరాబాద్ (తార్నాక), మార్చి 4, ప్రభాతవార్త:** లక్ష్యం...గమ్యం... పట్టుదలతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశాన్ని అభివృద్ధి పథం లోకి తీసుకెళ్లుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొ న్నారు. తార్నాకలోని సీఎస్ఆర్ఆర్...ఐఐసీటీ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సైన్స్‌సిటీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డా.జితేంద్ర సింగ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా కూడా దేశం ఎలాంటి అభివృద్ధి చెందలేదన్నారు. 140 కోట్ల మంది ప్రజల కోసం ప్రధాని నరేంద్రమోది వికసిత్ భారత్‌గా జెండాను పెట్టారని చెప్పారు. 2047 సంవత్సరం వరకు భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా కావాలని ప్రధాని కృషి చేస్తున్నారని చెప్పారు. నగరంలో ఎన్నో ఇనిస్టిట్యూట్‌లు ఉన్నాయని నేడు మరొక సైన్స్ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో సైన్స్ సిటీగా అభివృద్ధి చెందాలన్నదే మాలక్ష్యం అన్నారు. సైన్స్ సిటి ఏర్పాటు కోసం మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ రాస్తే భూమి ఇవ్వలేదని ఆరోపించారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌తో మాట్లాడి నేడు కేంద్రానికి సంభదించిన భూమిలో సైన్స్‌సిటీని నిర్మించుకోబోతున్నామని చెప్పారు. యువశక్తి విజ్ఞాన సామర్థ్యానికి పదును పెట్టి ప్రపంచాన్ని జయించడానికి సైన్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు దేశంలో చాల అవసరం అన్నారు. న్యూఎడ్యూకేషన్ పాలసీలో కేంద్రం విధాన పరమైన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ఈ సెంటర్ తెలంగాణలో కీలక భూమిక పోషించబోతుందన్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖ ఆద్వర్యంలో స్కీం ఫర్ ప్రమోషన్స్ ఆఫ్ కల్చర్ ఆఫ్ సైన్స్‌లో భాగంగా సీఎస్ఐఆర్...ఐఐసీటీతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిడా. జితేంద్ర సింగ్ మాట్లాడుతూ 2047 వరకు వికసిత్ భారత్ కావడమే లక్ష్యంగా నరేంద్రమోది పనిచేస్తున్నారని చెప్పారు. సైన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్లుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ డా.శేఖర్, ఎన్‌సీఎస్ఎం డైరెక్టర్ జనరల్ ఎ.డి చౌదరి, సీఎస్ఆర్ఆర్ ఐఐసీటీ డైరెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఒయుకు పూర్వవిద్యార్థి గోపాల్ టి.కె.కృష్ణ రూ.5 కోట్ల విరాళం

### వర్సిటీలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు పూర్వవిద్యార్థుల కృషి ప్రశంసనీయం: విసి ప్రొ.రవీందర్‌యాదవ్

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 4, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో మౌలిక సదుపాయాలను మెరుగు పరుచడంలో పూర్వవిద్యార్థుల కృషి ఎంతో గొప్పదని ఓ.యూ వైస్‌చాన్సలర్ ప్రొ.రవీందర్‌యాదవ్ పేర్కొన్నారు. ఓ.యూ పూర్వవిద్యార్థులు, సీఎస్ఆర్ కింద వచ్చిన నిధులతో మైనింగ్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ భవనాలకు సోమవారం వైస్‌చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్ పూర్వ విద్యార్థి అమెరికాలో ఉండే గోపాల్ టి.కె కృష్ణ, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీ నారాయణతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఎలక్ట్రికల్ డిపార్ట్ మెంట్‌లో చదివిన పూర్వవిద్యార్థులు టి.కె.కృష్ణ ఇచ్చిన రూ. 5కోట్ల భారీవిరాళంతో తన గురువు ప్రొ.వై.నరసింహన్ పేరు మీద భవ నాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ అకాడమిక్ వాతావరణాన్ని మౌలికవసతులను బలోపేతం చేసేందుకు పూర్వవిద్యార్థులు కృషి చేయాలని కోరారు. రూ. 5కోట్ల విరాళంతో చరిత్ర సృష్టించిన గోపాల్ టి.కె.కృష్ణకు కృతజ్ఞతలన్నారు. పూర్వవిద్యార్థుల సంఘాలు, ఒయు ఫౌండేషన్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని కొనియాడారు. అనంతరం గోపాల్ టి.కె కృష్ణ మాట్లాడుతూ తాను చదివిన విద్యాసంస్థకు ఏదైనా చేయాలనే తన చిరకాల వాంఛ నెర వేరిందన్నారు. అందుకు అవకాశం కల్పించిన ఓ.యూకు కృతజ్ఞ తలన్నారు. నాటి పేదరికం వల్లే ఈరోజు ఇలా నిలబడగలిగానని చెప్పారు. 77 యేళ్ల వయసు ఉన్న తాను ఇంకా రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అలుమ్నీ అసోసియేషన్(యూసీఇ), ఓ.యూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఓ.యూ ఫౌండేషన్ సంయుక్తగా గోపాల్ టి.కె.కృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. పి.చంద్రశేఖర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేష్, ప్రొ.విద్యాసాగర్, ప్రొ.మంగు, పూర్వవిద్యార్థి సంఘం అధ్యక్షుడు విజయ్ దేవరకొండతోపాటు పలువురు పాల్గొన్నారు.



ఎలక్ట్రికల్, మైనింగ్ డిపార్ట్‌మెంట్ల నూతన భవనానికి శంకుస్థాపన చేస్తున్న విసి ప్రొ.రవీందర్ యాదవ్, విరాళాల దాత పూర్వవిద్యార్థి టి.కె.కృష్ణ దంపతులు

# రామోజీరావుతో సిఎం రేవంత్‌రెడ్డి భేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి4:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సోమవారం రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకున్న సిఎం నేరుగా ఫిల్మ్‌సిటీకి వెళ్లారు. గంటకు పైగా రామోజీతో వివిధ అంశాలను చర్చించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తెలంగాణలో అభివృద్ధి జరుగుతున్న తీరు,మారిన ప్రజాపాలన విధానాలపైనా మాట్లాడుకున్నారు. అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ సమకాలీన రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిపారు. లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన వ్యూహాలు,పార్టీలు ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ భేటీలో సిఎం వెంట ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఈనాడు ఎండీ కిరణ్ ఉన్నారు.

# 11న భద్రాచలానికి సిఎం రేవంత్ రాక

## సీతారామ ప్రాజెక్టుపై సమీక్ష

## సిఎం చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం

## సీతారామ భూనిర్వాసితులకు రూ12.50 కోట్లు విడుదల చేస్తాం:మంత్రి పొంగులేటి

**సత్తుపల్లి, మార్చి 4, ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాం గానికి గోదావరి జలాల ద్వారా రైతులకు సాగు నీరు అందించాలని నాటి ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి సీతారామ ప్రాజెక్టు పనుల తీరుపై ఈనెల 11తేదిన భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించతలపెట్టినట్లు రాష్ట్ర రెవినూ య,గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాన్ని మంత్రి పొంగులేటి ఎంఆర్‌గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర వ్వహించారు.సమీక్ష సమావేశంలో ఆయాశాఖల అధికారులు ప్రగతినివేదిక వివరించగా సీతారామ ప్రాజెక్టు ఈఈ సురేష్‌బాబు నియోజకవర్గంలోని యాతాలకుంట గ్రామ సమీపంలో టన్నెల్ 300మీటర్లు పనులు పూర్తయ్యాయని నిర్వాసితులకు రూ.12.50కోట్లు నష్టపరిహారం చెల్లించాల్సి ఉందని ఆయన వివరించగా మంత్రి స్పందిస్తూ సీతారామ ప్రాజెక్టు పనితీరుపై ఈ నెల11న ముఖ్యమంత్రి సిఎం రేవంత్‌రెడ్డి భద్రాచలంలో సమీక్ష సమావేశం నిర్వహించతలపెట్టారని అందుకు ఈ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని మంత్రి పొంగులేటి సూచించారు.ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా ఇప్పటి వరకు 4గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందని 5వ గ్యారెంటీ అయిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఆరోజు ముఖ్యమంత్రితోటి భద్రాచలంలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అధికారులు సమీక్ష సమావేశంలో తమ శాఖల నివేదికలను అదికారులు వివరించగా మైనింగ్‌శాఖ తీరుపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆంద్ర ప్రాంతం నుంచి ఇసుక అక్రమంగా రవాణా అవుతుంటే నియంత్రించలేకపోతున్నారని ఆశాఖ అధికారిపై మండిపడ్డారు.ఆంద్ర నుంచి ఈ మట్టి ఏ ప్రాంతం నుంచి వస్తుందో పోలీస్‌శాఖ సహాకారంతో నియంత్రణ చేయాలని సంబంధిత మైనింగ్ ఈడిని మంత్రి సూచించారు.అదే విధంగా ఇరిగేషన్‌శాఖ,అటవీశాఖ,ఆర్‌డబ్ల్యూసి శాఖల తీరుపట్ల మంత్రి సున్నితంగా మందలించారు.ప్రజలకు మెరుగైన పాలన అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అందుకు అధికారులు ఇందిరమ్మపాలన కోసం అందరూ పనిచేయాలని అన్నిశాఖల అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ రాక ముందు రైతులకు పిల్లిపిసర, జినుగు విత్తనాలను వ్యవసాయశాఖ అధికారులు అందించాలని మంత్రి కోరారు.ప్రభుత్వ పాఠశాలలు పాఠశాలల్లో పిల్లల తల్లిదండ్రులకు మెరుగైన విద్య అందించే విధంగా అధికారులు నమ్మకం కలిగించాలని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. సింగరేణి బాంబు బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇండ్లకు ఆ సంస్థ నష్టపరిహారం అందజేయాలని మంత్రి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు.ధరణిలో రాష్ట్ర వ్యాప్తంగా 2లక్ష45వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వీటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడానికి ప్రత్యేక డ్రైవ్‌చేపట్టినట్లు మంత్రి తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంత్రిని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, కల్లూరు ఆర్‌డివో శ్రీనివాస్,ఎన్ఎస్‌పి ఎస్సి ఆనంద్‌కుమార్, చంద్రమౌళి,అగ్రికల్చరల్ ఏడివిజయనిర్మల పలు ప్రభుత్వ శాఖల అధికారులు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సృజలారాణి, కౌన్సిలర్స్ మౌలాలి, రాంబాబు,పద్మజ్యోతి, సొసైటి ఉపాధ్యాక్షుడు చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు జలగం నరసింహారావు, దొడ్డా శ్రీనివాస్,ఎండి కమల్‌పాషా, భరత్, మాజీ సర్పంచ్ ముత్తారెడ్డి అధికారులు, అనదికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెండు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు బిడ్లు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ యోజన (పిఎం కుసుమ్) కింద తెలంగాణలో 1,000 కిలోవాట్ల సామర్థ్యంతో రెండు అన్ గ్రిడ్ గ్రౌండ్ మౌంటెడ్ సోలార్ పవర్ ప్రాజెక్టులకు ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. కొత్తగూడెం, కామారెడ్డి జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ బిడ్లను ఆహ్వానించింది. కొత్తగూడెం జిల్లాలోని యెల్లందు ప్రాంతంలో 3.65 ఎకరాల్లో 200 కిలోవాట్,, కామారెడ్డి జిల్లాలోని ఆర్గొండ ప్రాంతంలో 2.99 ఎకరాల్లో 800 కిలోవాట్ సామర్థ్యం కలిగిన ఏర్పాటు చేయతలపెట్టిన ఈ సోలార్ ప్రాజెల బిడ్లకు సంబంధించి అర్హత ప్రమాణాలను వెల్లడించింది.

# మేడారం జాతరకు ఉచిత బస్సు ప్రయాణం కలిసొచ్చిందా!

## కాసుల వర్షం కురిపిస్తున్న భక్తుల హుండీ కానుకలు

## తిరుగుపండుగ ముగిసినా ఇసుక పోస్తే రాలని జనం



**మేడారం, ప్రభాతవార్త :** ఈ మహాజాతరకు ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం కలిసొచ్చిందనే చెప్పవచ్చునని అంటున్నారు. మహాజాతరకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాల నుండి భక్తులు, పిల్లలు, బస్సుల్లో వచ్చారు. రూ.20లక్షలకు పైగా బస్సు ప్రయాణం చేసి ఉంటారు. జాతర ముగిసినప్పటికి మరొక వారం రోజులు తిరుగు పండుగ నడిచింది. దీనికి కూడా ఆర్టీసీ బస్సులు నడిచాయి. హన్మకొండ నేరుగా మేడారానికి బస్సులు వేశారు. బస్సుల్లో ఫుల్ ప్యాక్ అయిన జనం మునుపెన్నడూ రాలేదు. ఇప్పటికి భక్తుల రాక కొనసాగుతుంది. మహాజాతరనే కాకుండా తిరుగు పండుగ అనంతరం కూడా మహిళలే ఎక్కువగా ఉచిత ప్రయాణం చేస్తున్నారు. అధికంగా మహిళలు రావడం దేవతలను సందర్శించుకుని కానుకలు వేస్తున్నారు. ఈ సారి ఉచిత బస్సు ప్రయాణం జాతరకు కలిసివచ్చిందని రాష్ట్ర శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ జిల్లాల్లోని అనేకమంది భక్తులు ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు సర్వీసు బాగుందని ఎంతో దోహదపడిందని అనడం అభినందనీయమని అన్నారు. అంతేకాకుండా మహాజాతర ముగిసనప్పటికి తిరుగుపండుగ అనంతరం కూడా బస్సుల్లో మహిళలు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. ప్రయాణమే కాకుండా దేవతలను దర్శనం చేసుకున్న తరువాత హుండీల్లో కానుకలు అధికంగా పడుతున్నాయి. జాతర రద్దీ పెరిగినప్పటికి జంపన్నవాగులో పుణ్య స్నానాలు చేసేందుకు వెళ్ళిన భక్తులకు నల్లాలు లేకుండా తొలగించారు. జంపన్నవాగులో నీటి ప్రవాహం కూడా తగ్గింది. దీంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. కొద్దిపాటి నీళ్ళనే మీద చల్లుకుని బయట నుండి తెచ్చిన నీళ్ళతో స్నానాలు చేసి వస్తున్నారు. గద్దెల ప్రాంతమే కాకుండా రోడ్లన్ని కూడా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. గత జాతరలో మహాజాతర అనంతరం తిరుగు పండుగ వరకే వచ్చేది. కానీ ఈ సారి ఉచిత బస్సు ప్రయాణం వల్ల తిరుగు పండుగ అనంతరం కూడా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో రావడం విశేషంగా ఉంది. అధికారులు జాతర అనంతరం మేడారంవైపు కన్నెత్తి చూడకపోవడం నిర్లక్ష్య బాహాకంగా అనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు త్రాగునీటి సౌకర్యం, జంపన్నవాగులో నల్లాలు ఏర్పాటు చేసి తాత్కాలిక సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

# రూఫ్‌టాప్‌పై 10 కిలోవాట్ల సోలార్‌కు డిస్కంల అనుమతి అక్కర లేదు

## ఇబ్బందులు పెడుతున్నట్లు పంపిణీ సంస్థలపై ఫిర్యాదులు

## కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖచే గెజిట్ విడుదల

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త :** గృహాలు, భవనాలపై భాగంలో (రూఫ్ టాప్) 10 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం వరకూ సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) అనుమతి అవసరం లేదని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీనికి సంబంధించి సోమవారం గెజిట్ నోటిఫికేషను విడుదల చేసింది. అలాగే 10 కిలోవాట్లకు మించితే నెట్ మీటర్ ఇవ్వాలని డిస్కంలకు దరఖాస్తు చేస్తే కచ్చితంగా 15 రోజుల్లోగా పరిశీలించి నిర్ణయం తెలపాల్సి ఉంటుంది. ఒక వేళ 15 రోజుల్లోగా డిస్కంలు ఏమీ చెప్పకపోతే ఆటోమేటిక్‌గా అనుమతి ఇచ్చినట్లు భావించి ఇళ్లపై సోలార్ పవర్ ప్యానళ్ల ఏర్పాటు చేసుకోవచ్చుని ఇందులో పేర్కొంది. సోలార్ ప్యానళ్ల ఏర్పాటు చేసిన సంస్థ ఇచ్చిన ధృవీకరణ పత్రాన్ని (ఎస్ఐసీ) డిస్కంలకు అందచేస్తే 15 రోజుల్లోగా నెట్‌మీటర్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రూఫ్ టాప్ ద్వారా రోజూ ఉత్పత్తి అయ్యే సౌర విద్యుత్ వివరాలు నెట్‌మీటర్‌లో నమోదవుతాయి. ఆ సౌర విద్యుత్ కొనుగోలుకు ఇంటి యజమానితో డిస్కంలు ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుంది.

ఆ ఇంట్లో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటైనట్లు డిస్కంలు జారీ చేసే ధృవీకరణ పత్రం, ఇంటి యజమానితో చేసుకున్న ఒప్పంద పత్రాన్ని సంబంధిత విద్యుత్ పంపిణీ సంస్థ తన వెబ్‌సైట్‌లో అందరికీ కనిపించేటట్లు పెట్టాలి. ఇప్పటి వరకూ 10 కిలోవాట్ల ఉత్పత్తి సామర్థ్యం వరకూ రూఫ్ టాప్‌పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునేందుకు సంబంధిత రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు సాంకేతిక అనుమతి తప్పనిసరిగా కావాల్సి ఉంది. దీన్ని సాకుగా చూపి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో రూఫ్ టాప్‌పై సోలార్ ప్యానళ్ల ఏర్పాటు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకుంటే డిస్కంలకు చెందిన కొందరు అధికారులు, సిబ్బంది వాటికి అనుమతి ఇవ్వకుండా పక్కనపెట్టేస్తున్నాయి. సోలార్ ఏర్పాటు చేసుకుంటే తమకు వచ్చే ఆదాయం కోల్పోతామనే ఉద్దేశ్యంత తాము చేసుకున్న దరఖాస్తులు ఏ పరిస్థితిలో ఉన్నాయో అనే వివరాలను కూడా కొందరు చెప్పకుండా దాటవేసే ధోరణితో వ్యవహరిస్తున్నారు. కొన్ని చోట్ల దరఖాస్తు దారులు తెలియక తప్పుగా లోడ్, సామర్థ్యం వంటి సాంకేతిక అంశాలను తప్పుగా నమోదు చేస్తే దాన్ని సరిచేసుకునే అవకాశం ఇవ్వకుండా రిజక్ట్ చేస్తున్నట్లు కేంద్రానికి ఫిర్యాదులు అందాయి.

అలాగే దరఖాస్తుల మంజూరు విషయమై విచారణ చేస్తే తమకు సంబంధం లేదని, సంబంధిత సోలార్ సంస్థలతో సంప్రదింపులు జరుపుకోవాలంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇటుటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఆ అధికారాన్ని డిస్కంల నుండి తప్పించింది.

# ఐదుగురిని బలిగొన్న అతివేగం

## మృతుల్లో ముగ్గురు చిన్నారులు.. వనపర్తి జిల్లా కొత్తకోట జాతీయ రహదారిపై

## అర్ధరాత్రి ఘటన .. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన కర్ణాటకవాసులు



**మహబూబ్‌నగర్ బ్యూరో, కొత్తకోట మార్చి 4, ప్రభాతవార్త :** అతివేగం,నిద్రమత్తు ఐదుగురిని ప్రాణాలను బలిగొన్నది. వివరాల్లోకి వెళ్తే..వనపర్తి జిల్లా కొత్తకోట టెక్కలయ్య దర్గా సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం చెందగా మరో ఏడు మందికి గాయాలయ్యాయి.

కర్ణాటక రాష్ట్రంలోని బల్లారి జిల్లా బసవన్నకుంట గ్రామానికి చెందిన ఆలీ కుటుంబ సభ్యులు మొత్తం 12 మంది కారులో హైదరాబాద్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలో తెల్లవారుజామున రెండున్నర గంటల సమయంలో కొత్తకోట బైపాస్ సమీపంలో టెక్కలయ్య దర్గా వద్ద డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి చెట్టుకు ఢీకొట్టడంతో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు.

సంఘటనలో ఫాతిమాబి (85)అబ్దుల్ రహమాన్(65),బస్ర(2), మర్యాబి,(5),వసిత రఫిల్ (7) నెలల పాప మృతి చెందగా, షాజహాన్ బేగం,అబిబ్ హసన్, హూస్సేన్ అని,ఖురిమున్నిస,షఫీ వాహనం నడుపుతున్న ఆలీకి తీవ్రగాయాలు కాగా మరొకరు ప్రమాదం నుండి బయటపడ్డారు. సమాచారం అందుకున్న కొత్తకోట పోలీస్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. సోమవారం హైదరాబాద్‌లో పెళ్లిచూపులు జరగవలసి ఉండడంతో వారు తమ వాహనంలో బయలుదేరి మార్గమధ్యంలో ప్రమాదానికి గురయ్యారు. ఘటన స్థలాన్ని ఎస్పీ రక్షత కె మూర్తి సందర్శించి విచారించారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్న డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నేడు పటాన్‌చెరుకు ప్రధాని మోడీ

## పటేల్‌గుడాలో బహిరంగ సభ



ప్రధాని మోడీ సభా వేదిక

**పటాన్‌చెరు,మార్చి 4,ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడి తెలంగాణ పర్యటనలో భాగంగా మంగళవారం నాడు సంగరెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పటేల్ గుడా గ్రామ సమీపంలో ఎస్ ఆర్ కన్వేన్షన్‌లో అధికారులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ సభకు పెద్ద ఎత్తున మూడు సభా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. ప్రధాన వేదిక వెనుక భాగాన పెద్ద ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధాన వేదిక ఇరువైపులా కూర్చోవడానికి అనుకూలంగా రెండు సభ ప్రాంగణంలో కుర్చీలు వేసి సిద్ధం చేశారు. మోడి ప్రసంగాన్ని వీక్షించడానికి సభలో 15ఎల్ఈడి స్క్రీన్‌లను అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ముఖ్య నేతలతో, అధికారులతో సమావేశానికి ప్రధాన వేదిక వెనుక భాగన మరో ప్రాంగణాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. మోడి సభా ప్రాంగణ రాకకై రెండు హెలిప్యాడ్‌లను సిద్ధం చేశారు. మోడి కాన్వాయ్ ప్రయాణించే మార్గంలో పోలీసులు ట్రయల్ చేయడం జరిగింది. పోలీస్ అధికారులు సభా జరిగే ప్రాంతమంతా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. మోడి సభకు దాదాపుగా 2000 మంది పోలీస్ సిబ్బందిని, ఇంటలిజెన్స్ వర్గాలు, ఎస్పీజీ కమాండోలు,స్థానిక పోలీసులు మోడి సభ జరిగే భద్రతలో పాల్గొంటున్నాయి. మోడి సభ జరిగే ప్రాంగణంలో రిమోట్ కంట్రోల్ డ్రోన్ నిషేధించారు.

**అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన**

ప్రధాని నరేంద్ర మోడి సంగారెడ్డి జిల్లాలో మంగళవారం రోజు పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేయనున్నారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉదయం పదకొండు గంటల సమయంలో సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గోననున్నారు. 9021 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారు. సంగారెడ్డిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఐఐటి, జాతీయ రహదారులు, గ్యాస్ పైప్‌లైన్ వంటిని జాతీకి అంకితం చేయనున్నారు. ప్రధానమంత్రి మోదీ ముఖ్యంగా సంగారెడ్డి నుండి మదినా గూడ వరకు దాదాపు 1300 కోట్ల రుపాయలతో రహదారి విస్తరణ పనులను, అలాగే 600 కోట్ల రుపాయలతో నిర్మించిన ఐఐటిని, రుపాయలు 399 కోట్లతో మెదక్-ఎల్లారెడ్డి రహదారి విస్తరణ, 400 కోట్లతో నిర్మించిన సివిల్ ఏసియన్ క్లబ్ భవనాలను జాతికి అంకితం చేయనున్నారు.

# తెలంగాణ ఆకాంక్షలను నెరవేరుస్తాం, అన్ని విధాలుగా సహకరిస్తాం

## ఆదిలాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 4:** తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. దేశంలో జరుగుతున్న అభివృద్ధికి ఆదిలాబాద్ కార్యక్రమాలే నిదర్శనమని పేర్కొన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లో అండర్ డ్రెయినేజీ నిర్మాణం సహా ఆరు ప్రాజెక్టులకు వర్చుల్ విధానంలో శంకుస్థాపనలు చేశారు. తాదాపు రూ.30వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను పిఎం ప్రారంభోత్సవాలు చేశారు. ఎన్టీపీసీని జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన విజ్ఞప్తులకు ప్రధాని నరేంద్రమోడీ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రాభివృద్ధికి,తెలంగాణ ప్రభుత్వానికి,సిఎం రేవంత్‌రెడ్డికి సంపూర్ణంగా సహకరిస్తామని చెప్పారు. తెలంగాణలో గడిచిన పదేళ్లలో వేల కోట్లకు పైగా పనులు ప్రారంభించామన్నారు. ఎన్‌టిపిసి రెండో యూనిట్ ప్రారంభించామని చెప్పారు. దీంతో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని వెల్లడించారు.పేదలు,దళితులు,ఆదివాసీల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత పదేండ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎం రేవంత్‌తో పాటు గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ సోయం బాపురావు, ఎమ్మెల్యే పాయం శంకర్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. అగ్ర నేతల రాకతో ఆదిలాబాద్‌లో భద్రత కట్టుదిట్టం చేశారు. దాదాపు 2000 మంది పోలీసులతో భారీ భద్రత కల్పించారు. స్థానిక పోలీసులతో పాటు 300 ఎస్పీజీ భద్రత అదనం ఉంది. ఐజీ రంగనాథ్ నేతృత్వంలో ఏడుగురు ఎస్పీలు,ఏడుగురు అడిషనల్ ఎస్పీలు, 13 మంది డిఎస్పీలు,40 మంది సిఐలు,101 మంది ఎస్ఐలు,మరో 1100 మంది పోలీస్ సిబ్బందితో భద్రత కట్టుదిట్టం చేశారు.

# ఎల్‌ఆర్‌ఎస్ రద్దు కోసం 6న రాష్ట్రవ్యాప్త ధర్నాలు

## బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 4:** బిఆర్‌ఎస్ హయాంలో ఎల్‌ఆర్‌ఎస్ మీద అడ్డగోలుగా మాట్లాడిన కాంగ్రెస్ లీడర్లు ఇప్పుడు మాట మార్చారని మాజీ మంత్రి,బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఇప్పటికే పంటలు ఎండిపోయి రైతుల ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. సోమవారంనాడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల మీద ఆర్థిక భారం మోపడానికి కాంగ్రెస్ సిద్ధమైందని, ఎన్నికల్లో గెలవడానికి అడ్డగోలుగా 420 హామీలు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎల్‌ఆర్‌ఎస్ రద్దు చేస్తామని భట్టి విక్రమార్క అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారని పేర్కొన్నారు. ఎల్‌ఆర్‌ఎస్‌కు 25.44 లక్షల దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. మేము నామినల్ ఫీజు పెట్టామని, దీని మీద కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోర్టులో కేసులు వేశారని పేర్కొన్నారు. నో ఎల్‌ఆర్‌ఎస్... నో బిఆర్‌ఎస్ అని ఉత్తమ్ మాట్లాడారని,ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని చెప్పారన్నారు. ప్రజల రక్త మాంసాలను పీలుస్తున్నారని అప్పుడు మమ్మల్ని విమర్శించారని పేర్కొన్నారు. మరి ఇప్పుడు మీరు ప్రజల రక్త మాంసాలను తాగుతున్నారా కాంగ్రెస్ సర్కార్ చెప్పాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజుల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బు వసూలు చేస్తోందని ఆరోపించారు. దీని ద్వారా ప్రజల నుంచి రూ.20వేల కోట్లు రాబట్టాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో కుటుంబం మీద లక్ష భారం పడుతుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన విధంగా ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేయాలని డిమాండ్ చేశారు. 25లక్షల కుటుంబాలకు మార్చి 31లోపు ఎల్‌ఆర్‌ఎస్ కట్టాలని డెడ్‌లైన్ పెట్టారని కెటిఆర్ మండిపడ్డారు.

# పాడి పరిశ్రమను సంఘటిత రంగంలోకి తీసుకురావాలి

## డిప్యూటీ సిఎం విక్రమార్క

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త :** పాడి పరిశ్రమను సంఘటిత రంగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో సోమవారం ప్రారంభమైన 50వ డెయిరీ పరిశ్రమ సదస్సును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ డెయిరీ రంగాన్ని యోగ్యంగా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలో పాడి ఉత్పత్తి, వినియోగాన్ని సమాన దృష్టితో చూస్తున్నామని చెప్పారు. పాడి రంగంలోకి డ్వాక్రా మహిళలకు వచ్చేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. పాలు పొంగించండి, సంపద పొందండని అంటూ పాలు ఉన్న చోట సంపద ఉంటుందన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయంలోనే దేశంలో శ్వేత విప్లవానికి నాంది పలికారని పేర్కొన్నారు. హైదరాబాద్‌న ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ మధ్య అనేక క్లస్టర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. అందులో డెయిరీ కస్టర్ ప్రధానమైనదని వెల్లడించారు.

**పాడి ఉత్పత్తిలో మహిళలు పురోగతి సాధించాలి: వ్యవసాయ మంత్రి తుమ్మల**

ఇందులో పాల్గొన్న వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని మహిళలు పాడి ఉత్పత్తిలో పురోగతి సాధించాలని సూచించారు. మధిర నియోజకవర్గంలో పాడి పరిశ్రమను ఏర్పాటు చేయన్నుట్లు వివరించారు. తద్వారా డ్వాక్రా సంఘాల మహిళలకు ఇంటికి ఒక పశువు, ఆవును ఇచ్చి ఇందిరా డెయిరీని ఏర్పాటు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దనున్నట్లు తెలియచేశారు. రాష్ట్రంలో డిమాండ్‌కు తగినట్లుగా పాల ఉత్పత్తి లేదని, దీన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పాడి ఉత్పత్తిల్లో తెలంగాణ నెంబరు వన్‌గా ఉండాలనే దిశగా ప్రణాళికలు చేస్తున్నామని చెప్పారు.

# యూపి వారియర్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ గెలుపు

## 23 పరుగుల తేడాతో ఓటమి పాలయిన లక్నో జట్టు

## గ్లాస్‌బ్రేకింగ్ ఇన్నింగ్స్ ఆర్సీబి ఆల్‌రౌండర్



**బెంగళూరు, మార్చి 4 :** పోటాపోటీగా జరుగుతున్న మహిళాప్రీమియర్‌లీగ్‌లో 11వ మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. యుపి వారియర్స్ మహిళా జట్టుపై ఆర్సీబీ మూడు వికెట్ల నష్టానికి 198 పరుగులుచేసింది. చివరి వరకూ పోరాడినా యూపివారియర్స్‌కు ఫలితం దక్కలేదు. చివరికి 23 పరుగులు తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. 199 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌చేసిన యూపిజట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 175 పరుగులుమాత్రమే చేయగలిగింది. ఓపెనర్ ఆలీసా హేలీ 55 పరుగులుచేసింది. 38 బంతుల్లో ఏడు ఫోర్లు, మూడు సిక్స్‌లు సాధించింది.దీప్తిశర్మ 33 పరుగులతో చెలరేగినప్పటికీ మిగిలిన బ్యాటర్లు విఫలం కావడంతో జట్టు ఓటమి పాయింది. ఆర్సీబీ జట్టులో షోఫీ డివైన్, ఆషా శోభనా, షోఫీ మోలినెక్స్, జార్జియా వేర్‌హమ్‌లు తలో రెండు వికెట్లు తీసారు. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన బెంగళూరు జట్టు బ్యాటింగ్‌లోచెలరేగిపోయింది. కెప్టెన్ స్మృతి మంధాన 80, ఎలీస్ పెర్రీ 58పరుగులతో చెలరేగడంతో ఆజట్టు మూడు వికెట్ల నష్టానికి 198 పరుగులుచేసింది. ఓపెనర్లు సబ్బినేని మేఘన 28, మంధాన తొలివికెట్‌కు 51 పరుగులుజోడించారు. మేఘన ఔట్ అనంతరం క్రీజులోకి వచ్చిన ఎలీస్ పెర్రీతో కలిసి మంధాన దూకుడు చూపించింది. యూపి బౌలర్లలో అంజలి, దీప్తిశర్మ, సోఫీ ఎక్లెస్టోన్‌లు చెరొక వికెట్‌తీసారు.ఆర్సీ బీ ఆల్‌రౌండర్ ఎల్లీస్ పెర్రీ బెంగళూరు వేదికగా యూపీ వారియర్స్‌తో జరుగు తున్న మ్యాచ్‌లో వీరవిహారంచేసింది. 33 బంతుల్లోనే అర్థసెంచరీ పూర్తిచేసిన పెర్రీ గ్లాస్‌బ్రేకింగ్ ఇన్నింగ్స్ ఆడింది. కొడితే కారు అద్దాలు పగిలేంత దూకుడు చూపించింది.

దీప్తిశర్మ వేసిన19వ ఓవర్‌లోమూడో బంతిని ఫోర్‌గా మలిచి అర్థసెంచరీసాధించింది. ఐదో బంతికి ఆఫ్‌స్టంప్ దిశగా వచ్చిన బంతిని ముందుకొచ్చి డీప్‌మిడ్‌వికెట్‌మీదుగా ఆడింది. పెర్రీ బంతిని బాదిన వేగానికి అదికాస్తా ల్యాండ్ అయ్యే క్రమంలో అక్కడే ఉన్న కారు అద్దాలకు తగిలింది. దీనితో ఆ అద్దాలు అక్కడికక్కడే ముక్కలయ్యాయి. ఈవిడియోచూసిన అభిమానులు పెర్రీ గ్లాస్‌బ్రేకింగ్ ఇన్నింగ్స్ అని కామెంట్స్ పోస్టులు వెల్లువలా వచ్చాయి.


# ఇడి విచారణకు కేజ్రీవాల్ మళ్లీ డుమ్మా

## 12వ తేదీ తరువాత వర్చువల్‌గా విచారణ నిర్వహించుకోవాలని ఢిల్లీ సిఎం వెల్లడి

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారణకు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ మరోసారి డుమ్మా కొట్టారు. గత నెల 27వ తేదిన కేజ్రీవాల్‌కు ఈడీ తాఖీదులు జారీచేసి సోమవారం నాడు (మార్చి నాలుగవ తేదీన) విచార ణకు రావాలని ఆదేశించడం తెలిసిందే. ఆయన వరుసగా ఎనిమిదవసారి కూడా ఈడీ విచారణకు హాజరు కాలేదు. కాగా సోమవారం నాడు ఆయన ఢిల్లీలో మాట్లాడు తూ లిక్కర్ స్కాంకు సంబంధించి ఈడీ తనకు పదే పదే నోటీసులు జారీ చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అయినప్పటికీ తాను చట్టానికి కట్టుబడ్డ వ్యక్తిగా ఈడీ విచా రణకు ఈ నెల 12వ తేదీ తరువాత ఎప్పుడైనా హాజరవుతానని, తేదీని ఈడీ అధికారులు ఖరారు చేసుకోవాలని చెబుతూ నేరుగా రాబోనని, వీడియో కాన్ఫరెన్స్ ద్వా రా మాత్రమే హాజరవుతానని ఆయన తెలిపారు.







ఆకాష్ అంబానీ ప్రీవెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో బాలీవుడ్, టాలీవుడ్ స్టార్స్ సందడి. చిత్రంలో ముఖేష్ అంబానీ

# నార్నే నితిన్, నయన్ సారిక జంటగా...అయ్...

ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటా రూపొందుతున్న చిత్రం అయ్.. జిఎ2 పిక్చర్స్ ప్రొడక్షన్స్ నెం9గా హిలేరియస్ ఎంటర్‌టైనర్ టైటిల్‌ను వినూత్నంగా ప్రకటించారు.. వరుస విజయవంతమైన చిత్రాలను రూపొందిస్తున్న నిర్మాణ సంస్థ జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెంబర్ 9 చిత్రం 'అయ్'. త్వరలోనే ఈమూవీ ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవు తోంది.. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, హీరోయిన్ నయన్ సారిక జంటగానటిస్తున్నారు.



అంజి కంచిపల్లి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బన్నీవాస్‌తో విద్య కొప్పినీడి నిర్మిస్తున్నారు. అయ్ చిత్రీకరణ పూర్తయ్యింది.. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగు తున్నాయి.ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు. అందులో భాగంగానే టైటిల్‌ను అనౌన్స్‌చేశారు. మేకర్స్ మధ్య జరిగే సరదా సంభాషణలతో టైటిల్‌ను వినూత్నంగా ప్రకటించటంవిశేషం ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో ఈ ప్రతిష్టాత్మక చిత్రం కోసం అత్యున్నత నటీనటులు, సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నారు. త్వరలో వివరాలను ప్రకటించనున్నారు.

**పాన్‌ఇండియా మూవీ రికార్డు బ్రేక్... మార్చి 8న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా హీరో నిహిర్‌కపూర్ మీడియాతో ముచ్చటిస్తూ, సినిమా గురించి ఎన్నో విషయాలు తెలిపారు.. ఆయన మాటల్లోనే.**

నేను ముందు గ్యాంగ్‌స్టర్ గంగరాజు సినిమా చేశాను.. ఆ సినిమా చేస్తున్న సమయంలో చదలవాడ శ్రీనివాసరావుగారు చాలా బాగాచేశావు.. ఒక కథ ఉంది ఆ కథకు నువ్వు యాప్ట్ అవుతావు అని అన్నారు.. కథ వినగానే చాలా ఎక్స‌యిట్ అయ్యాను.. చేస్తానని ఒప్పుకున్నాను.. హీరోగా అని కాకుండా క్యారెక్టరైజేషన్ చాలా బాగుండటంతో ఈ కథ ఒప్పుకున్నాను. ఇద్దరు అనాధలు అడవిలో పెరుగుతూ ఉంటారు.. మేం ట్విన్స్. అడవినుంచి కుస్తీ పోటీలు నేర్చుకుని సిటీకి వచ్చి ఇంటర్నేషనల్ లెవల్‌లో డబ్ల్యూడబ్ల్యూ ఈ దాకా వెళ్లటం ఆ ప్రయాణాన్ని చాలా బాగా చూపించారు.. ఇది కూడ కమర్షియల్ సినిమానే . దంగల్‌తో కంపారిజన్ ఉండదు..అందులోకుస్తీ పోటీలు ఇవన్నీ డిటెయిల్‌గా



## ప్రతి భారతీయుడు చూసి గర్వించదగ్గ సినిమా.

ఉంటాయి... ఇందులో కుస్తీ పోటీల గురించి చెబుతూ, ఇద్దరు అనాధల జర్నీ ఇంటర్నేషనల్ లెవల్ దాకా వెళ్లింది.. అలాగే సెంటిమెంట్ ఎమోషనల్ అన్ని కలగలిపిన ఒక కమర్షియల్ సినిమాగా ఉంటుంది.. మంచి మదర్ సెంటిమెంట్ సాంగ్స్, ఫైట్స్ అన్ని ఎలిమెంట్స్ సినిమాలో ఉంటాయి. ఇందులో డబ్ల్యూడబ్ల్యూ పోటీలు చూపిస్తున్నాము.. కుస్తీ పోటీల నుంచి డబ్ల్యూడబ్ల్యూకి దాకా జరిగే ట్రాన్స్‌ఫర్మేషన్ ఎలా ఉంటుంది.. అనేది మీకు సినిమా చూస్తే అర్ధమవుతుంది. రాజస్థాన్ హర్యానా లాంటి ప్రాంతాల్లో కుస్తీ పోటీలు ఎక్కువగా జరుగుతాయి... ఆ డిటైలింగ్ మీద నార్త్‌వాళ్లు ఎక్కువ సినిమాలు తీస్తరు కాబట్టి మన సినిమాలో కుస్తీపోటీలతో పాటు మిగతా ఎలిమెంట్స్ కూడ ఉంటాయి... ఇది తెలుగు సినిమా అయినా ప్రతి భారతీయుడు చూసి గర్వించదగ్గ సినిమా. ఇలాంటి సినిమా తెలుగుతోనే ఆగిపోకూడదు.. అందుకే ఎనిమిది భాషల్లో వరల్డ్‌వైడ్‌గా సినిమా రిలీజ్ చేస్తున్నాం.. రీసెంట్‌గా కన్నడ చెన్నై వెళ్లి అక్కడ ప్రమోట్ చేయటం జరిగింది.. కన్నడలో స్పందన చాలా బాగుంది.. ముంబైలో కూడ ఇలాంటి కథలు ఎక్కువగా చూస్తారు అక్కడ కూడా చాలా మంచి స్పందన వస్తోంది.. ఇంకా మలయాళం ఒడియాలో కూడ నెక్స్ట్ ప్రమోట్ చేస్తున్నాం. కచ్చితంగా కంటిన్యూగా ఇంక సినిమాలు చేస్తూ ఉంటాను.. డైరెక్షన్ చేస్తాను కాకపోతే దానికి కొంచెం టైం ఉంది.. స్క్రిప్టులు రాసుకున్నాను. ఓటిటికి ఫ్యూచర్ ఫిలింకి రెండింటికీ ట్రైల చేస్తన్నాను.. టైం సెట్ అయితే కచ్చితంగా చేస్తాను.

# 'పారిజాత పర్వం' నుంచి పాట విడుదల

చైతన్యరావు, సునీల్, శ్రద్ధాదాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్‌రెడ్డి దినేష్ నిర్మిస్తున్న హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ పారిజాత పర్వం.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం కాన్సెప్ట్ టీజర్, ఫస్ట్‌సింగిల్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా రంగ్ రంగ్ రంగీలా పాటను విడుదల చేశారు. కంపోజర్ రీ పాటను ఫ్యాషినేటింగ్ క్యాచీ క్లచ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు ఈ పాలో నటించిన శ్రద్ధాదాస్ స్వయంగా పాటను ఆలపించటం విశేషం. ఈచిత్రానికి రీ సంగీతం అందిస్తున్నారు. అనంతసాయి సహనిర్మాత..

**మాచో హీరో గోపీచంద్ మోస్ట్ అవైటెడ్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా... ఈసినిమాకు ఎహర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పతాకంపై కెకె రాధామోహన్ లావిష్‌గా నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్‌గా నటించారు. టీజర్, ట్రైలర్ పాటలు ఇలా సినిమాకు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కుమంచి స్పందన వస్తోంది.. మార్చి 8న మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో నిర్మాత కెకె రాధామోహన్ మీడియాతో మాట్లాడారు.**

**భీమా ప్రాజెక్టు ఎలా మొదలైంది?**

మా సహనిర్మాత శ్రీధర్‌గారు, దర్శకుడు హర్ష ఈ కథతో గోపీచంద్‌గారి దగ్గరికి వెళ్లారు. గోపీచంద్‌గారికి కథ చాలా బాగా నచ్చింది.. ఇంతకుముందు ఆయనతో పనిచేశాం... ఆ అనుబంధతో ఆయన నన్ను సజెస్ట్‌చేశారు. .తర్వాత నేనూ కథ విన్నాను. కొత్తదనం కన్పించింది.. కొత్త ఎలిమెంట్స్ ఉన్నాయి.. గోపీచంద్‌గారు ఇంతుకుముందు పోలీసు పాత్రలు చేశారు కానీ, ఈ పాత్ర చాలా డిఫరెంట్... చాలా కొత్త జోనర్‌లో ఉండే కథ ఇది.. ఈ జోనర్ గోపీగారు గతంలో చేయలేదు... ప్రస్తుతం ప్రేక్షకులు ఇలాంటి గొప్ప కథలను ఆదరిస్తున్నారు...

## 'భీమా' మూవీ డిఫరెంట్ జోనర్



తప్పకుండా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుందనే నమ్మకంతో ఈ ప్రాజెక్టును స్టార్ట్‌చేశాం.. కథలో చాలా సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి... ట్రైలర్‌లో పోలీసు కాకుండా గోపీచంద్‌గారు మరో గెటప్‌లో కన్పిస్తారు.. ఇది చూసి ప్రేక్షకులు థ్రిల్ అవుతున్నారు.

**ఫాంటసీ ఎలిమెంట్స్ గోపీచంద్‌గారి సెకండ్ లుక్ చూస్తుంటే అఖండతో పోలిక వస్తుంది... ఈ స్టయిల్‌లో ఉంటుందా?**

లేదు.. అఖండ కి భీమాకి మాత్రం పోలిక లేదు.. భీమాలో చూపించిన పరశురామక్షేత్రం బెంగళూరు, బాదామి పరిసర ప్రాంతాల్లో ఉంటుంది... అక్కడ జరిగే కథ.. శివాలయం , అఘోరాలను యాంబియన్స్ కోసం చూపించాం.. అఘోరాలకు కథతో సంబంధం లేదు.. కథ జోనర్ పరంగా ఇది చాలా డిఫరెంట్ మూవీ.

**భీమా సినిమా మీ బ్యానర్‌లో భారీ బడ్జెట్ మూవీ కదా?**


ఈసినిమా మంగుళూరు, బాదామి, ఉడిపి ,మారేడుమిల్లి, వైజాగ్ ఇలా చాలా డిఫరెంట్ లొకేషన్స్‌లో షూట్ చేశాం... అన్నపూర్ణలో ఒక భారీ టెంపుల్ సెట్‌ను క్రియేట్ చేశాం... కథకు తగ్గట్టుగా ఎక్కడా రాజీపడకుండా తీశాం... మేం అనుకున్న క్వాలిటీ ఇవ్వగలిగాం... దాని కారణంగా బడ్జెట్ పెరిగింది.. భీమా బిజినెస్ పరంగా హ్యాపీగా ఉన్నాం.. టీజర్ ట్రైలర్ చాలా మంచి బజ్ క్రియేట్ చేశాయి.. అన్ని ఏరియాల నుంచి డిస్ట్రిబ్యూటర్ సినిమాపై చాలా ఆసక్తి చూపించారు.. పెద్దసంఖ్యలో రిలీజ్ చేస్తున్నారు.. గోపీచంద్‌గారి కెరీర్‌లో ఇది బిగ్గెస్ట రిలీజ్,, శాటిలైట్ బిజినెస్ కూడ క్లోజ్ చేశాం.

**హీరోయిన్స్ పాత్రలు ఎలా ఉంటాయి?**

ప్రియాభవానీ శంకర్, మాళవిక శర్మ పాత్రలు డిఫరెంట్‌గా ఉంటాయి.. పోలీసు క్యారెక్టర్, మాళవిక శర్మ పాత్రల మధ్య ఓ ప్రేమకథ ఉంటుంది.. ప్రియాభవానీ శంకర్‌ది పూర్తిగా భిన్నమైన పాత్ర.. అది ఇపుడు రివీల్ చేయకూడదు... చాలా పవర్‌ఫుల్ క్యారెక్టర్ ఇది.

**కొత్త సినిమాల గురించి?**

ఆయుష్ శర్మ హీరోగా ఒక హిందీ సినిమా జరుగుతోంది... ఏప్రిల్ 26న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, విజయ్ కనకమేడల కాంబినేషన్‌లో ఓ సినిమా ప్రీప్రొడక్షన్ దశలో ఉంది.



## సుదీర్ఘ విరామం తర్వాత పార్టీలో మీటైన
# 'మన్మథుడు' జోడీ

కింగ్ నాగార్జున కెరీర్‌లో ఎంతో స్పెషల్ మూవీగా మన్మథుడు నిలిచింది... విజయభాస్కర్ దర్శకత్వం వహించారు.. త్రివిక్రమ్ కథ, మాటలు అందించారు.. ఈ కూల్ లవ్,ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ తెరపైకి వచ్చి 22 ఏళ్లుపూర్తవుతోంది.. మన్మథుడు సినిమాలో అభిగా నాగార్జున,



మహి క్యారెక్టర్‌లో అన్షు జోడీ ప్రేక్షకులను ఆకట్టుకుంది... అన్షు పెళ్లయ్యాక కుటుంబంతో లండన్‌లో స్థిరపడిపోయింది.. ఇటీవల ఆమె ఇండియాకు వచ్చింది.. హైదరాబాద్‌లోని తన స్నేహితులను మీట్ అవుతోంది.. ఈ సందర్భంగా అన్షు ఫ్రెండ్ ఇచ్చిన పార్టీకి నాగార్జున , అమల హాజరయ్యారు.. ఇన్నేళ్ల తర్వాత ఈ పార్టీలో మన్మథుడు జంట నాగార్జున, అన్షు మీట్ అయ్యారు.. తాము కలిసి నటించిన మెమరీస్‌ను షేర్‌చేసుకున్నారు. నాగార్జున, అన్షు మీట్ అయిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి

# 'కన్నప్ప' కోసం లెజెండరీ కొరియోగ్రాఫర్ ప్రభుదేవా

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప... రెండో షెడ్యూల్‌ను ఇటీవల ప్రారంభించారు.. కన్నప్ప సినిమా కోసం ఇండియాలోని స్టార్ క్యాస్ట్ అంతా రాబోతోంది.. టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.. ఈ మూవీకి కొరియోగ్రాఫర్‌గా ప్రభుదేవా రంగంలోకి దిగారు.. కన్నప్ప సినిమాలోని పాటలకు ప్రభుదేవా కొరియోగ్రఫీ చేయబోతున్నారు.. ఈ మేరకు ప్రస్తుతం న్యూజిలాండ్‌లో ప్రభుదేవాకు కన్నప్ప టీం స్వాగతం పలికింది.. ప్రభుదేవా రాకతో ఈ ప్రాజెక్టు మరో లెవల్‌కు వెళ్లింది.. రెండో షెడ్యూల్ న్యూజిలాండ్‌లో ప్రారంభమైందని టీం ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.. న్యూజిలాండ్, థాయ్‌లాండ్, ఇండియాకు చెందిన అత్యంత ప్రతిభావంతులైన ఆర్టిస్టులు, టెక్నీషియనతో షూటింగ్ జరుగుతోంది.. అందమైన ప్రదేశాల్లో షూటింగ్ నిర్వహిస్తున్నారు. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు.. మోహన్ బాబు, మోహన్ లాల్, ప్రభాస్ వంటి వారు నటిస్తున్నారు.. ముఖేష్ కుమార్ సింగ్ తెరకెక్కిస్తున్నారు. పాన్‌ఇండియా వైడ్‌గా రాబోతున్న ఈచిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటరటైన్‌మెంట్స్ బ్యానర్లపై మోహన్ బాబు నిర్మిస్తున్నారు.



**విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు గామి. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించారు. ఈచిత్రంలో చాందినీ చౌదరి హీరోయిన్... ఈసినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు.. వి.సెల్యులాయిడ్ సమర్పిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం మార్చి 8న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరోయిన్ చాందినీ చౌదరి మీడియాతో మాట్లాడారు.**

## ఆడియెన్స్‌కు నచ్చేలా ఉంటుంది



**గామి సుదీర్ఘ ప్రయాణం కదా.. మీరు ప్రాజెక్టులోకి ఎపుడు వచ్చారు?**

గామి ప్రాజెక్టులో మొదటి నుంచి ఉన్నాను.. మను సినిమా చేసినపుడు దర్శకుడు విద్యాధర్‌గారు పరిచయం అయ్యారు.. గామి అంటే సీకర్... తాను అనుకున్న గమ్యాన్ని గమనించేవాడు గామి.. వారణాసి, కుంభమేళ, కాశ్మీర్ ఇలా రియల్ లొకేషన్స్‌లో ఈసినిమా అద్భుతంగా చిత్రీకరించారు.. మాటీంలో నేను ఒక్కర్తే అమ్మాయిని... అందరం ఒక బస్‌లో వెళ్లి సూర్యాస్తమయం వరకు షూటింగ్‌చేసి వచ్చేవాళ్లం.. చాలా సవాల్‌తో కూడిన పరిస్థితులు కన్పించాయి..

**మీరు ఇంతగా ఈ ఛాలెంజింగ్ రూట్‌ను ఎంపిక చేసుకోవటానికి కారణం?**

కమర్షియల్ సినిమాలు చేయొచ్చు... నేను చేశానుకూడా.. అయితే సినిమా పరిశ్రమలోకి వచ్చిందే ఒక పాషన్‌తో కొన్ని కథలు విన్నపుడు నన్ను నేను నియంత్రించుకోలేను.. గామి కథ విన్నపుడు కూడ కచ్చితంగా అందులో భాగంకావాలని అన్పించింది.. నామనసుకుచాలా తృప్తినిచ్చిన సినిమా ఇది..

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నాది , విశ్వక్ పాత్రల కథలు ఒకదాంతో ఒకటి మెర్జ్ అయ్యేలా ఉంటాయి.. ఎలా మెర్జ్ అవుతాయనేది తెరపై చూడాల్సిందే.. క్లైమాక్స్ చాలా బాగుంటుంది.. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది.. గామి లాంటి సినిమా తెలుగులో ఇప్పటివరకూ రాలేదు..

**విశ్వక్‌సేన్‌తో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

విశ్వక్‌సేన్ కో యాక్టర్.. ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారు. తనతో వర్క్‌చేయటం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్.

**పరిశ్రమలో మీ పదేళ్ల ప్రయాణం ఎలా గడిచింది?**

పరిశ్రమలు పదేళ్లు పూర్తి చేసుకోవటం నిజంగా అన్‌బిలీవబుల్. పరిశ్రమలోకి వచ్చినపుడు ఎలా మట్లాడాలో కూడ తెలియదు.. ఈ ప్రయాణంలో చాలా విషయాలు నేర్చుకున్నాను.. ఇక్కడ ఆపకుండా ఏదో ఒకటి చేయాలి.. కొన్నిసార్లు మనకి ఆప్షన్స్ వచ్చింది చేయాలి.. కొన్నిసార్లు అప్షన్ ఉండదు.. అపుడు ఉన్నది చేయాలి.. ఏదేమైనా పనిచేస్తూ ఉండాలి. పదేళ్లు పనిచేయటం నా దృష్టిలో చాలా పెద్ద డీల్

**కొత్త ప్రాజెక్టులు?**

ఈఏడాది నేను నటించిన నాలుగు సినిమాలు విడుదల కానున్నాయి. నిర్మాతలు వివరాలు చెబుతారు.. అలాగే ఝాన్సీ వెబ్‌సిరీస్ మరో సీజన్ కూడ రాబోతోంది.

# అంతటా 'మోడీకా పరివార్' ప్రచారం

## తామంతా ప్రధాని కుటుంబమే అన్న కేంద్రమంత్రులు




న్యూఢిల్లీ, మార్చి 4: ప్రధాని మోడీని ఉద్దేశించి ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి నేతలంతా ఏకమయ్యారు. సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు అండగా నిలిచారు. బిజెపి నేతల ఎక్స్ (ట్విటర్) ఖాతాల్లో ఇప్పుడు 'మోడీ కా పరివార్' అనే పదం ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఆర్జేడి అధినేత, బిహార్ మాజీ సిఎం లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణమయ్యాయి. ఇంతకీ ఏం జరిగిదంటే..? బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్ చేపట్టిన 'జన విశ్వాస యాత్ర'లో ఆయన తండ్రి లాలూ మాట్లాడుతూ ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. 'ప్రధానికి కుటుంబం లేదు. అందుకే వారసత్వ, కుటుంబ రాజకీయాలపై విమర్శలు చేస్తున్నారు' అని అన్నారు. దీనికి బిజెపి నేతలు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ వంటి అగ్రనేతలతో సహా పలువురు తమ ఖాతాల్లో 'మోడీ కా పరివార్' అనే పదాన్ని జోడించారు. తామంతా మోడీ కుటుంబమే అంటూ ఆయనకు అండగా నిలిచారు.

2019 ఎన్నికల ముందు కూడా ఈ తరహాలో బిజెపి నేతలు స్పందించారు. అప్పట్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ.. 'కాపలాదారు ఓ దొంగ' అంటూ ప్రధాని మోడీని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దానికి కౌంటర్‌గా కమలం పార్టీ నేతలంతా 'మై భీ చౌకీదార్' (మేం కూడా కాపలాదారులం) అంటూ తమ సోషల్ మీడియా బయోల్లో మార్పులు చేశారు.

ఇదిలా ఉంటే.. లాలూ ప్రసాద్‌యాదవ్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోడీ స్పందించిన సంగతి విదితమే. '140 కోట్ల మంది భారతీయులు నా కుటుంబే. కోట్లాది మంది తల్లులు, కుమార్తెలు, సోదరీమణులు.. వీరంతా నా కుటుంబసభ్యులే. దేశంలోని ప్రతీ పేదవ్యక్తి నా కుటుంబమే. ఎవరూ లేనివారికి మోడీ ఉన్నారు. మోడీకి వారంతా ఉన్నారు. 'మేరా భారత్ - మేరా పరివార్' అనే భావనతోనే నేను జీవిస్తున్నా' అంటూ దీటుగా బదులిచ్చారు.

# నిక్కీ హేలీకి తొలి విజయం

## డిసి ప్రైమరీలో ట్రంప్‌పై గెలుపు



వాషింగ్టన్, మార్చి 4: అమెరికాలో రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న భారత సంతతి నాయకురాలు నిక్కీ హేలీ ఎట్టకేలకు తొలి విజయం సొంతం చేసుకున్నారు. డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా ప్రైమరీ ఎన్నికల్లో ఆమె గెలుపొందారు. దీంతో రేసులో దూసుకుపోతున్న డొనాల్ట్‌ట్రంప్ విజయ పరంపరకు బ్రేక్ పడినట్లయింది. అయితే ఆయన్ను అధిగమించడానికి వచ్చే మంగళవారం జరగనున్న పలు ప్రైమరీల్లో నిక్కీ భారీ గెలుపు నమోదు చేయాల్సి ఉంటుంది. సొంత రాష్ట్రమైన దక్షిణ కరోలినాలోనూ నిక్కీ ఓడిపోయిన విషయం తెలిసిందే. అయినప్పటికీ రేసు నుంచి వైదొలగడానికి నిరాకరించారు. ఓ వైపు ట్రంప్ ఆధిపత్యం కొనసాగుతున్నప్పటికీ ఆయనకు ప్రత్యామ్నాయం తానేనంటూ నిక్కీ ప్రచారం చేస్తున్నారు. డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా డెమొక్రాట్లకు కంచుకోట. అక్కడ నమోదిత రిపబ్లికన్ల సంఖ్య 23,000 మాత్రమే. 2020లో అధ్యక్షుడు జో బైడెన్ తమ పార్టీ ప్రైమరీలో 92 శాతం ఓట్లు పొందారు. మరోవైపు ట్రంప్ మసోరి, మిషిగన్, ఐడహో ప్రైమరీల్లోనూ నిక్కీపై ఘన విజయం సాధించారు. ఆయన నెగ్గిన ప్రతినిధుల సంఖ్య 244కు చేరుకుంది. హేలీ ఖాతాలో 24 మంది మాత్రమే ఉన్నారు. నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా నిలవాలంటే 1,215 మంది ప్రతినిధులను సొంతం చేసుకోవాలి. ప్రస్తుతం ట్రంప్ దూకుడు చూస్తుంటే ఈ సంఖ్యను ఆయన మంగళవారం జరిగే 15 రాష్ట్రాల ప్రైమరీల్లో సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కోర్టులో లొంగిపోయిన సీనియర్ నటి జయప్రద



లక్నో, మార్చి 4: సీనియర్ నటి బిజెపి మాజీ ఎంపి జయప్రద ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ కోర్టులో లొంగిపోయారు. గత ఎన్నికల సమయంలో ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించారంటూ జయప్రదపై రెండు కేసులు నమోదయ్యాయి. అయితే ఈ కేసుల విచారణకు ఆమె హాజరు కాలేదు. పలుమార్లు ఆమెకు కోర్టు నోటీసులు, నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినప్పటికీ ఆమె స్పందించలేదు. దీంతో ఫిబ్రవరి 27న ఆమెకు సిఆర్పీసి 82 కింద మరో నాన్ బెయిలబుల్ వారెంట్‌ను రాంపూర్‌లోని ఎంపి, ఎమ్మెల్యే కోర్టు జారీ చేసింది. ఆమె ఎక్కడున్నా వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. జయప్రద పరారీలో ఉన్నట్లు కోర్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో జయప్రద కోర్టులో లొంగిపోయారు.

# ఢిల్లీలో మహిళలకు ప్రతినెలా రూ.వెయ్యి

## బడ్జెట్‌లో ప్రకటన




న్యూఢిల్లీ, మార్చి 4: ఢిల్లీ ఆర్థిక మంత్రి ఆతిశీ సోమవారం 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' పథకాన్ని ప్రకటించారు. దీనికింద 18 యేళ్ల నిండిన మహిళలకు ప్రతినెలా రూ.వెయ్యి అందించనున్నట్లు తెలిపారు. దీని కోసం ప్రత్యేకంగా రూ.2వేల కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. 2024-25కుగానూ బడ్జెట్ ప్రవేశపెడుతూ ఈ ప్రకటన చేశారు. మొత్తం రూ.76వేల కోట్ల వార్షిక పద్దును అసెంబ్లీ ముందుంచారు. తమ ప్రభుత్వం రామ రాజ్యం ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొందిం దన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో 'బిజినెస్ బ్లాస్టర్స్' అనే పథకాన్ని విశ్వవిద్యాలయాలు, ఐటిఐలకూ విస్తరిస్తున్నట్లు ఆతిశీ ప్రకటించారు. ఇప్పటివరకు దీన్ని స్కూళ్లలో మాత్రమే అమలు చేస్తున్నారు. జి20 సన్నాహాల్లో భాగంగా గత యేడాది ప్రభుత్వం మొత్తం తొమ్మిది పథకాలను ప్రవేశపెడుతూ రూ.78,800 కోట్ల బడ్జెట్‌ను ప్రకటించింది. అంతకుముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఈ మొత్తం వరుసగా రూ.75,800 కోట్లు, రూ.69వేల కోట్లుగా ఉంది. గత యేడాది ఆర్థిక శాఖ బాధ్యతలు చేపట్టిన ఆతిశీ తొలిసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె విద్యాశాఖ మాజీ మంత్రి మనీశ్ సిసోడియా, ఆరోగ్య శాఖ మాజీ మంత్రి సత్యేందర్‌జైన్‌ను గుర్తు చేసుకున్నారు. విద్య, ఆరోగ్య రంగాలకు ఒక రూపునివ్వడంలో వారు విశేషంగా కృషి చేసినట్లు తెలిపారు. విద్యారంగానికి తాజా బడ్జెట్‌లో రూ.16,396 కోట్లు కేటాయించారు. ఆరోగ్యశాఖకు రూ.8,685 కోట్లు ప్రకటించారు. సాంఘిక సంక్షేమం, మహిళ-శిశు అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ, ఒబిసి విభాగాలకు రూ.6,216 కోట్లు, ఢిల్లీ జల బోర్డుకు రూ.7,195 కోట్లు కేటాయించారు. ఢిల్లీలో ఓటు ఉండి ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందని మహిళలకు మాత్రమే 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' వర్తిస్తుందని ఆతిశీ స్పష్టం చేశారు. అలాగే ఆదాయ పన్ను చెల్లింపుదారులూ ఈ కొత్త పథకం ద్వారా లబ్ధి పొందలేరని తెలిపారు. ఈ యేడాది జనవరిలో వెలువడిన తుది ఓటర్ల జాబితా ప్రకారం ఢిల్లీలో 67,30,371 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

# పాకిస్థాన్ 24వ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ పదవీ స్వీకారం



ఇస్లామాబాద్,మార్చి 4: పాకిస్థాన్ 24వ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేశాధ్యక్షుడు అరిఫ్ అల్వీ ఆ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి నవాజ్ షరీఫ్, మాజీ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, పీపీపీ ఛైర్మన్ బిలావాల్ భుట్టో హాజరయ్యారు. అధ్యక్ష భవనంలో ఈ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది.

పీఎంఎల్-ఎన్,పీపీపీ మధ్య అధికారం కోసం డీల్ జరిగిన తర్వాతే ప్రధానికిగా షెహభాజ్ ప్రమాణం చేశారు. కొత్తగా దేశాధ్యక్ష బాధ్యతలను అసిఫ్ అలీ జర్దారి చేపట్టనున్నారు. గతంలోనూ షెహబాజ్ పాక్ ప్రధానిగా చేశారు. ఏప్రిల్ 2022 నుంచి ఆగస్టు 2023 వరకు ఆయన తొలిసారి ప్రధాని బాధ్యతలు నిర్వర్తించారు.

గతనెలలో జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు జరిగిన నేపథ్యంలో ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టే ముం దు షెహబాజ్‌క గార్డ్ ఆఫ్ హానర్‌ను ఇచ్చారు.

# హైకోర్టు స్థలంలో ఆప్ కేంద్ర కార్యాలయం

## జూన్ నాటికి ఖాళీచేయాల్సిందేనన్న సుప్రీంకోర్టు




న్యూఢిల్లీ, మార్చి 4: ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలోని కేంద్ర కార్యాలయాన్ని వెంటనే తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. పార్టీ కేంద్రకార్యాలయం ఉన్న స్థలం హైకోర్టుకు కేటాయించిందని, జూన్15వ తేదీలోపు ఖాళీచేయాలని సూచించింది. ఒకవిధంగా చెప్పాలంటే ఆప్ హైకోర్టు స్థలాన్ని కబ్జాచేసినట్లుగానే భావించాల్సి ఉంటుందని, లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా జూన్‌వరకూ గడువు ఇస్తున్నట్లు వెల్లడించింది. ప్రత్యామ్నాయ స్థలం కోసం ఆమ్ ఆద్మీపార్టీ కేంద్ర భూమి అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరింది. నాలుగువారాల్లోపు ఎల్‌అండ్ డిఒ కార్యాలయం కూడా ఆప్ దరఖాస్తునుపరిశీలించి తన నిర్ణయాన్ని తెలియజేయాలని కూడా చెప్పుతామని జస్టిస్ వైవిచంద్రచూడ్, జెబిపార్దీవాలా, మనోజ్‌మిశ్రాలతోకూడిన బెంచ్ స్పష్టంచేసింది. ఆభూమిలో ఇప్పటికీ కొనసాగేందుకుఆమ్ ఆద్మీపార్టీకి ఎలాంటి హక్కులు లేవని స్పష్టం చేసింది. ఫిబ్రవరిలో కోర్టు ఆప్ తమ భూమిని కబ్జాచేసినట్లు గుర్తించామని ఢిల్లీ హైకోర్టు విస్తరణ ప్రాజెక్టుకోసం ఈ స్థలాన్ని కేటాయించారని, అదనపు కోర్టు గదులు నిర్మించేందుకు నిర్ణయించారు. రౌస్ అవెన్యూ కోర్టుకోసం కేటాయించిన స్థలం మౌలికవనరుల వేదికలను ఎలా తమ అధీనంలోకి తీసుకుంటారని,దేశవ్యాప్తంగా న్యాయవ్యవస్థ మౌలిక వనరులపైనా పరిశీలన చేస్తామని న్యాయమూర్తులు పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వులతో గతనెల 15వ తేదీ సమావేశం కూడా నిర్వహించింది. రెండునెలల్లోపు ఆ స్థలాన్ని ఖాళీచేస్తామని కూడా ప్రకటించింది. ప్రత్యామ్నాయ స్థలంచూపిస్తే వెంటనే ఖాళీచేస్తామని కూడా పార్టీపరంగా ప్రకటించింది. ఎవ్వరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోలేరని, ఒక రాజకీయ పార్టీ ఎలా ఇలా స్థలంలో కొనసాగుతుందని, అన్ని ఆక్రమణలను కూడా తొలగించాల్సిందేనని స్పష్టంచేసింది. హైకోర్టుకు వెంటనే ఈ స్థలాన్ని అప్పగించాలని, ప్రజాప్రయోజనాలకు ఈస్థలం వినియోగంలోకి రావాలని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. అన్ని సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పిడబ్ల్యుడి కార్యదర్శి, ఆర్థికశాఖ కార్యదర్శులు హైకోర్టు రిజిస్ట్రార్‌జనరల్‌తో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని ఆదేశించారు. సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా ఈ సందర్భంగా ఆప్‌కు ప్రత్యామ్నాయ స్థలం ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. ఖాళీచేయాలంటే చేయమనండి మళ్లీ ఈ షరతులేమిటని ప్రశ్నించారు. దేశ రాజధానిలో ఆరు జాతీయ పార్టీలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించిందని, ఆప్ కూడా స్థలం పొందే హక్కు ఉందని పార్టీ తరపున వాదించిన అభిషేక్‌మనుసింఘ్వి స్పష్టంచేసారు. అంతకుముందు వాదనల్లో సర్వోన్నత న్యాయస్థానం ఢిల్లీప్రభుత్వ వైఖరిని తప్పుపట్టింది. 2021 మార్చినెలలోనే మూడునాలుగుప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసామని, అయితే వీటికి నిధులు విడుదల కావాల్సి ఉందన్నారు.

# ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌కు కేన్సర్!

## ఆదిత్యఎల్-1 ప్రయోగించిన రోజునే ఆయన రుగ్మత వెల్లడైనట్లు సమాచారం



శ్రీహరికోట (తడ), మార్చి 4 ప్రభాతవార్త: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ ఎస్. సోమనాథ్ క్యాన్సర్ బారిన పడ్డారా ? ప్రసార మాధ్యమాలలో సోమవారం ఈ ఆసక్తికర సంఘటన వెలుగులోకి వచ్చింది. గత ఏడాది సెప్టెంబర్ 2న శ్రీహరికోట నుంచి పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని ప్రయోగించిన రోజే సోమనాథ్‌కు క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు చెప్తున్నారు. తొలి సోలార్ మిషన్ చేపట్టిన రోజు సోమనాథ్ ఆరోగ్య సమస్యలతో చెన్నైకి వెళ్లి అక్కడ స్కానింగ్ చేయించుకున్నట్లు సమాచారం. ఆయన కడుపులో కణితి పెరిగినట్లు డాక్టర్లు తెలిపారని, రెండు రోజుల్లో నిర్ధారణ కావడంతో నెలరోజుల వ్యవధిలో ఆపరేషన్ కీమో థెరపి చేయించుకున్నట్లు సోమనాథ్ ఇటీవల తన సొంత మళయాళ ప్రాంతానికి చెందిన తార్మాక మీడియా హౌస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అయితే ఆదిత్య ఎల్1 ప్రయోగం తర్వాత సోమనాథ్ ఆరోగ్యం కొంత దెబ్బతిన్నట్లు ఇస్రో వర్గాల్లో ప్రచారం ఉంది. అధికారికంగా ప్రస్తుతం ఆయనే నిర్ధారించారు. గత ఏడాది ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 ప్రాజెక్టు ప్రారంభం అనంతరం అనేక రోజుల పాటు ఆ పరిశోధనలతో ఒత్తిడికి గురైన సమయంలోనే సోమనాథ్ ఆరోగ్యం దెబ్బతిన్నట్లు పేర్కొంటున్నారు. అప్పట్లో ఆయన అనేక ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. చంద్రయాన్-3 ప్రపంచ రికార్డు సాధించడం, అనంతరం ఆదిత్య ఎల్1, ఇతర రాకెట్ల ప్రయోగాలను విజయవంతంగా చేపట్టిన ఇస్రో ఛైర్మన్ ఈ సంచలన నిజాన్ని ఇప్పుడు ప్రస్తావించారు. తమిళనాడులో మరో రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన అనంతరం భారీ ఇస్రో ప్రాజెక్టులకు శ్రీకారంచుడుతున్న సమయంలో ఇస్రో వర్గాల్లో ఇది కలకలం రేపింది. ఆయన ప్రస్తుతానికి కోలుకున్నారని, అయితే పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతులు కావాలని దేశ ప్రజలు కూడా ఆశిస్తున్నారు.

# నితిన్‌గడ్కరీకి తొలిజాబితాలో నో ఛాన్స్

## బిజెపిపై ఉద్ధవ్‌ఠాక్రే మండిపాటు



ముంబై, మార్చి 4: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే 195 మంది అభ్యర్థుల్లో బిజెపి ప్రకటించిన తొలి జాబితాలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేరు లేకపోవడంతో బిజెపిపై శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్‌ఠాక్రే మండిపడ్డారు. నితిన్ గడ్కరీ 2014 నుంచి నాగపూర్ లోక్‌సభ స్థానానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. తొలిజాబితాలో నితిన్‌గడ్కరీకి చోటు కల్పించకపోవడం పట్ల కాషాయ పార్టీ తీరును ఠాక్రే ఎండగట్టారు. తొలి జాబితాలో గడ్కరీ పేరు లేకపోవడం తనను విస్మయానికి గురిచేసిందని అన్నారు. ఇక తన తండ్రి బాల్‌ఠాక్రే తలపెట్టిన ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం పూర్తి చేయడంలో గతంలో నితిన్ గడ్కరీతో తాను పనిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఉద్ధవ్‌ఠాక్రే గుర్తు చేసుకున్నారు. ప్రతిపక్షాలను అణిచివేసే రాజకీయాలు తగవని ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తీరును ఉద్ధవ్‌ఠాక్రే ఎండగట్టారు. నకిలీ హామీలకు గ్యారంటీ అనే పేరు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.

మరోవైపు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి నేత కృపాశంకర్ సింగ్‌ను అందలం ఎక్కించారని, మహారాష్ట్ర ప్రభుత్వం నేతలను ప్రాసిక్యూట్ చేసే తీరును ఇది ఎత్తిచూపుతున్నదని శివసేన (యుబిటి) ఎంపి సంజయ్‌రౌత్ ఎద్దేవా చేశారు.



# సంక్షోభంలో నేపాల్ ప్రభుత్వం

## మాజీ ప్రధాని ఓలీతో కలిసి కొత్త ప్రభుత్వం: ప్రధాని ప్రచండ

కాఠ్మండు, మార్చి 4: భారత్ పొరుగుదేశమైన నేపాల్‌లో రాజకీయ సంక్షోభం కొనసాగుతోంది. ఈ క్రమంలో నేపాల్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. నేపాల్ ప్రధాని ప్రచండ నేపాలీ కాంగ్రెస్ నుంచి విడిపోయిన తర్వాత మాజీ ప్రధాని ఓలీ పార్టీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఓలి నేతృత్వంలోని సిపిఎన్- యుఎంఎల్ పార్టీతోపాటు, రబీ లామిచానే పార్టీ ఆర్‌ఎస్‌పి, జెఎస్‌పి, జన్మత్ పార్టీ ప్రచండ ప్రభుత్వంలో చేరనున్నాయి.

నేపాలీ ప్రధాని ప్రచండ నేపాలీ కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాస్త హెచ్చుతగ్గులు వచ్చినా ప్రభుత్వం పడిపోవచ్చు. ఇప్పటివరకు, నేపాల్‌లో మావోయిస్టు సెంటర్, నేపాలీ కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ఉంది. జాతీయ అసెంబ్లీ ఛైర్మన్ ప్రశ్నపై దేశంలోని రెండు ప్రధాన పార్టీల మధ్య దూరం పెరగడం ప్రారంభమైంది. ఫలితంగా ఈ కూటమిలో కొనసాగడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రధానమంత్రి ప్రచండ నేపాలీ కాంగ్రెస్ నుంచి విడిపోయి మాజీ ప్రధాని ఓలీ పార్టీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారని సమాచారం. నేపాల్‌లో సాధారణ ఎన్నికలను నవంబరు 2022లో నిర్వహించారు. ఆ తర్వాత పుష్ప కమల్ దహల్ 'ప్రచండ' డిసెంబరు 26, 2022న కఠ్మాండులో ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత 2020, 2023 జనవరిలో రెండు కమ్యూనిస్ట్ ప్రార్టీలు విచ్ఛిన్నమైన తర్వాత భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవడం ఇది మూడోసారి కావడం విశేషం.

# ఉదయనిధి స్టాలిన్‌పై సుప్రీం కోర్టు ఆగ్రహం




న్యూఢిల్లీ,మార్చి4:తమిళనాడు మంత్రి ఉదనియధి స్టాలిన్‌పై సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల కేసుకు సంబంధించిన ఆయన వేసిన ఓ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపింది కోర్టు. ఆ సమయంలో ఆయన తీరును తీవ్రంగా తప్పుబట్టిన సర్వోన్నత న్యాయస్థానం..పరిణామాలు ఎలా ఉంటాయో తెలిసి కూడ అలా మాట్లాడడం ఏంటి? అని ప్రశ్నించింది.తమిళనాడు సహా దేశ వ్యాప్తంగా ఆరు రాష్ట్రాలోలన తన వ్యాఖ్యలపై నమోదైన కేసులన్నింటిని ఒకేచోట విచారించేందుకు అనుమతించాలంటూ ఉదయనిధి స్టాలిన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే స్టాలిన్ పిటిషన్‌పై విచారణ చేపట్టి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన బెంజ్ ఉదనిధి స్టాలిన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'రాజ్యాంగం మీకు అందించిన ఆర్టికల్ 19(1)(ఎ)ను మీరే అగౌరవపర్చుకున్నారు. అలాగే.. ఆర్టికల్ 25 మతస్వేచ్ఛను కూడా మీరే ఉల్లంఘించుకు న్నారు. ఇప్పుడు మీ హక్కును రక్షించాలనంటూ మీరు ఆర్టికల్ 32 ప్రకారం హక్కులు భంగం కలిగినే సుప్రీం కోర్టును ఆశ్రయించడం.మీరు చేసిన వ్యాఖ్యలకు ఎలాంటి పరిణామాలు ఉంటాయో మీకు తెలియందా. మీరు సామాన్యులే కాదు. మీకు ఒక మంత్రి జరగబోయే పరిణామాలన్నీ కూడా మీకు తెలిసే ఉంటుంది' అని మందలించింది.ఎఫ్‌ఐఆర్‌లను ఒకే చోట విచారించే అంశంపై ఆయా రాష్ట్రాల హైకోర్టులను ఆశ్రయించాలని ఉదయనిది స్టాలిన్ తరఫు వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవారి అభిషేక్ మను సింఘ్వికి బెంచ్ సూచించి. అయితే..సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. ఇప్పటికే ఆయా హైకోర్టులను ఆశ్రయించామని గతంలో అమిష్ దేవగన్, అర్నాబ్ గోస్వామి, సుపూర్‌శర్మ,మొహహమ్మద్ జుబెర్' కేసుల్లో నిందితు న్యాయస్థానాలు ఊరట కలిగించే అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఉదయనిది స్టాలిన్ పిటిషన్ పరిశీలిస్తామని చెబుతూ మార్చి 15కి వాయిదా వేసింది సుప్రీం కోర్టు.

# తమిళనాడులో రెండు స్కూళ్లకు బాంబు బెదిరింపులు




కోయంబత్తూరు, మార్చి 4:పద్మశేషాస్త్రి బాలభవన్ మిల్లీనియమ్ స్కూలుకు బాంబు బెదిరింపు వచ్చిందని పోలీసులు తెలిపారు. వాడవల్లి ప్రాంతంలో ఉన్న పిఎస్‌బిబి స్కూలుతోపాటు మదిపక్కమ్‌లో ఉన్న మరో ప్రైవేటు స్కూలుకు కూడా బాంబు బెదిరింపు వచ్చిందని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఆదివారంరాత్రి పిఎస్‌బిబి మిల్లీనియమ్ స్కూలుకు ఈమెయిల్‌ద్వారా ఈ బెదిరింపు వచ్చింది. ఇదే ఈమెయిల్‌లో రెండో పాఠశాల పేరును కూడాప్రకటించింది. పిఎస్‌బిబి స్కూలుకు ఇటీవలి కాలంలో రెండోసారి బాంబు బెదిరింపు హెచ్చరికలు వచ్చాయి. కోయంబత్తూరుపోలీసులు ఇందుకోసం స్కూలు ప్రాంతానికి ఒక ప్రత్యేక బృందాన్ని పంపించారు. తెల్లవారుఝామున రెండు గంటలనుంచి కూడా తనిఖీలుప్రారంభించారు. అయితే ఎలాంటి అనుమానిత వస్తువులు లభించలేదు. ఈ సంఘటనతో విద్యార్థులు, తల్లితండ్రులు కూడా భయాందోళనలకు లోనయ్యారు. ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయి. 11వ తరగతి పరీక్షల సందర్భంగా ఇప్పటికే విస్తృత తనిఖీలుచేస్తున్నారు. గతనెలలో కూడా పరీక్షల సమయంలోనే 13 స్కూళ్లకు బాంబు బెదిరింపులు ఈమెయిళ్లద్వారానే వచ్చాయి. పోలీస్ బృందాలు, బాంబు తనికీ స్క్వాడ్‌లు పోలీస్ జాగిలాలను కూడా పాఠశాలలకు పంపించి తనిఖీలు చేయించారు. తర్వాత ఇది కేవలం బోగస్ బెదిరింపు కాల్ అని తేలింది. అయితే గ్రేటర్‌చెన్నై పోలీస్‌సైబర్‌క్రైమ్ విభాగంలో ఇందుకు సంబంధించి కేసును నమోదు చేసారు.

# రామేశ్వరం కెఫే పేలుడు కేసుపై ఎన్‌ఐఏ దర్యాప్తు!



బెంగళూరు, మార్చి 4: బెంగళూరు బ్రూక్‌ఫీల్డ్‌లోని 'రామేశ్వరం కెఫె పేలుడు' కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. తాజాగా ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ)కు హోంశాఖ అప్పగిస్తూ సోమవారం నిర్ణయం తీసుకొంది. మరోవైపు బెంగళూరులో పోలీసు దర్యాప్తు బృందాలు నిందితుడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు. బాంబు అమర్చిన తర్వాత ఎలా వెళ్లిపోయాడు అనే అంశంపై దృష్టిపెట్టాయి. ఇప్పటికే ఆ ప్రాంతంలోని దుకాణాలకు అమర్చిన సిసికెమేరాల రికార్డులను సేకరించాయి. అనుమానితుడు టోపీ పెట్టుకొని, కళ్లజోడు, కర్చీఫ్‌తో ముఖాన్ని కవర్ చేసుకొన్నట్లు గుర్తించారు. అతడు కెఫే సమీపంలోని రూట్ నంబర్ 500-డి బస్సు దిగినట్లు సిసి కెమేరా దృశ్యాలను సంపాదించారు. పేలుడుకు దాదాపు గంట ముందు 12.56 సమయంలో అతడి కదలికలను గుర్తించారు. శనివారమే కెఫేలోని ఉన్న డిజిటల్ వీడియో రికార్డర్‌ను కూడా స్వాధీనం చేసుకొన్నారు. తాజాగా ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ మాట్లాడుతూ నిందితుడిని గుర్తించినట్లు వెల్లడించారు. అతడి వయస్సు 28-30 మధ్యలో ఉంటుందని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. శివమొగ్గ, మంగళూరు పేలుళ్లకు దీనికి సంబంధం ఉండే అవకాశాలున్నాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

# అమెరికాలో విచక్షణా రహితంగా కాల్పులు: నలుగురు మృతి

వాషింగ్టన్,మార్చి 4: అమెరికాలోని కాలిఫోర్నియాలో బహిరంగంగా జరుపుకుంటున్న వేడుకగుర్తు తెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో నలుగురు మృతి చెందారు.మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసుల వివరాల ప్రకారం సెంట్రల్ కాలిఫోర్నియాలోని కింగ్ సిటీలో ఏర్పాటు చేసిన ఓ అవుట్‌డోర్ పార్టీకి పలువురు హాజరయ్యారు. అంతలోనే ముసుగులు ధరించి, కారులో చేరుకున్న ముగ్గురు దుండగులు ఒక్కసారిగా వారిపై కాల్పులకు తెగబడ్డారు.ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు.తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఓ మహిళ మృతిచెందారు. అనంతరం దుండగులు అదే కారులో పరారయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. నిందులను పట్టుకునే దిశగా గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# తృణమూల్ కాంగ్రెస్‌కు 'తపస్‌రాయ్' గుడ్‌బై!

కలకత్తా, మార్చి 4: మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బత గిలింది. ఆ పార్టీ సీనియర్ నేత 'తపస్ రాయ్' ఈ రోజు లోక్‌సభ ఎన్నికల షెడ్యుల్ ప్రకటనకు ముందే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. జనవరిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన నివాసంపై దాడి చేసినప్పుడు పార్టీనాయకత్వం తనకు అండగా నిలవలేదని, పార్టీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.తపస్‌రాయ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, తన రాజీనామాను అసెంబ్లీ స్పీకర్‌కు సమర్పించానని,ఇప్పుడు నేను 'ఫ్రీబర్డ్' అని అన్నారు.తపస్ రాయ్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన బీజేపీలో చేరతారా? లేదా మరేదైనా ప్రతిపక్ష పార్టీలో చేరతారా అనే దానిపై తీవ్రమైన ఊహాగానాలు వస్తున్నాయి.

# ఐపిఎల్‌కుముందే డిఫెండింగ్ ఛాంపియన్‌కు షాక్



చెన్నై: ఐపిఎల్ 2024 మరికొన్నిరోజుల్లో ప్రారంభం కానుండగా చెన్నై సూపర్‌కింగ్స్‌కు షాక్ తగిలింది. మొదటి మ్యాచ్ సీఎస్కేతోపాటు ఆర్సీబీ మధ్య జరుగుతుంది. మ్యాచ్‌కుముందే డిఫెండింగ్‌ఛాంపియన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. జట్టుస్టార్ ఓపెనర్, గత ఏడాది ఫైనల్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన డేవాన్ కాన్వే గాయం కారణంగా ఈసీజన్‌లో చాలా మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు తెలుస్తోంది. ఆసీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో డెవాన్ కాన్వే ఎడమచేతి బొటనవేలికి గాయం అయింది. అప్పటినుంచి ఆతడు మైదానంలోకనిపించలేదు. తొలిటెస్టుమ్యాచ్‌కు కూడా దూరం అయ్యాడు. తాజాగా స్కానింగ్‌లో గాయం తీవ్రత ఎక్కువ ఉన్నట్లు తెలుస్తోంది. దీనితో ఆతడికి సర్జరీ అవసరమని వైద్యులు సూచించారు. ఫలితంగా ఆసీస్ టెస్టు సిరీస్‌మొత్తానికి ఈ లెఫ్ట్ హ్యాండర్ దూరం అయ్యాడు. కొన్నిరోజుల్లో సర్జరీకి వెళుతున్నట్లు చెపుతున్నారు. సర్జరీ తర్వాత కనీసం ఎనిమిది వారాలపాటుమైదానానికి దూరంగా ఉండాలి. మార్చి, ఏప్రిల్‌లోజరిగే ఐపిఎల్ మ్యాచ్‌లకు ఆతడు దూరం అవుతాడని అంచనా. మేలో మాత్రమే తిరిగిజట్టులోచేరే అవకాశం ఉందని చెపుతున్నారు. మినీ వేలంలో 1.80 కోట్లకు దక్కించుకున్న రచిన్‌రవీంద్రనె ఓపెనర్‌గా పంపేందుకు నిర్ణయించింది. మరో ఓపెనర్ రుతురాజ్‌గైక్వాడ్ ఉంటున్నందున రచన్‌రవీంద్రమరో ఓపెనర్‌గా ఉంటే లెఫ్ట్, రైట్ కాంబినేషన్ సరిపోతుందని సిఎస్కేభావిస్తోంది.



## టి20 దాయాదుల పోరుకు
# భారీ టిక్కెట్‌ధరలు!


న్యూఢిల్లీ: పాకిస్థాన్ భారత్ మ్యాచ్‌కోసం క్రికెట్‌ప్రపంచం మొత్తం ఎదురుచూస్తుంటుంది. టి20 ప్రపంచకప్ 2024లో జూన్‌9న న్యూయార్క్ వేదికగా దాయాదులపోరు జరుగుతుంది. కెప్టెన్ రోహిత్‌శర్మ నాయకత్వంలోనే టీమిండియా బరిలోకి దిగుతుందని బిసిసిఐ కార్యదర్శి జైషా ఇప్పటికే ప్రకటించారు. ఇరుజట్లమధ్య జరగనున్న పోరాటంచూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఉంటారు. అయితే టికెట్లరేట్లు మాత్రం వారికి అందుబాటులో ఉండటం కష్టంగానే ఉంది. వందల్లో ఉండాల్సిన ధరలు కోట్లను దాటేయడం గమనార్మం. డైరెక్ట్‌సేల్ వెబ్‌సైట్లలో తక్కువధర ఉన్న టికెట్లరేట్లు రీసేల్‌కు వచ్చేసరికి లక్షల్లోకి చేరాయి. కనీసధర ఆరుడాలర్లనుంచి ఆరంభం అవుతుంది. ప్రీమియం ధరలు సుమారు 400 డాలర్లు అంటే 34 వేల వరకూ ఉంటుంది. ఫిబ్రవరి మూడోవారంనుంచి టికెట్లను అందుబాటులో ఉంచగా హాట్‌కేకుల్లో అమ్ముడయ్యాయి. అయితే రీసేల్‌చేసే కొన్ని వెబ్‌సైట్లలో టికెట్లధరలు దాదాపు 100 రెట్లు పెరగడం గమనార్హం. 400 డాలర్ల విలువైన టికెట్ సదరు రీసెల్ వెబ్‌సైట్లలో 40 వేల డాలర్లకు చేరింది. ఇక ప్లాట్‌ఫామ్ ఫీజు ఇతరరుసుములతోకలిపి అది 50వేల డాలర్లకుపైమాటే. అంటే మన రూపాయల్లో సుమారు 42 లక్షలు, సెకండరీ మార్కెట్‌లో ఎన్బీఈయే ఫైనల్స్ చూసేందుకు సీట్ అత్యధిక ధర 24 వేల డాలర్లుకాగా ఇపుడు భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కు రెట్టింపు సొమ్మును వెచ్చించాలి.

మరొక ప్లాట్‌ఫామ్‌లో ప్రీమియం సీట్ ఏకంగా 1.40 కోట్లనుంచి 1.85 కోట్లకు పోయింది. సుమారు 1.75 లక్షల డాలర్లు వెచ్చిస్తేకానీ దాయాదుల పోరుకు ప్రీమియం బెర్త్ దక్కదు.

# సెంచరీలు, హాఫ్ సెంచరీలు వేస్ట్!
## ముంబయి ఇండియన్స్‌కెప్టెన్ హార్దిక్ పాండ్యా



ముంబయి: సెంచరీలు, అర్ధసెంచరీలు చేయడం టైమ్‌వేస్ట్ వ్యవహారమని ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యా అన్నాడు. తన దృష్టిలోసెంచరీలు, అర్ధసెంచరీలు కేవలం అంకెలు మాత్రమేనన్నాడు. వాటికి పెద్దగా వాల్యూ ఇవ్వాల్సిన అవసరం లేదన్నాడు. చీలమండ గాయంతో ఐదునెలలుగా ఆటకు దూరంగా ఉన్న పాండ్యా ఐపిఎల్ 2024 సీజన్‌కోసం సిద్ధం అవుతున్నాడు. అప్‌కమింగ్ సీజన్‌కోసం క్యాష్‌ట్రేడ్ డీలింగ్‌ద్వారా గుజరాత్‌టైటాన్స్‌నుంచి ముంబయి ఇండియన్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన పాండ్యా జట్టు సారథ్య బాధ్యతలుకూడా తీసుకున్నాడు. తాజాగా స్పోర్ట్స్ ఈవెంట్‌లో పాల్గొన్న పాండ్యా అనేక అంశాలు వెల్లడించాడు. సెంచరీలు, హాఫ్‌సెంచరీలకంటే జట్టుకోసం చేసిన పరుగులకే తాను ఎక్కువప్రాధాన్యత ఇస్తానన్నాడు. పది హాఫ్‌సెంచరీ ఇన్నింగ్స్‌లో బాగానచ్చేది ఏది అని వచ్చినప్రశ్నకు బదులిస్తూ ఈ పది ఇన్నింగ్స్‌లో ఓడిపోయిన మ్యాచ్ తనకు నచ్చుదన్నాడు. అయితే పాండ్యా కోహ్లీ, రోహిత్‌లను తక్కువచేసే క్రమంలోనే ఈ వ్యాఖ్యలుచేసి ఉంటాడన్న పోస్టులు నెట్టింట వెల్లువెత్తుతున్నాయి. 2015 అద్భుతమైన ఏడాది అని అన్నాడు. ఐపిఎల్‌లో 2015 నాకు ఎంతోప్రత్యేకమని, అక్కడితోనే తాను అంతర్జాతీయ ఆటగాడిగా మారానని అన్నాడు. ఆసీజనంతా ముంబయి విజయాల్లో నావంతు పాత్ర పోషించానన్నాడు. ఆసీజన్‌లో రెండు మ్యాచ్‌ల్లో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు అందుకున్నానన్నాడు.




## సన్‌రైజర్స్ కొత్తకెప్టెన్
# ప్యాట్ కమ్మిన్స్

ముంబయి: అందరూ ఊహించుకున్నట్లే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కెప్టెన్ మార్పుజరిగింది. కొత్తకెప్టెన్‌గా వన్డేప్రపంచకప్ 2023 విన్నింగ్ కెప్టెన్ ఆసీస్ ఫాస్ట్‌బౌలర్ ప్యాట్ కమిన్స్‌ను ప్రకటించింది. ఐపిఎల్ 2024 మరో 16 రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22నుంచి ఈ టోర్నీకి శ్రీకారం చుడుతున్నారు. కొన్ని జట్లు తమ కోచింగ్ బృందంలోని సభ్యులను మారుస్తూ సీజన్‌కు సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే చాలా జట్లు ఈప్రక్రియను పూర్తిచేసాయి. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు సైతం తమ కెప్టెన్‌ను మారుస్తూనిర్ణయం తీసుకుంది. ఎయిడెన్‌మార్క్‌రమ్‌ను కెప్టెన్సీ బాధ్యతలనుంచి తప్పించింది. గతసీజన్‌లో ఎయిడెన్ సారథ్యంలో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ పేలవప్రదర్శనచూపింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో నాలుగింటమాత్రమే గెలిచింది. పదిమ్యాచ్‌ల్లో ఓడి పాయింట్లపట్టికలో అట్టడుగున నిలిచింది. దీనితోప్రక్షాళనచేయాలనిభావించిన ఎస్సార్‌హెచ్‌కోచ్‌గా డానియల్ వెటోరిని తీసుకుంది. మినీవేలంలో ఆసీస్‌సారథి ప్యాట్‌కమిన్స్‌ను 20.50 కోట్లు వెచ్చించి కొనుగోలుచేసి సీనియారిటీ దృష్ట్యా ఆతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది.

## మాజీ కోచ్ తుషార్ అరోథే ఇంటిపై
# ఎస్‌ఒటి పోలీసుల దాడులు

న్యూఢిల్లీ: భారత మహిళల క్రికెట్‌టీమ్ మాజీకోచ్ తుషార్‌అరోథే చిక్కుల్లో పడ్డాడు. వదోధర స్పెషల్ ఆపరేషన్స్ పోలీసులు ప్రతాప్‌గంజ్‌లోని తుషార్ అరోథే ఇంటిపై దాడులుచేసి కోటిరూపాయలు స్వాధీనంచేసుకున్నారు. ఆతని సన్నిహితులవద్ద మరో 38 లక్షలు సీజ్‌చేసారు. చట్టవిరుద్ధమైన పనులుచేస్తున్నాడనే సమాచారంతో పోలీసులు తుషార్ ఇంటిపై దాడిచేసినట్లు తెలుస్తోంది. అరోథే కుమారుడు రిషి క్రికెట్ బెట్టింగ్, చీటింగ్ వంటి నేరాలకు పాల్పడ్డాడనే ఆరోపణలున్నాయి. తాజా దాడుల్లో అరేథే కుటుంబం మొత్తం ఈ బెట్టింగ్ రాకెట్‌లో భాగం అయినట్లు తెలుస్తోంది.

అంతేకాకుండా తుషార్ సన్నిహితులు విక్రాంత్‌రైపత్వార్, అమిత్ ఝునిత్‌లవద్ద ఎస్‌ఒటి పోలీసులు 38 లక్షలు స్వాధీనంచేసుకున్నారు. తుషార్‌పై బెట్టింగ్ ఆరోపణలు రావడం ఇదేమీ కొత్తకాదని 2019లో కూడా ఐపిఎల్ బెట్టింగ్ రాకెట్‌లో తొలిసారి అరెస్టు అయ్యాడని, ఆతనితోపాటు 18 మందిని అప్పట్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. బెయిల్ వచ్చినా తుషార్ అరోథే కోచింగ్ కెరీర్‌కు ఎండ్‌కార్డ్ పడేలాచేసింది. 2017 మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్‌చేరిన భారత్‌జట్టుకు అరోథే కోచ్‌గాపనిచేసాడు. 2018లో బాధ్యతలనుంచి తప్పుకున్న తర్వాత అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొన్నాడని దర్యాప్తులో తేలింది.


# గల్లీ బుడ్డోళ్లతో పంత్ గోళీలాట..!



బెంగళూరు: టీమిండియా యువికెట్ కీపర్ క్రికెటర్ రిషబ్‌పంత్ 2024కు సిద్ధం అవుతున్నాడు. 14నెలలుగా ఆటకు దూరం అయిన పంత్ ఈనెల 22నుంచి ప్రారంభం కానున్న కొత్తసీజన్‌కు సిద్ధం అవుతున్నట్లు ఢిల్లీ క్యాపిటల్స్ డైరెక్టర్ సౌరవ్‌గంగూలీ వెల్లడించారు. బెంగళూరు ఎన్సీఎలో పంత్ శిక్షణ పొందుతున్నాడు. ఆతడు పూర్తి ఫిట్‌నెస్ సాధించాడని ఎన్సీఎ సర్టిఫికేట్ ఇస్తేనే పంత్ ఐపిఎల్‌లో ఆడతాడు. మార్చి 5న ఇందుకు సంబంధించి సర్టిఫికేట్ వస్తుందని భావిస్తున్నాడు. ఈలోపు రెస్ట్ టైమ్‌లో పంత్ గల్లీ పిల్లలతో గోళీలు ఆడుతూ కనిపించాడు. ఎవరూ గుర్తించకుండా ముఖానికి కర్చీఫ్ తలకు క్యాప్‌పెట్టుకుని మరీ పంత్‌ఈ ఆటను ఆడాడు. స్థానిక పిల్లలతోకలిసి కింద కూర్చుంటూ గోళీలాట ఆడాడు. ప్రస్తుతం పంత్ గోళీలు ఆడిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఐపిఎల్‌కోసం ప్రాక్టీస్‌చేస్తున్న పంత్ అంటూ నెటిజన్లు ఫన్నీ కామెంట్లు హోరెత్తించారు.

# పేటిఎంపై కొత్త నివేదిక..

న్యూఢిల్లీ, మార్చి 4: పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆంక్షలు విధించిన తర్వాత తీవ్ర ఒడుదుడుకులతో సతమతం అవుతోంది. అప్పటి నుంచి చోటు చేసుకుంటున్న పరిణామాలు కంపెనీకి ఇబ్బందిగా మారాయి. తాజాగా మార్కెట్లో నెలకొన్న భయాలు దీనికి మరింత ఆజ్యం పోస్తున్నాయి. నియంత్రణ ఆందోళనల మధ్య పేటిఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు మరింత పడిపోయాయి. దీనికి తోడు తన పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంకు రద్దు చేయవచ్చునే మీడియా నివేదికలు కూడా బయటకు వచ్చాయి. దీంతో సోమవారం ఉదయం దాదాపు 3శాతం వరకు స్టాక్ ధరలు క్షీణించాయి. కాగా మధ్యాహ్నం సమయానికి కొంతమేర కోలుకున్నాయి. అంతకుముందు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నిబంధనలను ఉల్లంఘించినందుకు పిపిబిఎల్‌పై ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ 5.49 కోట్ల మేర జరిమానా విధించింది. కాగా ఇప్పుడు పేటిఎం పేమెంట్స్ కార్యకలాపాల పర్యవేక్షణకు ఆర్‌బిఐ ఒక నిర్వాహకుడిని నియమించ




వచ్చని రిపోర్టు పేర్కొంది. 'ఇది చట్ట విరుద్ధ కార్యకలాపాల నుంచి వచ్చిన డబ్బు. అంటే నేరాల ద్వారా వచ్చిన డబ్బును పలు సంస్థలు పేటిఎం పేమెంట్స్ బ్యాంకుతో నిర్వహించే బ్యాంకు ఖాతాల ద్వారా మళ్లించాయి' అని సంబంధిత మంత్రిత్వ శాఖ ప్రకటనలో తెలిపింది. ఈ వివాదం నేపథ్యంలో పేటిఎం వ్యవస్థాపకులు విజయ్ శేఖర్ శర్మ, పార్ట్‌టైమ్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, పేమెంట్స్ బ్యాంకు బోర్డు మెంబర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.

# జిడిపి వృద్ధి రేటింగ్ పెంచిన మూడీస్

న్యూఢిల్లీ, మార్చి 4: భారత ఆర్థిక వృద్ధి అంచనాలను ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ మూడీస్ పెంచింది. గతంలో 6.1 శాతంగా ఉన్న అంచనాను తాజాగా 6.8శాతానికి సవరించింది. 2023లో ఆర్థిక గణాంకాలు ఊహించిన దాని కన్నా బలంగా ఉండడమే దీనికి కారణమని పేర్కొంది. అలాగే అంతర్జాతీయంగా ఉన్న సవాళ్ల ప్రభావమూ క్రమంగా క్షీణిస్తున్నట్లు వెల్లడించింది. భారత వాస్తవిక జిడిపిలో వార్షిక ప్రాతిపదికన 2023 కేలండర్ ఇయర్ చివరి మూడు నెలల్లో 8.4శాతం వృద్ధి నమోదైంది. ఫలితంగా గత యేడాది మొత్తం వృద్ధిరేటు 7.7శాతానికి చేరింది. ప్రభుత్వ మూలధన వ్యయం, తయారీ కార్యకలాపాలు పుంజుకోవడం 2023 ఆర్థిక వృద్ధికి దన్నుగా నిలిచినట్లు మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ తెలిపింది. జి20 దేశాల్లో అత్యంత వేగవంతమైన వృద్ధి నమోదు చేస్తున్న దేశంగా భారత్ కొనసాగుతోందని చెప్పింది. 2025లో జిడిపి వృద్ధి అంచనాలను 6.4 శాతంగా పేర్కొంది. సెప్టెంబరు, డిసెంబర్ త్రైమాసికంలో నమోదైన బలమైన ఆర్థిక వృద్ధి జోరు మార్చితో ముగియనున్న మూడు నెలల వ్యవధిలోనూ కొనసాగుతోందని మూడీస్ తెలిపింది. బలమైన జిఎస్‌టి వసూళ్లు, వాహన విక్రయాలు పుంజుకోవడం, రుణ మంజూరులో




రెండంకెల వృద్ధి వంటి అంశాలు పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పటిష్ఠంగా ఉన్నట్లు సూచిస్తున్నాయని తెలిపింది. తయారీ, సేవల కార్యకలాపాల విస్తరణ సరఫరా దిశగా ఉన్న సానుకూలతలను తెలియ చేస్తున్నాయని పేర్కొంది. సార్వత్రిక ఎన్నికల తర్వాత కూడా ఇవే విధానాలు కొనసాగుతాయని విశ్వాసం వ్యక్తం చేసింది. మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి ఇలాగే కొనసాగిస్తారని పేర్కొంది. భారత్‌సహా వివిధ దేశాల్లో ఈ యేడాది ఎన్నికలు జరగనున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో భౌగోళిక రాజకీయాలు రాబోయే కొన్నేళ్ల పాటు అంతర్జాతీయవాణిజ్యం, మూలధన ప్రవాహం, వలసల వంటి అంశాలను ప్రభావితం చేస్తాయని మూడీస్ తెలిపింది. పలు దేశాల అంతర్గత పరిశ్రమ, వ్యాపార పాలసీలు విదేశాంగ విధానాలతో ముడిపడి ఉన్నాయని గుర్తుచేసింది.




# ఆర్‌కె స్వామి ఐపిఒ షురూ..

ముంబై, మార్చి 4: ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్ సర్వీసెస్ సంస్థ ఆర్‌కె స్వామి లిమిటెడ్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. మార్చి 6 వరకు షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ కొనసాగుతోంది. షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.270-288గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.423.56 కోట్లు సమీకరించనుంది. రూ.173 కోట్లు విలువ చేసే షేర్లను కొత్తగా జారీచేస్తున్నారు. రూ.250.56 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచారు. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.14,400తో 50 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఐపిఒలో సమీకరించిన నిధులతో డిజిటల్ విడియో కంటెంట్ ప్రొడక్షన్ స్టూడియో, కొత్త కస్టమర్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్, కంప్యూటర్ ఆధారిత టెలిఫోనిక్ ఇంటర్వ్యూ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్‌కె స్వామి లిమిటెడ్ తెలిపింది. మిగతా వాటిని సాధారణ కార్పొరేట్ అవసరాలు, ఐటి మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పింది. ఆర్‌కె స్వామి లిమిటెడ్ క్రియేటివ్ మీడియా, డేటా అనలిటిక్స్, మార్కెట్ రీసెర్చ్ వంటి సేవలను అందిస్తోంది. 2023 ఆర్థిక సంవత్సరంలో తమ క్లయింట్లకు దాదాపు 818 ప్రచార కార్యక్రమాలను రూపొందించింది. 2.37 మిలియన్ల ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# రుసుము వసూలు చేస్తే యుపిఐ వినియోగం 73% డౌన్

న్యూఢిల్లీ, మార్చి 4: గత కొన్నేళ్లలో దేశంలో టెక్నాలజీ ఎంత వేగంగా పెరుగుతోందో అదే స్థాయిలో అత్యంతవేగంగా యుపిఐ వాడకం కూడా వృద్ధి చెందుతోంది. గత నెలలోనూ దేశీయంగా 1200కోట్ల యుపిఐ లావాదేవీల మార్కు నమోదైంది. ఈ నేపథ్యంలో ప్రముఖ రీసెర్చ్ సంస్థ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన ఓసర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ఇప్పటికిప్పుడు యుపిఐ లావాదేవీలకు ఫీజు వసూలు చేస్తే 73శాతం మంది దాన్ని ఉపయోగించడాన్ని ఆపేస్తామని చెప్పారు. ప్రస్తుతం చాలావరకు లావాదేవీలు యుపిఐ ద్వారానే జరుగుతున్నాయి. కూరగాయల దగ్గరి నుంచి హోటల్ బిల్లువరకు దేశంలోని యుపిఐ లావాదేవీలకుఎలాంటి రుసుము లేకపోవడం. ఒకవేళదీన్ని ప్రవేశపెడితే చాలా మంది యుపిఐని తగ్గిస్తామని, లేదా వాడడం మానేస్తామని చెబుతున్నారు. దేశంలోని 364 జిల్లాలకు చెందిన 34 వేల మంది నుంచి సేకరించిన సమాచారంలో 67శాతం మంది పురుషులు, 33శాతం మంది మహిళలు ఉన్నారు. 23 శాతం మంది వినియోగదారులు యుపిఐ లావాదేవీలకు రుసుము భరించడానికి సిద్ధంగాఉన్నారు. 73శాతంమంది రుసుము విధిస్తే ఉపయోగించమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతి ఇద్దరు యుపిఐ వినియోగదారుల్లో ఒకరు నెలకు 10కిపైగా లావాదేవీలు చేస్తున్నారు.




# స్టాక్ సూచీలకు ఆయిల్ అండ్ గ్యాస్ సూచి మద్దతు

ముంబై, మార్చి 4: దేశీయ స్టాక్‌మార్కెట్లు మరోసారి పరిమిత లాభాలతోనే ట్రేడింగ్ ముగించాయి. వారం ప్రారంభంలోనే స్టాక్ దిగ్గజాలు రిలయన్స్, ఐసిఐసిఐబ్యాంకు, ఎన్టీపీసీలు భారీగా లాభపడ్డాయి. ఎన్‌ఎస్ఇ నిఫ్టీ 50 సూచి 27.20 పాయింట్లు ఎగువన అంటే 22,405.60 పాయింట్లవద్ద స్థిరపడితే ఎస్‌అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 66.14 పాయింట్లు లాభపడి 73,872.29 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగించింది. స్టాక్స్‌లో నిఫ్టీ రికార్డు గరిష్టాన్ని తాకింది. 22.440.90 పాయింట్లకు చేరితే సెన్సెక్స్ జీవితకాల గరిష్టం అంటే 73,990.13 పాయింట్ల వద్దకు సైతం చేరుకున్నది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎన్టీపీసీ, ఐసిఐసిఐబ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్ప్, యాక్సిస్‌బ్యాంకులు భారీస్థాయిలో లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, టిసిఎస్, జెఎస్‌డబ్ల్యుస్టీల్ వంటివి సూచీల్లో గరిష్ట లాభాలు తెచ్చుకున్నాయి. ఎన్‌ఎస్ఇలో ఆరు రంగాలు భారీగా లాభపడితే ఆరు రంగాలు క్షీణించాయి. నిఫ్టీలోని ఆయిల్ అండ్ గ్యాస్ రంగం అత్యుత్తమ పనితీరు చూపించింది. నిఫ్టీలో మీడియా రంగం అధ్వాన్నంగా కొనసాగింది. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్ 0.16శాతం గరిష్టానికి చేరితే స్మాల్‌క్యాప్ సూచి 0.78శాతం దిగువన ముగిసింది. బిఎస్ఇలో పదిరంగాలు క్షీణించి మరో పదిరంగాలు ఎగువన ట్రేడింగ్ ముగించాయి. బిఎస్ఇలో ఆయిల్ అండ్

**భారీగా పెరిగిన బ్యాంకింగ్, రిలయన్స్ షేర్లు**

గ్యాస్ భారీగా హైజంప్‌చేసింది. మొత్తంగా చూస్తే 2525 కంపెనీల స్టాక్స్ క్షీణించాయి. 1429 కంపెనీలు స్టాక్స్ లాభపడ్డాయి. మరో 131 స్టాక్స్ స్థిరంగా ఉన్నట్లు తేలింది. ప్రధానంగా ప్రపంచ మార్కెట్ల ధోరణులు కూడా నీరసించడంతో ఆ ప్రభావం దేశీయ మార్కెట్లపై చూపించింది. ఎంపికచేసిన స్టాక్స్‌ను విత్‌డ్రాచేసుకోడానికే ఇన్వెస్టర్లు ఆసక్తినచూపించారు. ఎఫ్ఎంసిజి మరికొన్ని రంగాలు ఇందుకు కీలకం





అయ్యాయి. వచ్చే వారం ఫెడ్ రిజర్వు పాలసీ నిర్ణయాలు, యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు పాలసీ నిర్ణయాలు వెల్లడి కానున్నందున ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారనే చెప్పాలి.

# వాణిజ్యం

## యేడాది గరిష్టానికి అదానీ పోర్ట్స్

ముంబై, మార్చి 4: గత యేడాది జనవరిలో భారీ షాక్ నుంచి కోలుకున్న అదానీ గ్రూప్ లిస్టెడ్ గ్రూప్ కంపెనీలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. చాలా అదానీ స్టాక్స్ తమ ఇన్వెస్టర్లకు ఊహించని రాబడిని అందిస్తూ వారిని ధనవంతులుగా మార్చేస్తున్నాయి. అదానీ పోర్ట్స్ షేర్లు సోమవారం జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. సోమవారం బిఎస్ఇలో కంపెనీ షేర్లు 1,345 వద్ద ప్రారంభమయ్యాయి. కానీ కొంత కాలం తర్వాత కంపెనీ షేర్లు ఇంట్రాడే గరిష్ట స్థాయి రూ.1,356.50కి చేరుకోవడంలో విజయం సాధించాయి. అదానీ పోర్ట్స్ షేర్ల ధరలు పెరగడం వెనుక కారణం ఒక నివేదిక ఉంది. ఫిబ్రవరి నెలలో వార్షిక ప్రాతిపదికన కార్గో పరిణామంలో యేడాది ప్రాతిపదికన 33శాతం పెరుగుదల నమోదైందని అదానీ పోర్ట్స్ నివేదించింది. ఫిబ్రవరిలో మొత్తంగా




35.4 ఎంఎంటి కార్గో నిర్వహించినట్లు కంపెనీ నివేదించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 11 నెలల వరకు కంపెనీ 383 ఎంఎంటి కార్గోను తన పోర్టుల్లో హ్యాండిల్ చేసింది. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఇది 400 మిలియన్ మెట్రిక్ టన్నులను అధిగమిస్తుందని కంపెనీ భావిస్తోంది. బ్రోకరేజ్‌సంస్థ మోతీలాల్ ఓస్వాల్ అదానీపోర్ట్స్ షేర్లపై బుల్లిష్‌గా ఉంది. రానున్న కాలంలో కంపెనీ షేర్లు రూ.1,410 స్థాయికి చేరుకుంటుందని బ్రోకరేజ్ వెల్లడించింది. గత 6 నెలల్లో కంపెనీ షేర్ల ధర పెరిగింది. ఈ కాలంలో పొజిషనల్ ఇన్వెస్టర్లు 70శాతం లాభపడ్డారు. గత యేడాది కాలంలో అదానీ పోర్ట్స్ షేర్ ధరలు 94శాతం పెరిగాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.